RNI No.TELTEL/2005/16755

# ప్రజాబలం

PRAJABALAM Telugu Daily తెలుగు దినపత్రిక

Website: prajabalam.in

Cell: 9292104449 / 9848384973
SRAVANTHI Enterprises
OFFSET PRINTERS
We undertake
Printing of
Daily News Papers

హైదరాబాద్ 29 మార్చ్ 2026 ఆదివారం పేజీలు:12 వెల రూ.2.00 సంపుటి:21 సంచిక:252

# విచారణలో నిజాలు నిగ్గు తేలుస్తా రేవంత్ రెడ్డి

## శాసనసభ వేదికగా అక్రమ మైనింగ్ పై సీబీసీఐడీ విచారణకు ఆదేశించిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి

హైదరాబాద్ ప్రజాబలం ప్రతినిధి సిరిసిల్ల ఇసుక మాఫియాపై సంతోష్ రావు, తండ్రి రవీందర్ రావు పై విచారణకు మా ప్రభుత్వం సిద్ధంగా ఉంది. గంగుల కమలాకర్ సంబంధించి ఇల్లీగల్ గ్రానైట్ మైనింగ్ పై విచారణకు సిద్ధం రాజ్యసభ సభ్యుడు వద్దిరాజు రవిచంద్ర కంపెనీ అక్రమ మైనింగ్ పై విచారణకు సిద్ధం రాఘవ కన్స్ట్రక్షన్‌తోపాటువీటన్నింటిపైసీబీసీఐడీవిచా రణకు ఆదేశిస్తున్నాంవిచారణలోనిజాలునిగ్గు తేలుస్తాం.



**శాసనసభలో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి మాట్లాడుతూ**

ప్రభుత్వ ఆదాయానికి గండి కొట్టే ఎలాంటి తప్పిదాలు జరిగినా మా ప్రభుత్వం ఉపేక్షించదు అందులో భాగంగానే రాఘవ కన్స్ట్రక్షన్స్ కు నోటీసులు ఇచ్చింది.. చర్యలు తీసుకోమంది రాఘవ కన్స్ట్రక్షన్ నుంచి మైనింగ్ శాఖ ఫైన్ కట్టించుకుంది ఇది వాళ్లు కనిపెట్టి పిర్యాదు చేస్తే తీసుకున్న చర్యలు కాదు మా ప్రభుత్వమే వివరాలు తీసుకుని చర్యలు తీసుకుంది మంత్రిపై బురద చల్లాలని, వాళ్ల పైరవీలకు సహకరించడం లేదని బ్లాక్ మెయిల్ చేయాలని ప్రయత్నిస్తున్నారు వాళ్ల బ్లాక్ మెయిల్ లకు ప్రభుత్వం లొంగదు.. సీబీసీఐడీ విచారణతో నిజాలు నిగ్గు తెలుస్తాం

# మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతాం

## ఎస్టీటీ కేసులు ఉపసంహరించుకోవాలి సీఎం రేవంత్ రెడ్డి

## ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ






హైదరాబాద్ ఎవరెన్ని విమర్శలు, అడ్డంకులు సృష్టించినా మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతామని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి స్పష్టం చేశారు. స్పష్టం చేశారు. మానవ తప్పిదాల వల్ల గొప్ప చరిత్ర కలిగిన హైదరాబాద్ కనుమరుగయ్యే ప్రమాదం నుంచి కాపాడి భవిష్యత్తరాలకు అత్యద్భుతమైన నగరాన్ని అందించాలన్నదే ప్రభుత్వ సంకల్పమని చెప్పారు.మూసీ రివర్ ఫ్రంట్ డెవలప్మెంట్ ప్రాజెక్టులో భాగంగా మూసీ తీరం గండిపేట – మంచిరేవులలోని చారిత్రక వీరభద్రస్వామి ప్రాంగణంలో శ్రీ మచిలేశ్వర స్వామి, శ్రీ ఓంకారేశ్వర స్వామి ఆలయ పునర్నిర్మాణానికి ముఖ్యమంత్రి భూమిపూజ నిర్వహించారు. ఆలయ ప్రాంగణంలో గోవు పూజ నిర్వహించి గోశాలను ప్రారంభించారు. శ్రీ మచిలేశ్వర స్వామి వారికి అభిషేకం నిర్వహించారు. 1400 ఏండ్ల చరిత్ర కలిగిన ఈ పురాతన ఆలయాన్ని 8 ఎకరాల్లో దాదాపు 700 కోట్ల వ్యయంతో పునర్నిర్మాణం, అభివృద్ధి కార్యక్రమాలకు ఉప ముఖ్యమంత్రి మల్లు భట్టి విక్రమార్క తో కలిసి శంకుస్థాపన చేశారు.

మిగతా 2లో



ప్రజాబలం

29 మార్చ్ 2026 ఆదివారం

# భారత్ కు ఫుల్ ఎనర్జీ

గల్ఫ్ ఉద్రిక్తతల నేపథ్యంలో ఇంధన కొరత ప్రపంచ మార్కెట్లను అతలాకుతలం చేసింది. లక్షల కోట్ల సంపద ఆవిరైంది. చమురు, ఎల్‌పీజీ, ఎల్ఎన్‌జీ కొరత ఏర్పడింది. పాకిస్తాన్, శ్రీలంక, బంగ్లాదేశ్ తీవ్ర ఇబ్బందులు పడ్డాయి. మరోవైపు భారత్‌లో చమురు కొరత లేకపోయినా ఎల్‌పీజీ కొరత ఏర్పడింది. దీంతో కేంద్రం గృహ, కమర్షియల్ గ్యాస్ ధరలు పెంచింది. అయినా ఎల్‌పీజీ సరిపడా లేకపోవడంతో కమర్షియల్ సరఫరా నిలిపివేసింది. తాజాగా ఐదు రోజుల యుద్ధ విమరణ, భారత్ ఇరాన్‌తో జరిపిన చర్చలు, ఇరుదేశాల దౌత్య సంబంధాలతో హోర్మూజ్‌లో చిక్కుకున్న భారత నౌకలు భారత్‌కు వస్తున్నాయి. ఈ క్రమంలో భయాలను పటాపంచలు చేస్తూ కేంద్ర ప్రభుత్వం కీలక ప్రకటన చేసింది. రాబోయే 60 రోజులకు దేశవ్యాప్తంగా పెట్రోల్, డీజిల్‌కు ఎలాంటి లోటు ఉండదని, వంటగ్యాస్ (ఎల్‌పీజీ) సరఫరా కూడా యథావిధిగా సాగుతుందని స్పష్టం చేసింది.కేంద్ర పెట్రోలియం శాఖ వెల్లడించిన వివరాల ప్రకారం.. దేశంలోని ప్రతీ పౌరుడి అవసరాలకు సరిపడా నిల్వలు ఉన్నాయి. వచ్చే 60 రోజులకు సరిపడా స్టాక్ సిద్ధంగా ఉంది. తర్వాతి రెండు నెలలకు అవసరమైన ముడిచమురు దేశానికి చేరుతోంది. హోర్ముజ్ జలసంధి మూతపడినా, ఇతర మార్గాల ద్వారా 70% క్రూడాయిల్ సరఫరా కొనసాగుతోంది. అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా, ఇతర దేశాల నుంచి 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ దిగుమతికి ఏర్పాట్లు జరిగాయి. వచ్చే నెల రోజుల వరకు ఎలాంటి ఇబ్బంది ఉండదు.ఇరాన్ యుద్ధం కారణంగా హోర్ముజ్ జలసంధి వద్ద ప్రతికూల పరిస్థితులు ఉన్నా, భారత్ ప్రపంచవ్యాప్తంగా ఉన్న 41కి పైగా దేశాల నుంచి క్రూడాయిల్‌ను దిగుమతి చేసుకుంటోంది. ఇంతకు ముందు హోర్ముజ్ ద్వారా వచ్చిన దానికంటే ఎక్కువ ముడిచమురు ఇప్పుడు ఇతర మార్గాల్లో వస్తోంది. దేశంలోని అన్ని చమురు శుద్ధి కర్మాగారాలు (రిఫైనరీలు) వంధశాతం కన్నా ఎక్కువ సామర్థ్యంతో పనిచేస్తున్నాయి.గ్యాస్ కొరత వస్తుందనే భయంతో ప్రజలు ముందే బుక్ చేసుకోవడం వల్ల తలెత్తింది. గత కొన్ని రోజులుగా డిమాండ్ ఒక్కసారిగా పెరిగింది. దీంతో కొన్ని ప్రాంతాల్లో తాత్కాలిక ఆలస్యం జరిగినా, సరఫరా వ్యవస్థ పూర్తి స్థాయిలో పనిచేస్తోంది. గృహ వినియోగదారులకు వంద శాతం ఎల్పీజీ సిలిండర్లు అందుబాటులో ఉన్నాయని ప్రభుత్వం ధ్రువీకరించిందభారత్ ఇంధన భద్రత కోసం 85 శాతం క్రూడ్ ఆయిల్ దిగుమతిని 41కిపైగా దేశాల నుంచి కొనసాగిస్తోంది. రిఫైనరీలన్నీ వందశాతానికిపైగా సామర్థ్యంతో పనిచేస్తున్నాయి. మరోవైపు 8 లక్షల టన్నుల ఎల్‌పీజీ అమెరికా, రష్యా, ఆస్ట్రేలియా నుంచి వస్తోంది. దీంతో పెట్రోల్ 60 రోజులకు, డీజిల్ 90 రోజులకు సరిపడా నిల్వలు ఉన్నాయి.ప్రపంచంలో ఏం జరిగినా భారత ఇంధన భద్రతకు లోటు లేదని కేంద్రం స్పష్టం చేసింది. పశ్చిమాసియా యుద్ధ కారణంగా ఇంధన సంక్షోబం ఏర్పడింది. పాకిస్తాన్, బంగ్లాదేశ్, శ్రీలంకతోపాటు భారత్ కూడా ఇబ్బంది పడుతోంది. ఎల్‌పీజీ, సీఎన్‌జీ, ఎల్ఎన్‌జీ ఇబ్బందలు తలెత్తాయి. ఇరాన్ హోర్మూజ్ జలసంధిని మూసివేయడంతో చమురు రవాణా ఆగిపోయింది. భారత్ దిగుమతి చేసుకునే చమురులో 40 శాతం ఈ సంధి గుండానే వస్తుంది. యుద్ధం ఇంకా పెరిగి జలసంధి పూర్తిగా మూసివేస్తే చమురు రవాణా పూర్తిగా నిలిచిపోతుంది. ఈ నేపథ్యంలో భారత ప్రభుత్వం ముందస్తు చర్యలు చేపట్టింది. ప్లాన్ బి సిద్ధం చేస్తోంది.ఏప్రిల్ నెలకు 6 కోట్ల బ్యారెళ్ల ముడి చమురును రష్యా నుంచి దిగుమతి చేస్తూ భారత్ కొత్త ఒప్పందాలు ఖరారు. అమెరికా మినహాయింపుతో (30 రోజులు) తక్కువ ధరలకు సరఫరా భద్రపరుస్తోంది, ఇది దేశ ఆర్థిక భారాన్ని తగ్గిస్తుంది. దేశంలో 33 లక్షల టన్నులు పైగా చమురు, మార్కెటింగ్ కంపెనీలతో కలిపి 74 రోజుల అవసరానికి సరిపోయే స్టాక్ సిద్ధంగా ఉంది. పెట్రోల్, డీజిల్, గ్యాస్ కొరత లేదని ప్రభుత్వం స్పష్టం చేసింది33 కోట్ల కుటుంబాలకు వంటగ్యాస్ అందేలా దేశీయ ఉత్పత్తి 25 శాతం పెంచారు. హోటళ్లు మూతలు, అధిక కొనుగోళ్లకు ప్రజలు ఆందోళన చెందకుండా పర్యవేక్షణ పెంచారు. చమురు దిగుమతి చేసుకునే దేశాల సంఖ్యను కూడా 27 నుంచి 41 దేశాలకు విస్తరించింది. సౌదీ, యూఏఈ పైప్‌లైన్లు, అమెరికా మార్గాలు ప్రత్యామ్నాయాలుగా పనిచేస్తున్నాయి. పీఎన్‌జీ విస్తరణకు ఆదేశాలు జారీ చేసింది.ప్లాన్ బీ వల్ల ఇంధన ధరలు అదుపులో ఉంటాయి. ఆర్థిక స్థిరత్వం కాపాడుకుంటుంది. రష్యా ఆధారం పెరగడం అమెరికా సంబంధాలకు సవాల్. కానీ, దౌత్య నైపుణ్యంతో భారత్ భద్రత పటిష్టం అవుతోంది. భవిష్యత్తులో వైవిధ్యీకరణ దీర్ఘకాల రక్షణగా మారుతుంది. వ్యూహాత్మక నిల్వలు, వైవిధ్యీకృత దిగుమతి మార్గాలు, పూర్తి సామర్థ్యంతో నడుస్తున్న రిఫైనరీలు దేశాన్ని ఇంధన సంక్షోభం నుంచి కాపాడుతున్నాయి. ప్రజలు ధైర్యంగా ఉండి, పుకార్లకు భయపడకుండా సాధారణ వినియోగం కొనసాగించాలి.

# మూసీ నది ప్రక్షాళన పూర్తి చేసి తీరుతాం

మొదటి పేజీ తరువాయి

ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన సభలో రేవంత్ రెడ్డి మాట్లాడుతూ "మూసీ ప్రక్షాళన చేయడమన్నది ఇప్పుడు



నిత్యావసర వస్తువులకన్నా అత్యవసరం. పరీవాహక ప్రాంతాన్ని మన సంస్కృతి, సంప్రదాయాలకు నిలయంగా, ప్రత్యేకమైన ధ్యానమందిరాలతో ఒక అద్భుతమైన పర్యాటక ప్రాంతంగా అభివృద్ధి చేయబోతున్నాం.

? అక్కడి సూర్యుడు ఇక్కడ పొడిచినా ప్రాజెక్టును పూర్తి చేస్తాం. ఇది మా దీక్ష. మూసీ నది ప్రక్షాళనతో పాటు దక్షిణ కాశీగా రాణించే విధంగా ఈ పుణ్యక్షేత్రాన్ని పునర్నిర్మిస్తాం. రామప్ప ఆలయ నమూనాను ఇక్కడ నిర్మించాలని సంకల్పించాం. ఇది యథాలాపంగా చేస్తున్నది కాదు. దైవేచ్ఛతో సాగుతున్న కార్యక్రమంగా భావిస్తున్నాం. అందరూ ఆశీర్వదించాలి. సహకరించాలిని అన్నారు.

చరిత్రను గమనించినప్పుడు నదీ పరీవాహన ప్రాంతాలు, సముద్ర తీరాల్లోని ప్రాంతాలు అభివృద్ధిని



సాధించాయి. తెలంగాణ సముద్రతీరం లేని రాష్ట్రం. రాష్ట్రంలో కృష్ణా, గోదావరి, ఈసా నదులున్నా ఆ జలాలను సరిగా వినియోగించుకోకపోవడం వల్ల కొన్ని తరాలు నష్టపోయాయి. దేశ రాజధాని ఢిల్లీ నగరం కాలుష్యంతో జనజీవనం స్తంభించిపోయింది. రాష్ట్రపతి, ప్రధానమంత్రులు ఉండే ఢిల్లీలో యమునా నది కాలుష్యమై పారుతోంది. కాలుష్యం కారణంగా సెలవులు ప్రకటించడం, పెట్టుబడులు తరలిపోవడం వంటి పరిస్థితుల నుంచి మనం నేర్చుకోవలసిన అవసరం ఉందా లేదా. హైదరాబాద్ నగరం మత సామరస్యానికి ఒక వేదిక. మూసీ ప్రక్షాళనలో భాగంగా అత్యధిక ప్రాధాన్యత కలిగిన చార్మినార్ మక్కా మసీదు ప్రాంతంలో అద్భుతమైన మసీదును, గౌలిగూడ ప్రాంతంలో సిక్కు చరిత్ర ఉంది. స్వర్ణ దేవాలయంలాంటి దేవాలయం నిర్మాణం, ఉప్పల్ నాగోల్ ప్రాంతంలో అద్భుతమైన చర్చి నిర్మించబోతున్నామని వెల్లడించారు.వర్షాకాలంలోనే కాకుండా నిరంతర నీటి ప్రవాహం, నగర ప్రజల తాగునీరు, పరిశ్రమల అవసరాలను తీర్చడానికి గోదావరి నుంచి 20 టీఎంసీలను తరలిస్తున్నాం. మూసీ పరీవాహక ప్రాంత ప్రజాప్రతినిధులందరూ నదిని ప్రక్షాళన చేయాల్సిందేనని కోరుతున్నారు. ఖర్చుతో కూడుకున్నది అయినప్పటికీ మంత్రివర్గ సహచరుల సహకారంతో ముందుకు వెళుతున్నాం.

ఈ ప్రాజెక్టును అడ్డుకోవాలని కొందరు నేషనల్ గ్రీన్ ట్రిబ్యునల్ లో కేసు వేశారు. ప్రాంత ప్రజల ఆకాంక్షలకు విరుద్ధంగా ప్రాజెక్టును అడ్డుకునే ప్రయత్నం చేయొద్దు. కేసును ఉపసంహరించుకోవాలి.." అని కోరారు.? ఈ కార్యక్రమంలో ఎంపీ వేం నరేందర్ రెడ్డి, ఎమ్మెల్యేలు ప్రకాష్ గౌడ్, కాలె యాదయ్య, కుంభం అనిల్ కుమార్ రెడ్డి, ఇతర ప్రజాప్రతినిధులు, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి రామకృష్ణా రావు, , డీజీపీ శివధర్ రెడ్డి గారు, ఓఖీఆఅఒ ఎండీ ఈవీ నర్సింహారెడ్డి తో పాటు ఉన్నతాధికారులు పాల్గొన్నారు.

# బ్రేక్‌ఫాస్ట్ పథకం "తొలి ముద్ద"ను లాంఛనంగా ప్రారంభించిన రేవంత్‌రెడ్డి







రాష్ట్ర వ్యాప్తంగా అంగన్‌వాడీ కేంద్రాలకు సొంత భవనాలు నిర్మించడానికి అవసరమైన ప్రణాళికలు రూపొందించాలని ముఖ్యమంత్రి శ్రీ రేవంత్ రెడ్డి ఆదేశించారు. అద్దె భవనాల్లో కాకుండా వచ్చే మూడేళ్లలో రాష్ట్రంలో అన్ని అంగన్‌వాడీ కేంద్రాలు సొంత భవాల్లో కొనసాగేలా కార్యాచరణను సిద్ధం చేయాలన్నారు.

శాసనసభ సమావేశ హాలులో ఏర్పాటు చేసిన కార్యక్రమంలో అంగన్‌వాడీ చిన్నారులకు బ్రేక్‌ఫాస్ట్ పథకం "తొలి ముద్ద"ను ముఖ్యమంత్రి లాంఛనంగా ప్రారంభించారు. ఇదే సందర్భంగా అంగన్వాడీ టీచర్లకు మొబైల్ ఫోన్ల పంపిణీని ప్రారంభించారు.

ఈ సందర్భంగా ముఖ్యమంత్రి మాట్లాడుతూ, "పిల్లలకు పౌష్టికాహారం అందించాలి. వారి ఆరోగ్యంపై ప్రధానంగా దృష్టి పెట్టాలన్న ఆలోచనతో ప్రతిష్టాత్మకంగా ఈ పథకాన్ని చేపట్టాం. తల్లి గర్భంతో ఉన్నప్పుడు తల్లితో పాటు కడుపులోని శిశువు, అలాగే పుట్టిన తర్వాత పిల్లలకు ఎలాంటి పోషకాహారం అందించాలన్న అంశాలపై సమగ్రంగా చర్చించిన తర్వాత ఈ కార్యాచరణ చేపట్టాం. అయితే, ప్రభుత్వం ఎంత మంచి కార్యక్రమం తీసుకొచ్చినా, క్షేత్రస్థాయి సిబ్బంది సరిగా అమలు చేసినప్పుడే దీనికి గుర్తింపు గౌరవం లభిస్తాయి. ఆ గురుతర బాధ్యత మీదే. ఆకలిని మీరు అమ్మగా అర్థం చేసుకుంటారని, సమస్యల పట్ల మీకు అవగాహన ఉంటుందని ప్రభుత్వం భావిస్తోంది.

మొదటి 6 సంవత్సరాలు పిల్లల ఎదుగుదల, ఆరోగ్యం ఆధారపడి ఉంటుంది. అత్యంత కీలక దశ. ఈ సమయంలో ఆరోగ్యవంతమైన ఆహారం అందించకపోతే ఆశించిన ఎదుగుదల ఉండదు. అందుకని అత్యంత పకడ్బంధీ ప్రణాళికతో ముందుకు వెళ్లాలి. అత్యంత విలువైన బాల్య దశ మీ చేతుల్లో ఉంది.

దేశంలో జనాభా పోషకాహారం లేకపోవడం వల్ల ఆరోగ్య సమస్యలు తలెత్తుతున్నాయి. జబ్బులు వచ్చిన తర్వాత చికిత్స కోసం వేల కోట్లు ఖర్చు పెడుతున్నాం. చికిత్స కన్నా జబ్బు రాకుండా చర్యలు తీసుకోవాలి.

అంగన్‌వాడీ సిబ్బందిని ప్రభుత్వం కుటుంబ సభ్యుల్లా భావిస్తోంది. ఏమాత్రం ఆర్థిక వెసులుబాటు కలిగినా ముందుగా అంగన్వాడీల సమస్యలను పరిష్కరిస్తాం" అని చెప్పారు.

ఈ కార్యక్రమంలో మంత్రులు ధనసరి అనసూయ సీతక్క , కొండా సురేఖ , బాలల హక్కుల పరిరక్షణ కమిషన్ చైర్‌పర్సన్ సీతా దయాకర్ రెడ్డి తో పాటు సంబంధిత శాఖల ఉన్నతాధికారులు, పలు అంగన్‌వాడీ టీచర్లు, పలువురు పిల్లలు పాల్గొన్నారు.

## వి.ఎస్.ఎస్. ఎస్ ఆధ్వర్యంలో ఆర్థిక సహాయం.

గోదావరిఖని మల్లికార్జున్ ప్రాంతానికి చెందిన మెకానిక్ జాఫర్ గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదానికి గురై తన కాలు విరిగిపోవడంతో ఆర్థిక ఇబ్బందులతో బాధపడుతున్న జాఫర్ కుటుంబానికి వెలుగు సామాజిక స్వచ్ఛ ఆధ్వర్యంలో రామగుండం మున్సిపల్ కార్పొరేషన్ 56వ డివిజన్ వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఆర్గనైజర్ లు గడవేన సునీత,డా, సదానందం సహకారంతో నిత్యవసర సరుకులు అందించడం జరిగింది. ఈ కార్యక్రమానికి వెలుగు సామాజిక స్వచ్ఛంద సంస్థ ఫౌండర్ అండ్ చైర్మన్ డాక్టర్ సురభి శ్రీధర్ హాజరై మాట్లాడారు. సమస్య ఎక్కడ ఉంటుందో తమ వెలుగు సంస్థ తమ వంతు గా సహాయం అందిస్తూ రావడం జరుగుతుందని సురభి శ్రీధర్ తెలిపారు. గోదావరిఖని మల్లికార్జున్ నగర్ చెందిన టూ వీలర్ మెకానిక్ జాఫర్ 20 సంవత్సరాలుగా మెకానిక్ పనిచేస్తూ కుటుంబాన్ని పోషించుకుంటూ రావడం జరిగింది అని. గత ఐదు నెలల క్రితం రోడ్డు ప్రమాదంలో తన కాలుకు విరిగిపోయి నడవలేని పరిస్థితిలో ఉండి మంచానికే అంకితం కావడంతో కుటుంబ పోషణ ఇబ్బందిగా మారిందని. వైద్య ఖర్చులకోసం డబ్బులు పెట్టుకునే స్తోమత లేకపోవడంతో ఆర్థిక ఇబ్బందులు ఎదుర్కోవడం జరుగుతుందని తెలుసుకొని జాఫర్ కుటుంబానికి తమ వంతు సహాయంగా తమ సంస్థ ఆర్గనైజర్ ల సహకారంతో నిత్యవసర సరుకులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు. దాతలు ఎవరైనా ఉంటే జాఫర్ వైద్య ఖర్చులకోసం సహాయ సహకారాలు అందించాలని సురభి శ్రీధర్ కోరారు. కార్యక్రమంలో సామాజిక సేవకురాలు ఉరకొండ రజిత, జాఫర్ కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

## బెట్టింగ్ నిర్మూలిద్దం యువతను కాపాడుకుందాం

వికారాబాద్ జిల్లా ఈరోజు నుండి ఐపీఎల్ ప్రారంభం కాబోతుంది కాబట్టి ఎంతో మంది యువకులు దీనికోసం ఎదురు చూస్తూ ఉంటారు ఐపీఎల్ ని కేవలం ఆటగా మాత్రమే చూసి ఎంజాయ్ చేయాలి అలా కాకుండా సులభంగా డబ్బులు సంపాదించాలనే ఉద్దేశంతో అక్రమమైన మార్గాలు వెతుకుతూ బెట్టింగ్ పాల్పడి, డబ్బులు కోల్పోయాక నేరాల వైపు చూస్తున్నట్టు తెలుస్తుంది. చిన్నగా ప్రారంభమైన ఈ బెట్టింగ్ పెద్ద మొత్తంగా మారి బెట్టింగ్ లో డబ్బులు కోల్పోయాక కుటుంబంలో గొడవలు, ఆర్థిక ఇబ్బందులు, మానసిక ఒత్తిడికి గురై సూసైడ్ చేసుకునే దాకా వెళుతుంది కాబట్టి తల్లిదండ్రులు ముఖ్యంగా మీ పిల్లలు ఆన్లైన్లో క్రికెట్ చూస్తున్న,బెట్టింగ్ యాప్స్ డౌన్లోడ్ చేసుకున్న మీరు గమనిస్తూ ఉండాలి ఎవరైనా బెట్టింగ్ పాల్పడి నట్టు మీకు సమాచారం ఉంటే దయచేసి 8712670030 కి ఫోన్ చేసి సమాచారం ఇచ్చినట్లయితే వాళ్లపైన చట్టరీత్యా చర్యలు తీసుకోవడం కోసం మేము రెడీగా ఉన్నామని వికారాబాద్ సీఐ రఘు కుమార్ తెలిపారు.

# రాజన్న ఆలయం వద్ద 150 మంది అన్నార్తులకు భక్తులకు స్వీట్లతో పాటు అన్నదాన కార్యక్రమం

## దాతల సహకారంతో 1803 రోజులుగా అన్నార్తులకు అన్నదానం మై వేములవాడ చారిటబుల్ ట్రస్ట్

వేములవాడ (మార్చ్ 28): ట్రస్టు ఆధ్వర్యంలో దాతలు అందిస్తున్న సహకారంతో 1803 రోజులుగా నిర్వహిస్తున్న అన్నదాన కార్యక్రమంలో భాగంగా శనివారం రోజున రాజన్న ఆలయం వద్ద 150 మంది భక్తులకు అన్నార్తులకు దాతలు అందించిన సహకారంతో అన్నదాన కార్యక్రమంతో పాటు స్వీట్ల పంపిణీ కార్యక్రమం నిర్వహించడం జరిగిందని అన్నదాతలుగా కొడిమ్యాల వెంకట రాములు లత దంపతుల 50వ.పెళ్లిరోజు సందర్భంగా వడ్లకొండ శ్రవణ్ మరియు కుటుంబ సభ్యులు,మనుమని పుట్టినరోజు సందర్భంగా కె.ఆర్. ఉదయశ్రీ రెడ్డి,పెళ్లిరోజు సందర్భంగా హన్మకొండ జిల్లా శాయంపేట వాస్తవ్యులు పిండి ప్రవీణ్ కుమార్ సాయికీర్తి దంపతులు శాశ్వత దాతలుగా డాక్టర్





జువ్వాడి వెంక టేశ్వర రావు,స్నేహాలత దంపతులు ప్రతాప స్వప్న సంపత్ దంపతులు గణాచారి మఠం శైలజ సాంబశివు దంపతులు,దేవరాజు ఉమ బాలచందర్ రాజు దంపతులు రామడుగు శ్రీలత,కొడుకులు కోడళ్లు ప్రజ్ఞ శరత్చంద్ర దంప తులు,శిరీష సాయిచంద్ర దంపతులు,శర్వాణి రవిచంద్ర దంపతులు హైదరాబాద్ వాస్తవ్యులు చిన్నారులు శ్రీహర్ష,సాయి కృష్ణ ఉన్నారని మీయొక్క పుట్టినరోజు పెళ్ళిరోజు మరియు ఇతరత్ర కార్యక్రమాలకు పేదలకు అన్నార్తులకు ఒక్క పూట భోజనం అందించడానికి సహకారం అందించే దాతలు ట్రస్టు సభ్యులను గాని 92469 39388 నంబరుకు సంప్ర దించాలని,ట్రస్టు నిర్వాహకులు మధు మహేష్ కోరారు.ఈ కార్యక్రమంలో ట్రస్టు సభ్యులు గౌంగళ్ల రవికుమార్,వొద్యాల వేణు,నాగుల చంద్రశేఖర్,ప్రతాప నటరాజు,పొలాస రాజేందర్ పసుల,శ్రీధర్ సగ్గు రాహుల్,మధు కవిత,మధు ప్రత్యూష,చిన్నారి ప్రతాప వేదజ్ఞ,నల్లగొండ రాజు,రేణుక,వడ్లకొండ శ్రవణ్,గొట్టం శ్రీనివాస్ తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థుల భాగస్వామ్యంతో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర లో ఉత్తమ ఫలితాలు వస్తాయి. కమిషనర్ ఎన్.మౌర్య.

స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమంలో విద్యార్థుల భాగస్వామ్యంతో ఉత్తమ ఫలితాలు సాధించవచ్చునని నగరపాలక సంస్థ కమిషనర్ ఎన్.మౌర్య తెలిపారు. స్వర్ణాంధ్ర - స్వచ్ఛాంధ్ర కార్యక్రమం లో భాగంగా శనివారం ఎస్వీయు ఆడిటోరియం వద్ద "జీరో వేస్ట్ ఇన్స్టిట్యూటీన్స్" తీమ్ తో చెత్త నిర్వహణపై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం నిర్వహించారు. గ్రీనరీ అండ్ బ్యూటిఫికేషన్ ఛైర్పర్సన్ సుగుణమ్మ, యాదవ కార్పొరేషన్ చైర్మన్ నరసింహ యాదవ్, నాయీ బ్రాహ్మణ కార్పొరేషన్ చైర్మన్ రుద్రకోటి సదాశివం, అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, ఎస్వీయు రెక్టార్ అప్పారావు, రిజిస్ట్రార్ భూపతి నాయుడు, మాజీ డిప్యూటీ మేయర్లు ముద్ర నారాయణ, ఆర్.సి.మునికృష్ణ లు పాల్గొని చెత్త నిర్వహణపై అవగాహన కల్పించారు. ఎస్వీయు లైబ్రరీ వద్ద పరిసరాలు శుభ్రం చేసి, మొక్కలు నాటారు. ఈ సందర్భంగా కమిషనర్ మాట్లాడుతూ జనవరి 2025 నుంచి ప్రతినెల మూడవ శనివారం రాష్ట్ర ముఖ్యమంత్రి పిలుపుమేరకు ప్రత్యేక తీమ్ తో స్వచ్ఛ ఆంధ్ర - స్వర్ణ ఆంధ్ర కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని తెలిపారు. జీరో వేస్ట్ ఇన్స్టిట్యూషన్ థీమ్ తో యూనివర్సిటీ లో చెత్త నిర్వహణపై అవగాహన కల్పిస్తున్నామని తెలిపారు. గత ఏడు సంవత్సరాల ముందు నుండి నగరంలో సింగిల్ యూజ్ ప్లాస్టిక్ నిషేధం అమలు చేస్తున్నామని తెలుప్పారు. అయినా పలు చోట్ల వినియోగం జరుగుతోందని తెలిపారు. ఇన్స్టిట్యూషన్ లోని విద్యార్థుల్లో మార్పు వస్తే ప్లాస్టిక్ వినియోగం పూర్తిగా నిర్మూలించవచ్చునని తెలిపారు. మన దగ్గర ఉత్పత్తి అయ్యే చెత్తను మనమే నిర్వహణ చేస్తే మనం మొక్కలకు వినియోగించ వచ్చునని తెలిపారు. పొడి చెత్త రిసైకిల్ చేయించాలని తెలిపారు. జీరో వేస్ట్ కొరకు అందరూ సహకరించాలని పిలుపునిచ్చారు. ఫోర్ బిన్ సిస్టం ద్వారా తడి, పొడి, ప్రమాదకర వ్యర్తాలు, ఈ వేస్ట్ అనే నాలుగు రకాలుగా చెత్త ను వేరు చేసి ఇవ్వాలని తెలిపారు. ప్రతి ఒక్కరూ తమ ఇండ్ల నుండి ఉత్పత్తి అయ్యే వ్యర్థాలను హోమ్ కంపోస్ట్ చేసి మొక్కలకు ఎరువుగా వినియోగించుకునేలా విద్యార్తులు అవగాహన కల్పించాలని తెలిపారు. ఎనర్జీ ఏఫిషియేన్సీ లో భాగంగా ఎల్.ఈ.డి. లైట్స్ వినియోగించడం, సోలార్ విద్యుత్ ఉత్పత్తి వంటివి చేయాలని తెలిపారు. తద్వారా ఎనర్జీ వినియోగం తగ్గి పర్యావరణ పరిరక్షణకు ఎంతో మేలు జరుగుతుందని తెలిపారు. స్ట్రీట్ ప్లే చేసిన విద్యార్థులకు సర్టిఫికెట్స్ అందజేశారు. ఈ కార్యక్రమంలో అదనపు కమిషనర్ శారదా దేవి, డిప్యూటీ కమిషనర్ అమరయ్య, మునిసిపల్ ఇంజనీర్ గోమతి, హెల్త్ ఆఫీసర్ డాక్టర్ యువ అన్వేష్, రెవిన్యూ అధికారులు సేతుమాదవ్, రవి, నగరపాలక సంస్థ అధికారులు, సిబ్బంది, ప్రజా ప్రతినిధులు, స్వచ్ఛంధ సంస్థల ప్రతినిధులు, విద్యార్థులు పాల్గొన్నారు.

# ఆర్మీ ఉచిత కోచింగ్ సెంటర్ లో పేర్లు నమోదు చేసుకోండి ఎక్స్ ఆర్మీ మహేష్



వనపర్తి డిస్టిక్ లో జై జవాన్ జై కిసాన్ ఫ్రీ డిఫెన్స్ అకాడమీ మొదలవుతుంది అకాడమీ కోచ్ సెల్ నెంబర్ 7093980623పేదింటి రైతన్న బిడ్డల కలలను, ఆశయాలను, తీర్చేందుకు ఫ్రీ ఫిజికల్ ట్రైనింగ్, ఫ్రీ ఎడ్యుకేషన్, హాస్టల్ వసతి కల్పించబడుతుంది, అగ్ని వీర్ ఆర్మీ భారత సైన్యంలో అగ్ని వీర్ నియామకాలు 25000+ ఖాళీలు ఉన్నాయి ఫిబ్రవరి 13 నుండి మొదలుకొని ఏప్రిల్ 1వ తేదీ ముగియనున్నాయి, కాబట్టి 10వ తరగతి, ఇంటర్ పాసైన విద్యార్థులు, వయసు 17, 1/2 నుండి 22 ఏండ్ల మధ్య ఉండాలి (01 జులై 2005- 01 జూలై 2009 మధ్య జన్మించి ఉండాలి, ఇందుట్లో గాను పోస్టులు జనరల్ డ్యూటీ, టెక్నికల్, క్లర్క్, ట్రేడ్స్ మెన్, నర్సింగ్, నర్సింగ్ అసిస్టెంట్ ,ఉమెన్ మిలట్రీ పోలీస్, ఒక వ్యక్తి రెండు పోస్టులకు అప్లికేషన్ చేసుకోవచ్చు టెన్త్ క్లాస్ ఉన్నవాళ్లు జనరల్ డ్యూటీ, ట్రేడ్స్ మాన్, కు అప్లై చేసుకోవచ్చు. ఇంటర్ ఎంపీసీ ఉన్నవాళ్లు టెక్నికల్, బైపిసి ఉన్నవాళ్లు నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్, క్లర్క్, అండ్ జనరల్ డ్యూటీకి కూడా అప్లికేషన్ చేసుకోవచ్చు, (నర్సింగ్ అసిస్టెంట్, నర్సింగ్) పర్మనెంట్ డ్యూటీ అగ్ని వీర్ ఆర్మీ లాస్ట్ డేట్ ఏప్రిల్ 1 లోగా ముగియబోతుంది, కాబట్టి ప్రతి ఒక్కరు హరహత ఉన్న అభ్యర్థులు ఆన్లైన్ అప్లికేషన్ చేసుకోగలరు

# ముగిసిన బహిరంగ వేలం.

హోళగుంద, :మండల కేంద్రంలో స్థానిక మేజర్ గ్రామ కార్యాలయంలో మేజర్ గ్రామ పంచాయతీకి చెందిన ఆదాయ వనరులైన హోటల్ సైట్లు 1,2,3,4,5 మరియు వారపు సంత మార్కెట్,బస్టాండ్,సృజల స్రవంతిలకు శనివారం సర్పంచ్ చలువాది రంగమ్మ అధ్యక్షతన డిప్యూటీ ఎంపీడీఓ చక్రవర్తి ఆధ్వర్యంలో పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ బహిరంగ వేలం నిర్వహించారు.ఇందులో హోటల్ సైట్ - 1ని దిడ్డి చిన్న మల్లయ్య 3 లక్షల 75 వేలు దక్కించున్నారు.హోటల్ సైట్ - 2ను నూర్జహాన్ 3 లక్షల 57 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 3ను దిడ్డి నాగప్ప 3 లక్షల 35 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 4ను వీరన్న గౌడ 3 లక్షల 68 వేలకు దక్కించుకున్నారు.హోటల్ సైట్ - 5 చాకలి పార్వతి 2 లక్షల 81 వేలకు దక్కించుకున్నారు.సృజల స్రవంతి (వాటర్ ప్లాంట్) వీరన్న గౌడ 62 వేలకు దక్కించుకున్నారు.ఈ సందర్భంగా పంచాయతీ అభివృద్ధి అధికారి రాజశేఖర్ మాట్లాడుతూ వారపు సంత మార్కెట్,బస్టాండ్ లను వాయిదా వేసినట్లు తెలిపారు.అలాగే పాటదారులు పాడిన మొత్తాన్ని వారం రోజుల్లో చెల్లించాలని చెప్పారు.

# మూసీ పేరిట లక్షన్నర కోట్ల అవినీతి

## బెదిరింపుల రాజకీయాలతో ప్రజలను భయపెడుతున్న సీఎం రేవంత్ రెడ్డి:

# కేటీఆర్ ఘాటు విమర్శలు



తెలంగాణలో తన స్కాములు, అవినీతి గురించి ప్రశ్నిస్తే ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బెదిరింపులకు దిగుతున్నారని బీఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ శ్రీ కేటీఆర్ తీవ్రంగా విమర్శించారు. ఈ రోజు మంత్రి పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి మైనింగ్ అక్రమాలను ప్రశ్నించిన సందర్భంలో కూడా ప్రతిపక్షాన్ని బెదిరించే ధోరణి ప్రదర్శించారని ఆయన అన్నారు. రేవంత్ రెడ్డికి బెదిరింపులు అలవాటైపోయాయని, అలాంటి బెదిరింపులకు బీఆర్ఎస్ ఎప్పటికీ భయపడదని స్పష్టం చేశారు.మూసీ ప్రాజెక్ట్ పేరుతో జరుగుతున్న అవినీతి పై కేటీఆర్ తీవ్ర ఆందోళన వ్యక్తం చేశారు. ఎన్నికల సమయంలో ఇచ్చిన హామీల అమలుకు ఒక్క రూపాయి లేదని చెప్పే సీఎం, తన అవినీతి సొమ్ముల కోసం మూసీ పేరిట లక్షన్నర కోట్ల రూపాయలు ఖర్చు చేస్తానని ప్రకటించడం దారుణమని అన్నారు. గత బీఆర్ఎస్ ప్రభుత్వం 16 వేల కోట్లతో రూపొందించిన సమగ్ర ప్రణాళికను పక్కన పెట్టి, భారీ అంచనాలతో అవినీతి కార్యక్రమాన్ని చేపట్టడానికి ప్రయత్నిస్తున్నారని ఆరోపించారు.గత ప్రభుత్వం మూసీ నదిలో మురుగునీటి శుద్ధి కేంద్రాల నిర్మాణాన్ని దాదాపుగా పూర్తి చేసిందని, కాళేశ్వరం ప్రాజెక్టు ద్వారా నీటిని మూసీలోకి పంపించే ప్రణాళిక కూడా సిద్ధంగా ఉందని గుర్తుచేశారు. అయినప్పటికీ ప్రస్తుత ప్రభుత్వం అంచనాలను అనవసరంగా పెంచి అవినీతికి మార్గం సుగమం చేస్తోందని విమర్శించారు.మూసీ ప్రాజెక్ట్ పేరుతో లక్షలాది ఇళ్లను కూల్చివేయడానికి, దాదాపు 3000 ఎకరాల భూమిని సేకరించి కార్పొరేట్ కంపెనీలకు అప్పగించే ప్రయత్నం జరుగుతోందని కేటీఆర్ ఆరోపించారు. ఒకవైపు మూసీ ఒడ్డున ఉన్న ఇళ్లు చట్ట విరుద్ధమని చెప్పే ప్రభుత్వం, అదే ప్రాంతంలో భారీ హోటళ్లు, బిజినెస్ సెంటర్లు నిర్మించాలనుకోవడం ద్వంద్వ వైఖరి అని అన్నారు.మూసీ పేరిట జరుగుతున్న అవినీతి చర్యలను జాతీయ స్థాయి ప్రముఖులు కూడా వ్యతిరేకిస్తున్నారని, గాంధీ కుటుంబ సభ్యులు సైతం దీనిపై అభ్యంతరం వ్యక్తం చేశారని కేటీఆర్ పేర్కొన్నారు. అయినప్పటికీ ఇప్పుడు దేవుడి పేరును ఉపయోగించి ప్రజలను మోసం చేసే ప్రయత్నం జరుగుతోందని విమర్శించారు. తాను చేస్తున్న అవినీతి ప్రశ్నిస్తే "శివతాండవం చేస్తాను" అంటూ సీఎం మాట్లాడటం ఆయన అహంకారానికి నిదర్శనమని అన్నారు.రేవంత్ రెడ్డి తన అధికార అహంకారాన్ని తగ్గించుకొని, మూసీ ప్రాజెక్ట్ను ప్రజలకు ఇబ్బంది కలగకుండా అమలు చేయాలని, లేదంటే లక్షలాది ఇళ్లను కూల్చిన వ్యక్తిగా చరిత్రలో నిలిచిపోతారని హెచ్చరించారు.ప్రస్తుత పరిస్థితుల్లో రాష్ట్రం "పిచ్చోడి చేతిలో రాయి" లాగా మారిందని కేటీఆర్ తీవ్ర వ్యాఖ్యలు చేశారు. ఎన్నికల సమయంలో అభయహస్తం పేరుతో ఇచ్చిన హామీలు అమలు చేయకుండా ప్రజలను మోసం చేశారని అన్నారు. ముఖ్యంగా విద్యార్థులకు ఇచ్చిన హామీలు ? విద్యా భరోసా కార్డులు, 2 లక్షల ఉద్యోగాలు, మెగా డీఎస్సీ, ఉర్దూ మీడియం ప్రత్యేక డీఎస్సీ, బ్యాక్లాగ్ పోస్టుల భర్తీ ? అన్నీ అమలు కాలేదని తెలిపారు.వంద రోజుల్లో ఆరు గ్యారెంటీలు అమలు చేస్తామని చెప్పి రెండున్నర సంవత్సరాలు గడిచినా ఒక్కటి కూడా పూర్తిగా అమలు కాలేదని విమర్శించారు. "నన్ను కోసినా పైసలు లేవు" అంటున్న సీఎం, మూసీ కోసం మాత్రం లక్షల కోట్లు ఉన్నాయని చెప్పడం ప్రజలను మోసం చేయడమేనన్నారు.మూసీ ప్రాజెక్ట్ పై అసలు ప్రణాళికలు లేకుండా, డీపీఆర్ కూడా సిద్ధం చేయకుండా అడ్డగోలుగా నిర్ణయాలు తీసుకుంటున్నారని కేటీఆర్ ఆరోపించారు. బఫర్ జోన్ పేరుతో పేదల ఇళ్లు కూల్చివేస్తూ, పెద్దల ఇళ్లను వదిలేస్తున్నారని, ఇది ప్రభుత్వ ద్వంద్వ వైఖరికి నిదర్శనమని అన్నారు.హైదరాబాద్ నగరాన్ని కాపాడుకోవాల్సిన బాధ్యత యువతపై ఉందని, మూసీ పునరుజ్జీవం పేరుతో పేదల జీవితాలను నాశనం చేయడాన్ని అడ్డుకోవాలని పిలుపునిచ్చారు. ఇళ్లు కూల్చకుండా, భూములు స్వాధీనం చేసుకోకుండా శాస్త్రీయ పద్ధతిలో మూసీ శుద్ధి చేస్తే బీఆర్ఎస్ వ్యతిరేకం కాదని స్పష్టం చేశారు.ప్రస్తుతం వేలాది కుటుంబాలు భయాందోళనలో ఉన్నాయని, ఇల్లు అనేది ప్రతి కుటుంబానికి భావోద్వేగ అంశమని గుర్తుచేశారు. కాంగ్రెస్ ప్రభుత్వం గత రెండు సంవత్సరాలలో ప్రజలకు ఉపయోగపడే ఒక్క కార్యక్రమం కూడా చేయలేదని విమర్శించారు.భారత రాజ్యాంగ నిర్మాత డాక్టర్ బాబాసాహెబ్ అంబేద్కర్ విగ్రహాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యం చేయడం దుర్మార్గమని కేటీఆర్ మండిపడ్డారు. రాబోయే కార్యాచరణలో భాగంగా ఏప్రిల్ మెదటివారంలో మేధావులు, పర్యావరణ నిపుణులతో రౌండ్ టేబుల్ సమావేశం నిర్వహించనున్నట్లు తెలిపారు. అలాగే ఏప్రిల్ 14 వరకు ప్రతి కాలేజీ, ప్రతి బస్తీలో ప్రచారం చేపట్టి ప్రజల్లో అవగాహన కల్పిస్తామని చెప్పారు. వెంటనే తాళాలు తీసి ప్రజలకు అందుబాటులోకి తీసుకురావాలని, లేకపోతే ఏప్రిల్ 14న అంబేద్కర్ జయంతి సందర్భంగా వేలాది మందితో వెళ్లి తాళాలు బద్దలుకొట్టి ఘనంగా వేడుకలు నిర్వహిస్తామని హెచ్చరించారు.చివరగా, పేదల పక్షాన, అణగారిన వర్గాల పక్షాన నిలబడి పోరాటం కొనసాగిస్తామని, కేసీఆర్ ఉద్యమ స్ఫూర్తితో ముందుకు సాగాలని కేటీఆర్ పిలుపునిచ్చారు. బీఆర్ఎస్ విద్యార్థి విభాగం చేపట్టే పోరాటానికి పార్టీ సంపూర్ణ మద్దతు ఉంటుందని తెలిపారు.

# ఆళ్లగడ్డ మున్సిపల్ కార్యాలయం లో స్వర్ణాంధ్ర స్వచ్ఛ ఆంధ్ర కార్యక్రమం పాల్గొన్న అధికారులు..

ఆళ్లగడ్డ నంద్యాల జిల్లా ఆళ్లగడ్డ పట్టణం లోని మున్సిపల్ కార్యాలయంలో శనివారం స్వర్ణాంధ్ర స్వచ్ఛంధ్ర కార్యక్రమంలో భాగంగా రిసోర్స్ పర్సన్ కు కంపోస్టు తయారీ బిన్స్ ను పంపిణీ చేసినట్లు మున్సిపల్ కమిషనర్ కిషోర్ తెలిపారు. మీడియాతో ఆయన మాట్లాడుతూ.. మూడవ శనివారం రంజాన్ పండుగ సందర్భంగా సెలవు దినం రావడంతో ప్రస్తుత శనివారం స్వర్ణాంధ్ర కార్యక్రమాలను నిర్వహించడం జరుగుతుందని తెలిపారు. గౌరవ ముఖ్యమంత్రి వర్యులు ఆదేశాల మేరకు, జిల్లా కలెక్టర్ ఆదేశాల మేరకు ఆళ్లగడ్డలోని మున్సిపల్ కార్యాలయ ఆవరణలో జీరో వేస్టేజ్ కార్యక్రమంలో భాగంగా కార్యాలయాన్ని సిబ్బంది శ్రమదానం చేసి శుభ్రపరచడం జరిగిందని తెలిపారు.ప్రభుత్వం ఇంకుడు గుంతలకు ప్రాధాన్యత ఇవ్వాలని ఆదేశించడం జరిగిందని ఇందులో భాగంగా తమ కార్యాలయం ఆవరణలో కూడా నీటి నిలువ ఉండేలాగా చర్యలు తీసుకుంటున్నట్లు తెలిపారు. ఇకపై ఇల్లు అపార్ట్మెంట్స్ నిర్మించే ప్రజలకు కూడా ఇంకుడు గుంతలు నిర్మిస్తేనే ప్లాన్ అప్రూవల్ చేసేలాగా చర్యలు తీసుకోవడం జరుగుతుందని కమిషనర్ కిషోర్ వివరించారు. ఈ కార్యక్రమంలో మండల తాసిల్దార్ జ్యోతి రత్నకుమారి, సానిటరీ ఇన్స్పెక్టర్ బాలస్వామి పాల్గొన్నారు




# జైశెట్టి రమణయ్య మరణం చరిత్రకు తీరని లోటు

## చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ

జగిత్యాల చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర కమిటీ ఆధ్వర్యంలో శుక్రవారం రోజున స్వర్గస్తులైన జగిత్యాల పట్టణానికి చెందిన ప్రముఖ చరిత్రకారులు జైశెట్టి రమణయ్య పార్థివ దేహంకు పూలమాలలు వేసి ఘనంగా నివాళులు అర్పించారు.ఈ సందర్భంగా చరిత్ర పరిరక్షణ సమితి రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ పోతరవేణి తిరుపతి మాట్లాడుతూ ఉమ్మడి కరీంనగర్ జిల్లా చరిత్ర పితామహునిగా ప్రసిద్ధిచెందిన జైశెట్టి రమణయ్య మరణం తెలంగాణ చరిత్రకు, ఈ ప్రాంత చరిత్రకారులకు తీరనిలోటు అని అన్నారు.తెలంగాణ చరిత్రకు ఆయన చేసిన సేవలను అమోఘమని, జగిత్యాల పట్టణంలోనే మొదటి ఏం.ఏ పట్టభద్రుడు, హైదరాబాద్ సెంట్రల్ యూనివర్సిటీ సోషల్ సైన్సెస్ లో మొదటి డాక్టరెట్ పట్టభద్రుడుగా అయన మాకు ఆదర్శనీయులు. వారు రాసిన చాళుక్య- కాకతీయ దేవాలయాల చరిత్ర, దక్షిణ భారత దేవాలయాల చరిత్ర అనే గ్రంధాలు దక్కన్ వాస్తు శిల్పకళా రీతులను తెలుసుకోవడానికి గొప్ప ప్రామాణికం అన్నారు. అలాగే ఉమ్మడి కరీంనగర్ జిల్లా చరిత్ర సంస్కృతి గ్రంధం మొత్తం తెలంగాణ జిల్లా చరిత్ర రచనలకే మార్గదర్శనం

# డీ లిమిటేషన్... ఎవరికి లాభం... ఎవరికి నష్టం

గుంటూరు, మార్చి 28, డీలిమిటేషన్. కేంద్రం ఇచ్చిన ఒకే ఒక్క స్టేట్‌మెంట్‌తో సీట్ల పెంపు ఆశలు పీక్స్‌కు చేరాయి. అసెంబ్లీ, పార్లమెంట్ స్థానాలు పెరగడమే కాదు..ఉమెన్ రిజర్వేషన్లు కూడా అమలయ్యే సిచ్యువేషన్ ఉండటంతో..పార్టీల ఈక్వేషన్స్ మారుతున్నాయి. లీడర్ల లెక్కలు తారుమారయ్యే పరిస్థితి ఉందినియోజకవర్గాల పెంపు పొలిటికల్ హీట్‌ను పెంచుతోంది. లోక్ సభతో సహా అన్ని రాష్ట్రాల అసెంబ్లీ స్థానాలు పెరగనున్నాయి. ఇప్పటికే నిర్ణయం తీసుకున్న కేంద్రం.. ఈ పార్లమెంట్ సెషన్‌లోనే బిల్లును తీసుకొచ్చేందుకు ప్లాన్ చేస్తోంది. వచ్చే ఎన్నికల నాటికి అసెంబ్లీ, ఎంపీ సీట్లు పెరగడం ఒక ఎత్తు అయితే..మహిళా రిజర్వేషన్లు కూడా అమల్లోకి వచ్చే అవకాశం ఉంది. ఏపీలో నియోజకవర్గాల పునర్విభజనతో ప్రస్తుతమున్న 175 స్థానాలు 263కి చేరనున్నాయి. 25 లోక్‌సభ స్థానాలు 38 అవుతాయి. ఈ లెక్కన జిల్లాల వారీగా పెరిగే సీట్లపై లెక్కలు తెరమీదకు వస్తున్నాయ్.సామాజిక సమీకరణాలు..ఉమెన్ రిజర్వేషన్‌ల అమలు పవర్‌ను డిసైడ్ చేయటంలో కీరోల్ ప్లే చేయనున్నాయి. అధికారంలోకి రావటానికి మ్యాజిక్ ఫిగర్ 132 కానుంది. ప్రతిపక్ష హోదా దక్కాలంటే 26 స్థానాలు రావాల్సి ఉంటుంది. మంత్రివర్గ సభ్యుల సంఖ్య 39 వరకు ఉండనుంది. నియోజకవర్గాల పునర్విభజన, మహిళ కోటా ఇంప్లిమెంటేషన్..ఏపీ పొలిటికల్ సినారియోనే మార్చేయనుంఅదనంగా నియోజకవర్గాలు పెరుగుతున్నాయన్న ఆనందం ఒకవైపు ఉంటే, మహిళా రిజర్వేషన్లు నేతలను టెన్షన్ పెడుతున్నాయట. ఏపీలో అసెంబ్లీ సీట్లు 263కి పెరిగితే, ఇందులో 80 సీట్లు మహిళలకు రిజర్వ్ అయ్యే ఛాన్స్ ఉంది. ఉమెన్ కోటా అమలులోకి వస్తే ప్రస్తుతం ఎమ్మెల్యేలుగా ఉన్న చాలామంది నేతల నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారే అవకాశం ఉంది. దాంతో నేతలు లెక్కల్లో బిజీ అయిపోయారు. నియోజకవర్గాల్లో జనాభా లెక్కలపై ఆరా తీస్తూ..ఏయే నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉన్నాయో..ఎక్కడెక్కడ రిజర్వేషన్లు మారే అవకాశం ఉందో పరిశీలిస్తూ..ఇప్పటినుంచే అలర్ట్ అవుతున్నారట.2011 జనాభా లెక్కల ప్రకారం కేంద్రం డీలిమిటేషన్ ప్రక్రియ చేపట్టనుంది. ఇలా చూసినా పలువురు సీనియర్లు, ముఖ్యనేతల స్థానాలు మహిళలకు రిజర్వ్ అయ్యే పరిస్థితి కనిపిస్తోందని అంటున్నారు. సీఎం చంద్రబాబు, డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి లోకేశ్, వైసీపీ అధినేత జగన్ ప్రాతినిధ్యం వహిస్తున్న నియోజకవర్గాల్లో మహిళల ఓట్లు అత్యధికంగా ఉండటం ఉత్కంఠ రేపుతోంది.ఏపీలో ఓట్లపరంగా అతిపెద్ద నియోజకవర్గం భీమిలి. ఇక్కడ దాదాపు 3 లక్షల 55 వేల ఓట్లు ఉన్నాయి. ఇందులో సగానికి పైగా అంటే దాదాపు ఒక లక్షా 80 వేల మంది మహిళా ఓటర్లు ఉన్నారు.

గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ నియోజకవర్గాలు కూడా ఓట్ల పరంగా భీమిలి తర్వాతి స్థానంలో నిలిచాయి. ఈ నియోజకవర్గాల్లో కూడా మహిళా ఓటర్లు అధికంగానే ఉన్నారని చెబుతున్నారు. డీలిమిటేషన్ తర్వాత గాజువాక, పెనమలూరు, విజయవాడ సెంట్రల్ సెగ్మెంట్లు కూడా మహిళలకు రిజర్వ్ అవుతాయా? అనేది చర్చగా ఉందఇక సీఎం చంద్రబాబు ప్రాతినిధ్యం వహిస్తున్న కుప్పం నియోజకవర్గంలో మొత్తం 2 లక్షల 30 వేల మంది ఓటర్లు ఉండగా, ఇందులో మహిళా ఓటర్లు లక్షా 17వేల మంది. ఇక డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్ నియోజకవర్గం పిఠాపురంలో రెండు లక్షల 34 వేల ఓట్లు ఉంటే ఇందులో మహిళా ఓటర్లు 1.19 లక్షల మంది. మంత్రి నారా లోకేశ్ నియోజకవర్గం మంగళగిరిలో మొత్తం ఓటర్లు 2 లక్షల 95 వేలు. ఇందులో మహిళలు లక్షా 51 వేల మంది. ఇక మాజీ సీఎం, వైసీపీ అధినేత జగన్ నియోజకవర్గం పులివెందులలో కూడా పురుషుల కంటే మహిళలే ఎక్కువగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. పులివెందులలో 2 లక్షల 34 వేల మంది ఓటర్లు ఉంటే.. అందులో లక్షా 19వేల మంది మహిళలు ఉన్నారు.రాష్ట్రంలోని మొత్త ఓటర్లలో సగం కంటే ఎక్కువగా మహిళలే ఓటర్లుగా ఉండటంతో..సీనియర్ లీడర్లకు రిజర్వేషన్ల జ్వరం పట్టుకున్నట్లు ఇన్‌సైడ్ టాక్. ఏపీలో చాలా నియోజకవర్గాల్లో మహిళా ఓటర్లు పురుషుల కంటే 2 నుంచి 4 శాతం అధికంగా ఉన్నట్లు లెక్కలు చెబుతున్నాయి. అందుకే సంక్షేమ పథకాలు, రాజకీయ సమీకరణాల్లో మహిళా ఓటు బ్యాంక్‌పై పార్టీలు, నేతలు ఎక్కువ ఫోకస్ చేస్తుంటారని అంటున్నారు. అయితే మహిళలు చట్ట సభలకు ప్రాతినిధ్యం వహించే అవకాశం ఏర్పడటంతో ఓవరాల్ పొలిటికల్ ఈక్వేషన్స్ మొత్తం మారిపోయే పరిస్థితి కనిపిస్తోంది.ఓ వైపు 175 అసెంబ్లీ సీట్లు 263కు పెరుగుతున్నాయన్న ఆనందం..కొత్త వారికి అవకాశం వస్తుందన్న ఆశలు..అలా ఉండగా..ఉమెన్ కోటా పార్టీలకు, లీడర్లకు టెన్షన్ పుట్టిస్తోంది. కంచుకోట లాంటి తమ నియోజకవర్గాల్లో రిజర్వేషన్లు మారితే పక్కనున్న మరో సెగ్మెంట్‌కు షిఫ్ట్ కావాల్సిన పరిస్థితి. అదే జరిగితే మరో నియోజకవర్గానికి మారితే గెలుపు అవకాశాలు అంత ఈజీగా ఉండకపోవచ్చు. పైగా మహిళలకు 80 సీట్లు రిజర్వ్ కానున్నాయి. 80 మంది బలమైన మహిళా నేతలను పోటీలో పెట్టి గెలిపించుకోవడం కూడా పార్టీలకు సవాల్‌గా మారనుంది. ఒకేసారి రెండు కీలక అంశాలు ఎన్నికల రేసును మార్చే పరిస్థితులు కనిపిస్తున్నాయి. డీలిమిటేషన్‌తో ఎవరి సీట్లు గల్లంతు కాబోతున్నాయో? మహిళా రిజర్వేషన్లతో ఎవరి సీటుకు ఎసరు వస్తుందో..? అటు డీలిమిటేషన్..ఇటు ఉమెన్ కోటా ఎన్నికల ఫలితాలను ఎలా డిసైడ్ చేస్తాయో చూడాలి మరి.

# బంగారు తవ్వకాలు షురూ...

కర్నూలు, మార్చి 28, భారతదేశం ప్రపంచంలోనే రెండో అతిపెద్ద బంగారు వినియోగదారు అయినప్పటికీ, మన దేశీయ ఉత్పత్తి చాలా తక్కువగా ఉంది. ఈ లోటును భర్తీ చేస్తూ ఆంధ్రప్రదేశ్ వేదికగా ఒక చారిత్రాత్మక అడుగు పడబోతోంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలంలోని జొన్నగిరి, ఎర్రగుడి, పగిడిరాయి గ్రామాల్లో విస్తరించి ఉన్న ఈ గని, భారతదేశపు మొట్టమొదటి భారీ ప్రైవేట్ గోల్డ్ మైనింగ్ ప్రాజెక్టుగా అవతరించింది.ఈ ప్రాజెక్టును జియో మైసూర్ సర్వీసెస్ ఇండియా ప్రైవేట్ లిమిటెడ్ చేపట్టింది. ఇందులో బాంబే స్టాక్ ఎక్స్ఛేంజ్ లో లిస్టెడ్ కంపెనీ అయిన డెక్కన్ గోల్డ్ మైన్స్ లిమిటెడ్ కీలక భాగస్వామిగా ఉంది. 2025 జూన్-జూలై నాటికి అవసరమైన పర్యావరణ అనుమతులు పొందిన ఈ ప్రాజెక్టు, ఇప్పటికే ట్రయల్ రన్ ప్రారంభించింది. నవంబర్ 2025 నాటికి పూర్తిస్థాయి వాణిజ్య ఉత్పత్తి ప్రారంభించాలని లక్ష్యంగా పెట్టుకుంది.ప్రారంభ దశలో ఏటా సుమారు 750 కిలోల నుంచి 900 కిలోల శుద్ధి చేసిన బంగారాన్ని ఉత్పత్తి చేయాలని భావిస్తున్నారు. రాబోయే 2-3 ఏళ్లలో ఈ సామర్థ్యాన్ని ఏటా 1 టన్నుకు పెంచే అవకాశం ఉంది. ఈ ప్రాజెక్టు ద్వారా మొదటి ఏడాదిలోనే దాదాపు 300 నుంచి 350 కోట్ల రూపాయల ఆదాయం సమకూరవచ్చని అంచనా. ప్రస్తుతం భారత్ ఏటా కేవలం 1.5 టన్నుల బంగారాన్ని మాత్రమే ఉత్పత్తి చేస్తోంది. జొన్నగిరి గని అందుబాటులోకి వస్తే దేశీయ ఉత్పత్తి దాదాపు రెట్టింపు అవుతుంది.ఈ ప్రాజెక్టు సక్సెస్ వెనుక ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వ వేగవంతమైన అనుమతులు , మౌలిక సదుపాయాల కల్పన ప్రధాన పాత్ర పోషించాయి. ఓపెన్ పిట్ మైనింగ్ ద్ధతిలో అత్యాధునిక సాంకేతికతను వాడుతూ, పర్యావరణ నియమాలను పాటిస్తూ ఈ తవ్వకాలు జరుగుతున్నాయి. ఈ గని సుమారు 15 ఏళ్ల పాటు నిరంతరంగా బంగారాన్ని ఉత్పత్తి చేసే సామర్థ్యం కలిగి ఉందని నిపుణులు విశ్లేషిస్తున్నారు. ఈ ప్రాజెక్టు ద్వారా స్థానికంగా సుమారు 300 మందికి ప్రత్యక్షంగా, మరో 300 మందికి పరోక్షంగా ఉపాధి లభిస్తుంది. అంతేకాకుండా, గని చుట్టుపక్కల గ్రామాల్లో మౌలిక సదుపాయాలు, విద్య, ఆరోగ్య సౌకర్యాలను అభివృద్ధి చేసేందుకు నిర్వాహక సంస్థ కృషి చేస్తోంది. అతిపెద్ద దిగుమతి వస్తువుగా ఉన్న బంగారం విషయంలో భారతదేశం స్వయం సమృద్ధి దిశగా సాగడానికి జొన్నగిరి ప్రాజెక్టు ఒక దిక్సూచిగా నిలవనుంది. కర్నూలు జిల్లా తుగ్గలి మండలం జొన్నగిరి వేదికగా భారీ ఎత్తున బంగారు గనుల తవ్వకం ప్రాజెక్టు పట్టాలెక్కుతోంది. కర్ణాటకలోని కోలార్ గోల్డ్ ఫీల్డ్స్ తరహాలో, భారతదేశపు తదుపరి అతిపెద్ద బంగారు గనిగా అవతరించబోతోంది. జియో మైసూర్ సర్వీసెస్ ప్రైవేట్ లిమిటెడ్ నేతృత్వంలో సాగుతున్న ఈ ప్రాజెక్టు, అత్యాధునిక సాంకేతికతతో దేశీయంగా బంగారు ఉత్పత్తిని పెంచడమే లక్ష్యంగా పెట్టుకుంది.ఈ ప్రాజెక్టుకు సంబంధించి ప్రభుత్వం వేగంగా ఇస్తున్న అనుమతులు , పారదర్శకమైన విధానాలు పెట్టుబడిదారుల్లో నమ్మకాన్ని నింపుతున్నాయి. దశాబ్దాలుగా నత్తనడకన సాగిన ఈ గనుల తవ్వకం అంశంపై, ప్రస్తుత ప్రభుత్వం ప్రత్యేక దృష్టి సారించి మౌలిక సదుపాయాల కల్పన , అనుమతుల ప్రక్రియను వేగవంతం చేసింది. ఇది కేవలం ఒక మైనింగ్ ప్రాజెక్టు మాత్రమే కాకుండా .. జాతీయ ప్రాధాన్యమున్న ప్రాజెక్టుగా గుర్తిస్తున్నారు.జొన్నగిరి గోల్డ్ ప్రాజెక్టు ద్వారా ఏటా సుమారు 750 కిలోల బంగారాన్ని ఉత్పత్తి చేయాలని లక్ష్యంగా పెట్టుకున్నారు. ఈ ప్రాజెక్టు పూర్తిస్థాయిలో అందుబాటులోకి వస్తే, స్థానికంగా వేలాది మందికి ఉపాధి లభించడమే కాకుండా, ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థకు పెద్ద ఎత్తున ఆదాయం సమకూరనుంది. అనుబంధ పరిశ్రమల ఏర్పాటుతో ఈ ప్రాంతం పారిశ్రామిక హబ్‌గా మారే అవకాశం ఉంది. ఈ గోల్డ్ మూమెంట్ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రతిష్టను అంతర్జాతీయ స్థాయిలో పెంచుతోంది. గనుల తవ్వకంలో పర్యావరణ నియమాలను పాటిస్తూనే, పారిశ్రామికాభివృద్ధికి పెద్దపీట వేయడం ద్వారా రాష్ట్రం పెట్టుబడులకు స్వర్గధామంగా మారుతోంది. దేశ అవసరాలకు తగ్గట్టుగా బంగారు దిగుమతులను తగ్గించి, స్వయం సమృద్ధి దిశగా అడుగులు వేయడంలో జొన్నగిరి కీలక పాత్ర పోషించనుందని భావిస్తున్నారు.

# భారంగా మారుతున్న రోజా



తిరుపతి, మార్చి 28,మాజీ మంత్రి ఆర్కే రోజా వంటి వారితో వైసీపీకి లాభం కంటే నష్టమే ఎక్కువగా జరుగుతుంది. ఇటీవల ఆమె చంద్రబాబు సతీమణి భువనేశ్వరి పై చేసిన వ్యాఖ్యలతో పార్టీకి నష్టమేనంటున్నారు. రోజా ఇష్టారాజ్యంగా మాట్లాడుతున్నారన్నారని, ఆమెను అదుపులో పెట్టాల్సిన పార్టీ నాయకత్వం చూసీ చూడనట్లు వ్యవహరిస్తే మరింత డ్యామేజీ కాక తప్పదని హెచ్చరిస్తున్నారు. అనవసర విషయాల్లో వేలుపెట్టడం రోజాకు అలవాటు. సినిమా డైలాగుల్లా రాజకీయనేతలు మాట్లాడితే అవి వికటిస్తాయని అంటున్నారు. పాలు పితకడం వంటి వ్యాఖ్యలతో వైసీపీకి మరింత నష్టం చేకూరిందని అంటున్నారు.వైసీపీకి మాజీ మంత్రి రోజా రోజురోజుకూ భారంగా మారుతున్నారు. నేతల అరెస్ట్ లతో కాస్తో కూస్తో వైసీపీకి సానుభూతి లభిస్తుందని భావిస్తే, రోజా తరచూ చేస్తున్న వ్యాఖ్యలతో అవి కనపడకుండా పోతున్నాయని, రోజా వ్యాఖ్యలను ఎవరూ హర్షించకపోవడమే కాకుండా ప్రజలను పార్టీకి మరింత దూరం చేసే విధంగా ఉందని అంటున్నారు. రోజా లాంటి నేతల నోళ్లను కొన్నాళ్లపాటు అదుపులో పెట్టకపోతే జగన్ కు వచ్చే ఎన్నికల్లోనూ తీరని నష్టం జరుగుతుందన్న విశ్లేషణలు కూడా వెలువడుతున్నాయి. కానీ రోజా విషయంలో జగన్ ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడంతో ఆమె మరింత రెచ్చిపోతున్నారు.ఆర్కే రోజా తొలుత తనను అరెస్ట్ చేస్తారేమోనని భయపడి కొన్నాళ్లు రాజకీయాలకు దూరంగా ఉన్నారు.కానీ తనపై ఎలాంటి కేసులు నమోదు కాకపోవడంతో పాటు కూటమి ప్రభుత్వం కూడా చూసీ చూడనట్లు వదిలేయడం వల్ల రోజా ఇష్టారాజ్యంగా చెలరేగిపోతున్నారని అంటున్నారు. అధికార పార్టీ కొద్దో గొప్పో వస్తున్న వ్యతిరేకతను రోజా లాంటి నేతలు తమ మాటలతో కప్పిపెట్టే ప్రయత్నం చేస్తున్నారన్న అభిప్రాయం వైసీపీ నేతల్లోనూ వ్యక్తమవుతుంది. ఇప్పటికైనా జగన్ రోజాను కట్టడి చేయకపోతే వైసీపీకి రానున్న కాలంలో మరింత ఇబ్బందులు తప్పవంటున్నారు.

# పీఎన్ జీ వాడితే లాభం, ఆదాయం ప్రమోషన్ ప్రారంభించిన ఏపీ సర్కార్

విజయవాడ మార్చి 28, అమెరికా, ఇరాన్ యుద్ధం ప్రభావంతో ముడిచమురుతో పాటు ఎల్పీజీ సిలిండర్ల సరఫరాకు అవాంతరాలు తలెత్తాయి. ఈ పరిస్థితుల్లో ఏపీ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ఎల్పీజీ కనెక్షన్ల నుంచి పీఎన్‌జీ కనెక్షన్లకు మారేలా ప్రజలకు అవగాహన కల్పిస్తున్న చంద్రబాబు ప్రభుత్వం తాజాగా వారికి సబ్సిడీ బెనిఫిట్స్ అందించాలని నిర్ణయం తీసుకుంది. ఖఔఉ కనెక్షన్‌కు మారినప్పటికీ లబ్ధిదారులకు దీపం పథకం వర్తింపజేసి నగదు వారి ఖాతాల్లో రూ.2400 జమచేస్తామని మంత్రి నాదెండ్ల మనోహర్ ప్రకటించారు. పీఎన్‌జీ కనెక్షన్‌కు మారుతున్నందుకు కేంద్రం ఇచ్చే రూ.500 రాయితీ కూడా లభించనుంది. ఆంధ్రప్రదేశ్ వ్యాప్తంగా రానున్న నెల రోజుల్లో లక్షకు పైగా పైప్డ్ నేచురల్ గ్యాస్ కనెక్షన్లు అందించడమే లక్ష్యంగా ప్రభుత్వం పనిచేస్తోందని పౌర సరఫరాల శాఖ మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. వెలగపూడి సచివాలయంలో జరిగిన మీడియాతో ఆయన మాట్లాడుతూ.. విజయవాడ, గుంటూరు, నెల్లూరు, కాకినాడ, విశాఖపట్నం, తిరుపతి వంటి ప్రధాన నగరాల్లో ఎల్పీజీ సిలిండర్ల వినియోగదారులను పీఎన్జీ వైపు మళ్లించేందుకు ప్రభుత్వం ప్రత్యేక చర్యలు తీసుకుంటోందని వివరించారు. ఈ నగరాల్లో 10 లక్షల పీఎన్జీ కనెక్షన్లు ఇవ్వాలని నిర్ణయించినట్లు తెలిపారు. అపార్ట్‌మెంట్లు, పారిశ్రామిక యూనిట్లు ఈ సౌకర్యాన్ని వినియోగిస్తే కేంద్ర ప్రభుత్వ ప్రోత్సాహకాలు కూడా లభిస్తాయని పేర్కొన్నారుప్రముఖ పుణ్యక్షేత్రాలైన తిరుమల తిరుపతి, విజయవాడ కనకదుర్గమ్మ ఆలయం, శ్రీకాళహస్తి, సింహాచలం, అన్నవరం దేవస్థానాలతో పాటు రాష్ట్రవ్యాప్తంగా ఉన్న అన్న క్యాంటీన్లకు కూడా ఖఔఉ కనెక్షన్లు మంజూరు చేయాలని నిర్ణయించినట్లు మంత్రి నాదెండ్ల మనోహర్ తెలిపారు. సీఎం చంద్రబాబు ఆదేశాల మేరకు, దరఖాస్తు చేసుకున్న 24 గంటల్లోనే అపార్ట్‌మెంట్లు, హోటళ్లు, పారిశ్రామిక యూనిట్లకు కనెక్షన్లు ఇచ్చేలా చర్యలు తీసుకుంటున్నామని, అవసరమైతే ఇందుకోసం 'ఆటోమేటిక్ పర్మిషన్ సిస్టమ్'ను తీసుకువస్తామని స్పష్టం చేశారు.గత ప్రభుత్వ హయాంలో జీఎస్టీని 5 శాతం నుండి 25 శాతానికి పెంచడం వల్లే పీఎన్జీపై ప్రజలు ఆసక్తి చూపలేదని మంత్రి నాదెండ్ల మనోహర్ విమర్శించారు. ఇకపై 'దీపం' పథకం కింద ఇచ్చే సబ్సిడీని పీఎన్జీ వినియోగదారులకు కూడా వర్తింపజేస్తామని ప్రకటించారు. ఖఔఉ వినియోగదారులకు నిబంధనల మేరకు 2 నెలలకు ఒకసారి సబ్సిడీ ప్రయోజనం అందే విధంగా మార్పులు చేయనున్నట్లు వెల్లడించారు. ఏడాదికి మూడు ఉచిత సిలిండర్లకు సమానమైన రూ. 2400 నగదును పీఎన్జీ వినియోగదారుల ఖాతాల్లోకి డీబీటీ ద్వారా జమ చేస్తామని తెలిపారు. రాష్ట్రంలో సుమారు 94 లక్షల మంది దీపం పథకం లబ్ధిదారులు ఉన్నారు. సోషల్ మీడియాలో వస్తున్న గ్యాస్ కొరత వార్తలను మంత్రి తీవ్రంగా ఖండించారు. రాష్ట్రంలో ఎక్కడా గ్యాస్ కొరత లేదని, ప్రతిరోజూ సుమారు 2.70 లక్షల నుండి 2.80 లక్షల సిలిండర్లు సరఫరా అవుతున్నాయని మంత్రి నాదెండ్ల మనోహర్ స్పష్టం చేశారు. వదంతుల కారణంగా ప్రజలు అనవసరంగా గ్యాస్ బుక్ చేయడంతో కొంత ఒత్తిడి పెరిగిందని, ప్రస్తుతం పరిస్థితి చక్కబడిందని ఆయన వివరించారు. ఎవరైనా బ్లాక్ మార్కెట్‌కు పాల్పడినా లేదా అధిక ధరలకు విక్రయించినా కఠిన చర్యలు తీసుకుంటామని ఆయన హెచ్చరించారు. ఈ సమావేశంలో పౌర సరఫరాల శాఖ కమిషనర్ సౌరవ్ గౌర్ కూడా పాల్గొన్నారు.

# అరవశ్రీధర్ కు నో టిక్కెట్... సింగిల్ టైమ్ ఎమ్మెల్యేలు

కడప, మార్చి 28, రైల్వే కోడూరు జనసేన ఎమ్మెల్యే అరవ శ్రీధర్ వ్యవహారాన్నిజనసేన నాయకత్వం పక్కన పెట్టేసినట్లే కనపడుతుంది. అది పూర్తిగా వారి వ్యక్తిగత వ్యవహారంగా పరిగణించి ఇక వదిలేయాలని నిర్ణయించుకున్నట్లు కనపడుతుంది. అరవ శ్రీధర్ పై ఆరోపణలు వచ్చినప్పుడు హడావిడిగా కమిటీని నియమించిన జనసేన నాయకత్వం తర్వాత మాత్రం ఆ ఊసే ఎత్తడం లేదు. వివాహేతర సంబంధాల విషయంలో పార్టీకి ఏం సంబంధం ఉంటుందని అంటున్నారు. అందుకే చూసీ చూడనట్లు వదిలేయాలని నిర్ణయించుకుందని అందుతున్న సమాచారం మేరకు తెలుస్తోంది.ఈ వ్యవహారంపై నియమించిన కమిటీ ఇంత వరకూ పవన్ కల్యాణ్ కు నివేదిక అందించిందో లేదో తెలియదు. పవన్ కల్యాణ్ నియమించిన త్రిసభ్య కమిటీ నెలలు గడుస్తున్నా చర్యలు తీసుకోకపోవడంపై బయట నుంచి వచ్చే విమర్శలను పెద్దగా పట్టించుకోవడం లేదు. మరొకవైపు అరవ శ్రీధర్ పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉన్నప్పటికీ, ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొంటున్నారు. ఎమ్మెల్యేగా ప్రభుత్వ కార్యక్రమాల్లో పాల్గొనడంలో ఎటువంటి తప్పులేదని, అయితే తాము పార్టీ కార్యక్రమాలకు మాత్రం దూరంగా ఉంచుతున్నామని జనసేన నేతలు చెబుతున్నారు.అరవ శ్రీధర్ పై రోజుకొక వీడియోను ఆ యువతి విడుదల చేస్తూనే ఉంది. పార్టీకి కొంత ఇబ్బందికరంగా మారినప్పటికీ తాము పార్టీ కార్యక్రమాలకు దూరంగా ఉండాలని నిర్ణయించామని, ప్రభుత్వ కార్యక్రమాలకు ఎమ్మెల్యే హోదాలో హాజరవుతున్నారని జనసేన నేతలు వాదిస్తున్నారు. జరుగుతున్న పరిణామాలను బట్టి చూస్తుంటే అరవ శ్రీధర్ వ్యవహారాన్ని చూసీ చూడనట్లు ముగించడమే మేలన్న అభిప్రాయం పార్టీ నాయకత్వంలో కనపడుతుంది. అయితే ఈసారి మాత్రం ఎన్నికల్లో దూరంగా ఉంచేందుకు పవన్ కల్యాణ్ నిర్ణయించారని, అప్పటి వరకూ ఓపిగ్గా చూడమని రైల్వే కోడూరు జనసేన నేతలు చెబుతున్నారు.

## చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం...
## ఆగి ఉన్న బస్సును ఢీకొట్టిన కారు?
## ఒకే కుటుంబానికి చెందిన ముగ్గురు మృతి..

చిత్తూరు జిల్లాలో ఘోర రోడ్డు ప్రమాదం చోటుచేసుకుంది. బంగారుపాళ్యం మండలం శేషాపురం వద్ద ఆగి ఉన్న ఆర్టీసీ బస్సును వెనుక నుంచి ఓ కారు ఢీకొనడంతో ముగ్గురు మృతి చెందగా, మరొకరు తీవ్రంగా గాయపడ్డారు . వేగానికి కారు బస్సు కిందికి దూసుకెళ్లింది. మృతులంతా ఒకే కుటుంబానికి చెందిన వారు. భర్త శ్రీధర్ రావు, భార్య లక్ష్మి, నాలుగేళ్ల చిన్నారి ఆద్విక ఉన్నారు. వీరు వరంగల్కు చెందినవారిగా గుర్తించారు. బెంగళూరు నుంచి తిరుమల వెళ్తుండగా ఈ ప్రమాదం చోటుచేసుకుంది. కార్ డ్రైవర్కు తీవ్ర గాయాలు కావడంతో అతడిని చికిత్స కోసం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. మృతదేహాలను పోస్టుమార్టం నిమిత్తం చిత్తూరు ప్రభుత్వ ఆసుపత్రికి తరలించిన పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేపట్టారు.

## బస్సు దగ్ధం ఘటన
## మృతదేహాలను బంధువులకు అప్పగింత

మార్కాపురం లోని రాయవరం దగ్గర జరిగిన బస్సు ప్రమాద మృత దేహాల డిఎన్ఏ నెంబర్స్ ప్రకారం మృతదేహాలను అధికారులు కుటుంబ సభ్యులకు అప్పగించారు. జిజిహెచ్ లో ప్రత్యేక వాహనాలు ఏర్పాటు చేసి స్వగ్రామాలకు మృతదేహాల తరలించారు. పోలీస్ బందోబస్తు నడుమ కుటుంబ సభ్యులకు మృతదేహాలను అప్పగించారు. మృతదేహాలను చూసి కుటుంబసభ్యులు తీవ్ర ఆవేదన గురైయారు. తమను ప్రభుత్వం ఆదుకోవాలని విన్నవించుకున్నారు.

# కంట్రోల్ తప్పుతున్న కొలికపూడి

విజయవాడ, మార్చి 28, కొలికపూడి శ్రీనివాసరావు పార్టీ కంట్రోల్ తప్పారు. ఎన్ని సార్లు హెచ్చరించినా ఆయనలో మార్పు రావడం లేదని పార్టీ నాయకత్వం భావిస్తుంది. తిరువూరులో ఎమ్మెల్యే కొలికపూడి శ్రీనివాసరావు, పార్లమెంటు సభ్యుడు కేశినేని చిన్నిల మధ్య వార్ కు ఫుల్ స్టాప్ పడనట్లే కనిపిస్తుంది. తన నియోజకవర్గంలో బెల్ట్ షాపులు నడుపుతున్నారని, మద్యం దుకాణాల యజమానులు సిండికేట్ గా ఏర్పడి లిక్కర్ బాటిల్ పై ఎమ్మార్పీ కంటే ఇరవై నుంచి ముప్ఫయి రూపాయలకు మద్యం దుకాణాల్లో అమ్ముతున్నారని, బెల్ట్ షాపుల్లో క్వార్టర్ బాటిత్ యాభై రూపాయలకు పైగానే విక్రయిస్తున్నారని ట్వీట్ చేయడం మరొకసారి పార్టీలో చర్చనీయాంశంగా మారింది.ఇది ఎంపీ అనుచరులను ఉద్దేశించి చేసిన ట్వీట్ అని ప్రత్యర్థులుకూడా చెబుతున్నారు. ఎక్సైజ్ అధికారులు కూడా తిరువూరు నియోకవర్గంలో మద్యం దుకాణాల యజమానులతో కుమ్మక్కయ్యారని ఆయన ఆరోపించారు.ఒక రకంగా ప్రభుత్వ వైఫల్యాలను కొలికపూడి చేస్తున్న విమర్శలు తెలుగుదేశం పార్టీని ఇరకాటంలోకి పెడుతున్నాయి.అలాగే పార్టీ పరువును మరింతగా బజారున పడనుంది. ఎప్పటికప్పుడు తాను మారానని, తాను హైకమాండ్ చెప్పినట్లే నడుచుకుంటానని చెబుతూనే కొలికపూడి కంట్రోల్ తప్పుతుండటం మరోసారి చర్చనీయాంశమైంది.కొలికపూడి శ్రీనివాసరావు విషయంలో చంద్రబాబు ఎలాంటి నిర్ణయం తీసుకోకపోవడాన్ని కూడా కొందరు నేతలు సోషల్ మీడియా వేదికగా తప్పుపడుతున్నారు. ఎన్నిసార్లు హెచ్చరించినా అప్పటికప్పుడు తగ్గినట్లే కనపడుతూ మళ్లీ చెలరేగి పోతుండటంతో పార్టీ నాయకత్వం కూడా ఏమీ చేయలేకపోతుందన్న వ్యాఖ్యలు వినిపిస్తున్నాయి. కొలికపూడిని ఇలా వదిలేస్తే మిగిలిన నేతలకు భయం లేకుండా పోతుందని కొందరు వ్యాఖ్యానిస్తుండగా, కొలికపూడి శ్రీనివాసరావు చేసిన కామెంట్స్ లో తప్పేముందని మరికొందరు ప్రశ్నిస్తున్నారు. జరుగుతున్న తప్పులను ప్రభుత్వం సరిదిద్దుకుంటే వచ్చే ఎన్నికల్లో విజయం లభిస్తుందని కూడా మరికొందరు సూచిస్తున్నారు. మొత్తం మీద కొలికపూడి వ్యవహారం మరోసారి టీడీపీలో హాట్ టాపిక్ గా మారింది.

# గెలుపు నిర్ణయించేది వారే...

కోల్ కత్తా, మార్చి 28, (న్యూస్ పల్స్) సరిగ్గా నెల రోజుల తర్వాత ఎన్నికలు జరుగనున్నాయి. తృణమూల్ కాంగ్రెస్ నాలుగోసారి విజయం సాధించాలనిచూస్తోంది. బీజేపీ త్రణమూల్‌కు బ్రేక్ వేయాలని చూస్తోంది. బెంగాల్ రాజకీయాలను శాసించే కీలకమైన శక్తి ముస్లిం సమాజం. బెంగాల్ రాజకీయాలను ఏడు దశాబ్దాలుగా శాసిస్తున్నారు.పశ్చిమ బెంగాల్‌లో ముస్లిం జనాభా 1951లో 19.6 శాతం ఉండేవారు. ప్రస్తుతం 33 శాతానికి పెరిగారు. అంటే దాదాపు రెంట్టింపు అయ్యారు. 85 స్థానాల్లో వీరే విజేతలను నిర్ణయిస్తారు, మరో 30?40 సీట్లలో ప్రభావం చూపుతారు. మొత్తం 120 నియోజకవర్గాల్లో వారి ఆధిపత్యం రాజకీయాలను శాసిస్తుంది.ముర్షిదాబాద్‌లో 46 శాతం, మాల్దాలో 51 శాతం, పశ్చిమ దినాజ్‌పూర్‌లో 50 శాతం, వీర్‌భూమిలో 50 శాతం, దక్షిణ 24 పర్గణాల్లో 30 శాతం ముస్లిం ఓటర్లు ఉన్నారు. ఈ ప్రాంతాల్లో 85 స్థానాల్లో ముస్లిం అభ్యర్థులనే పార్టీలు బరిలో దింపుతాయి. వారే గెలుస్తారు. మరో 30 స్థానాల్లో ముస్లింల మద్దతుతో ఇతర మతాల అభ్యర్థులు గెలుస్తారు. ముస్లింలు ఓట్లు వేయకుంటే ఓడిపోతారు.దేశ విభజన తర్వాత కాంగ్రెస్, తర్వాత కమ్యూనిస్టుల వైపు ముస్లిం ఓట్లు మళ్లాయి. భూసంస్కరణలు, పాఠ్యపుస్తకాల మార్పులు, ఓబీసీలో 66 ముస్లిం కులాలు చేర్చడం ద్వారా వారిని బలోపేతం చేశారు. 2011 నుంచి తృణమూల్ వైపు మళ్లారు. ఇటీవల 36 ఉపకులాలను బీసీలో చేర్చి 35 ముస్లింలవి, ఉర్దూ రెండో అధికారిక భాషగా గుర్తింపు, ఇమామ్‌లకు వేతనాలు ప్రకటించింది. 2006లో కమ్యూనిస్టులు 102, 2021లో టీఓఇ 95 సీట్లు ఈ ఓట్లతోనే గెలిచాయి.ఎంఐఎం, ఐఎస్ఎఫ్ (ఇమామ్ అబ్బాస్), ఆల్ జనతా ఉనయన్ (మాజీ ఎంపీ ప్రారంభం) పార్టీలు ఈసారి అభ్యర్థులను పోటీలో దించాయి. ముస్లిం బలంగా ఉన్న ప్రాంతాల్లో వీటి ప్రభావం టీఎంసీ సీట్లను 20 వరకు తగ్గించే అవకాశం ఉంది.ఈసారి ఎన్నికల్లో టీఎంసీకి బీజేపీ బ్రేక్ చేయాలని చూస్తోంది, ముస్లిం ఓట్ల చీలిక ఇందుకు దోహదపడే అవకాశం ఉంది. 20 మంది ముస్లింలు గెలిస్తే ఫలితాలు మారతాయి. ముస్లిం పార్టీల పోటీ ఓటు బ్యాంకును విభజించి, బెంగాల్ రాజకీయాల్లో కొత్త అధ్యాయం రాస్తాయి.

# యుద్ధం... పర్యాటకానికి ఊతం

హైదరాబాద్, మార్చి 28 భారత్ అత్యంత సుందరమైన దేశం. మన దేశంలో చారిత్రక, పర్యాటక ప్రదేశాలు చాలా ఉన్నాయి. ఏటా లక్షల మంది మన దేశానికి పర్యాటకులుగా వస్తున్నారు. మన దేశీయులు కూడా ఏటా సెలవుల్లో పర్యాక, పుణ్యక్షేత్రాల దర్శనానికి వెళ్తుంటారు. మన దేశం నుంచి కూడా విదేశాలకు వెళ్తుంటారు. అయితే తాజగా పశ్చిమాసియా యుద్ధ భయాలు గల్ఫ్ దేశాల సందర్శనలకు బ్రేక్ పడింది. 40?50 శాతం పర్యాటకులు తగ్గారు. భద్రతా ఆందోళనలతో విమాన టికెట్లు, హోటళ్ల రద్దులు పెరిగాయి. దీని ప్రభావంతో భారతీయుల వేసవి ప్రణాళికలు మారుతున్నాయహిమాచల్, ఉత్తరాఖండ్, లద్దాఖ్ ప్రాంతాల్లో బుకింగులు 30 శాతం పుంజుకున్నాయి. రిషికేశ్, షిల్లాంగ్, మనాలీలో చల్లని వాతావరణం వేసవి సెలవులకు ఆకర్షణగా మారాయి. 65% పర్యాటకులు దేశీయ ప్రదేశాలను ఎంచుకుంటున్నారు.దేశంలో 23 శాతం మంది ఆధ్యాత్మిక కేంద్రాల వైపు మొగ్గ చూపుతున్నారు. హరిద్వార్, బద్రీనాథ్, కైలాస్ మానసరోవర్ మార్గాలు జనాదరణ పొందుతున్నాయి. ఈ మార్పు గ్రామీణ ఆర్థిక వ్యవస్థలకు పునరుజ్జీవనం తీసుకొస్తోంది.ఇక విదేశాలకు వెళ్లాలనుకునేవారు గల్ఫ్ దేశాలకు ప్రత్యామ్నాయంగా వియత్నాం, నేపాల్, శ్రీలంక, థాయ్‌లాండ్, ఇండోనేసియా వెళ్లేందుకు ప్లాన్ చేసుకుంటున్నారు. దీంతో ఆయా దేశాలకు టూర్ డిమాండ్ 25 శాతం పెరిగింది. ట్రావెల్ ఏజెన్సీలు ఈ దేశాల్లో ప్యాకేజీలను తగ్గించి, భారతీయులను ఆకర్షిస్తున్నాయి.స్వదేశ పర్యటన పెరుగుదల హోటళ్లు, రవాణా, స్థానిక వ్యాపారాలకు రూ.15 వేల కోట్ల ఆదాయం వస్తుంది. గల్ఫ్ రద్దులు దేశీయ టూరిజానికి బూస్ట్ ఇచ్చింది. టోల్ ఫీజు పెరుగుదల, మొహర్ ప్రమాదాలు సవాళ్లుగా మిగిలాయి. దీర్ఘకాలంలో ఇది టూరిజం వైవిధ్యీకరణకు దారి తీస్తుంది.

# జనగణనకు అంతా సిద్ధం

హైదరాబాద్, మార్చి 28, దేశవ్యాప్తంగా త్వరలో ప్రారంభం కానున్న జనగణన 2027 ప్రక్రియపై కేంద్ర ప్రభుత్వం అత్యంత కీలకమైన మార్గదర్శకాలను విడుదల చేసింది. ఈ భారీ ప్రక్రియలో పాల్గొనే అధికారులు, ఎన్యూమరేటర్లు ప్రజలతో ప్రవర్తించే తీరుపై రిజిస్ట్రార్ జనరల్ ఆఫ్ ఇండియా (ఆర్జీఐ) కఠినమైన నిబంధనలను విధించింది. ముఖ్యంగా ప్రజలను వ్యక్తిగతంగా ఇబ్బంది పెట్టేలా లేదా అభ్యంతరకరమైన ప్రశ్నలు వేసే అధికారులపై కఠిన చర్యలు తీసుకోవాలని నిర్ణయించిందజనగణన సమయంలో ఉద్దేశపూర్వకంగా ప్రజలను అసంబద్ధమైన, ఇబ్బందికరమైన లేదా అభ్యంతరకరమైన ప్రశ్నలు అడిగే అధికారులకు జైలు శిక్ష తప్పదని రిజిస్ట్రార్ జనరల్ అండ్ సెన్సస్ కమిషనర్ మృత్యుంజయ కుమార్ నారాయణ్ హెచ్చరించారు. ఈ మేరకు అన్ని రాష్ట్ర ప్రభుత్వాలకు ఆయన స్పష్టమైన ఉత్తర్వులు జారీ చేశారు. జనగణన చట్టం ప్రకారం.. విధుల్లో ఉండి ప్రజలను వేధించేలా ప్రవర్తించే అధికారులకు రూ.1,000 జరిమానాతో పాటు మూడేళ్ల వరకు జైలు శిక్ష విధించే అవకాశం ఉందని ఆయన గుర్తు చేశారు. నేరం తీవ్రతను బట్టి జరిమానా, శిక్ష, కొన్ని కేసుల్లో రెండూ విధించే అవకాశం ఉందని తెలిపారు.సాధారణంగా జనగణన సమయంలో అధికారులు అడిగే కొన్ని ప్రశ్నలు ప్రజలను అసౌకర్యానికి గురి చేస్తాయనే ఫిర్యాదులు గతంలో వినిపించాయి. ఈ నేపథ్యంలోనే జనగణన ప్రక్రియ పారదర్శకంగా, హుందాగా సాగాలని కేంద్రం భావిస్తోంది. అధికారులు కేవలం నిర్దేశించిన ఫారమ్‌లలో ఉన్న ప్రశ్నలను మాత్రమే అడగాలని, వ్యక్తిగత విమర్శలు లేదా అనవసరమైన ఆరా తీయడం వంటివి చేయకూడదని ఆదేశాలు జారీ చేసింది.జనగణన ద్వారా సేకరించిన సమాచారం అత్యంత వ్యక్తిగతమైనదని, దీనిని కాపాడాల్సిన బాధ్యత అధికారులపైనే ఉందని కేంద్రం స్పష్టం చేసింది. కేంద్ర లేదా రాష్ట్ర ప్రభుత్వాల ముందస్తు అనుమతి లేకుండా.. సేకరించిన సమాచారాన్ని బయటి వ్యక్తులకు లేదా సంస్థలకు బహిర్గతం చేయడం తీవ్రమైన నేరంగా పరిగణించబడుతుందని పేర్కొంది. సమాచార గోప్యతను ఉల్లంఘించే అధికారులపై చట్టపరంగా కఠిన చర్యలు తీసుకుంటామని ఆర్జీఐ తన ఉత్తర్వుల్లో పేర్కొన్నారు.మరోవైపు తొలిసారిగా జనగణనలో కుల గణనను కూడా చేర్చనున్న సర్కారు.. వీటి నిర్వహణ కోసం రూ. 11,718 కోట్ల బడ్జెట్‌ను ఆమోదించింది. స్వాతంత్ర్యం తర్వాత జరగనున్న 16వ జనాభా గణన పూర్తిగా డిజిటల్ పద్ధతిలో జరగనుండగా.. పౌరులకు స్వీయ గణన ఎంపికను కూడా అందిస్తోంది.

# అనుమతి లేకుండా హోర్ముజ్ జలసంధిని దాటిన ఆయిల్ ట్యాంకర్పై ఇరాన్ దాడి

న్యూఢిల్లీ మధ్యప్రాచ్యంలో ఉద్రిక్త పరిస్థితులు మరింత తీవ్రమవుతున్నాయి. తమ వద్ద ముందస్తు అనుమతి తీసుకోకుండా హోర్ముజ్ జలసంధి మార్గాన్ని వినియోగించవద్దని హెచ్చరించిన ఇరాన్, తాజాగా ఒక భారీ ఆయిల్ ట్యాంకర్పై దాడి చేసినట్లు వార్తలు వెలువడుతున్నాయి. అనుమతి లేకుండా ప్రయాణిస్తున్న ఆ నౌకను ఇరాన్ బలగాలు లక్ష్యంగా చేసుకుని పేల్చివేసినట్లు అంతర్జాతీయ మీడియా కథనాలు పేర్కొంటున్నాయి.ఈ ఘటనలో ఆయిల్ ట్యాంకర్ మంటల్లో చిక్కుకుని కాలిపోతున్న దృశ్యాలు సోషల్ మీడియాలో వైరల్ అవుతున్నాయి. ప్రపంచవ్యాప్తంగా ముడి చమురు రవాణాకు అత్యంత కీలకమైన హోర్ముజ్ జలసంధి మార్గం గుండా రోజూ వందలాది నౌకలు ప్రయాణిస్తుంటాయి. ఈ మార్గం ద్వారా ఆసియా, యూరప్ దేశాలకు చమురు సరఫరా జరుగుతుంది.

# కారు వరుస కష్టాలెన్నో...

హైదరాబాద్, మార్చి 28, తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీ రానున్న ఎన్నికల్లో ఎన్నో సవాళ్లను ఎదుర్కొనాల్సి ఉంటుంది. కేవలం ప్రత్యర్థులతో మాత్రమే కాదు.. ఇంటి పార్టీ నుంచి కూడా కారు పార్టీకి కొంత ఇబ్బందికరమైన పరిస్థితులు ఏర్పడనున్నాయి. అలాగే కాంగ్రెస్ కూడా బలంగా కనిపిస్తుంది. రెండో సారి కూడా తమదే అధికారమన్న ధీమాతో ఆ పార్టీ నాయకత్వం ఉంది. బీజేపీని తక్కువగా అంచనా వేయడానికి వీలులేదు. ప్రతి రాష్ట్రంలో వరసగా అధికారాన్ని చేజిక్కించుకుంటూ వస్తున్నకమలం పార్టీ ఈసారి కారు పార్టీకి గట్టి ఛాలెంజ్ ను ఎదుర్కొనాల్సి ఉంటుంది.ఇక కల్వకుంట్ల కుటుంబం నుంచి కవిత బయటకు వచ్చేశారు. వచ్చే నెల 25వ తేదీన కొత్త పార్టీని ప్రకటించనున్నట్లు కవిత తెలిపారు. దీంతో ఆమె కాంగ్రెస్ తో పాటు బీఆర్ఎస్, బీజేపీలనుకూడా లక్ష్యంగా చేసుకుంటుంది.

కాంగ్రెస్, బీఆర్ఎస్ రెండు ఇప్పటికే అధికారంలో ఉండటంతో ఆ రెండు పార్టీలపై విమర్శలను ఒకవైపు చేస్తూనే, తాను తెలిసిన, తాను ఎరిగిన బీఆర్ఎస్ పాలనలో అవినీతిని కవిత ఎన్నికల వేళ బయటపెట్టే అవకాశాలున్నాయి. మిగిలిన పార్టీల విమర్శల కంటే కవిత చేసే విమర్శలు వచ్చే ఎన్నికల్లో బీఆర్ఎస్ ను రాజకీయంగా ఇబ్బంది పెట్టనున్నాయి.పక్కన పెడితే మాజీ ముఖ్యమంత్రి, బీఆర్ఎస్ అధినేత కేసీఆర్ జనంలోకి ఇప్పటి వరకూ రాలేదు. ప్రజా సమస్యలపై పెద్దగా స్పందించింది లేదు.

ఆయన ఫామ్ హౌస్ దాటి బయటకు రావడం లేదు. గతంలో మాదిరిగా తెలంగాణ రాష్ట్రాన్ని తెచ్చిన వ్యక్తిగా ఉన్న ఇమేజ్ వచ్చే ఎన్నికలకు ఉండదనేది విశ్లేషకుల అంచనా. ఈ సారి ఎన్నికల్లో అనేక కారణాలు ఓటర్లపై ప్రభావం చూపుతాయి. సంక్షేమ పథకాలు ఎప్పుడూ మొదటి స్థానంలోనే నిలిచినా, అభివృద్ధితో పాటు అధికార పార్టీపై సహజంగా వెలువడే వ్యతిరేకతను సొమ్ము చేసుకోవాలంటే ఖచ్చితంగా కేసీఆర్ యాక్టివ్ కావాల్సిందేనన్నది రాజకీయ విశ్లేషకుల మాట. మరి కేసీఆర్ ఎన్నికల సమయానికి జనం ముందుకు వస్తే అది పెద్దగా సత్ఫలితాలనివ్వకపోవచ్చు.

## జీజీహెచ్ లో ఖైదీ పరారీ

గుంటూరు జీజీహెచ్ (ఉఉఊ)లో రిమాండ్ ఖైదీ పరారీ అయిన ఘటన కలకలం రేపింది.చేబ్రోలు ప్రాంతంలో నమోదైన హత్య కేసులో నిందితుడు నాగుల్ మీరా జైలులో రిమాండ్ ఖైదీగా ఉన్నాడు. అతడిని వైద్య పరీక్షల కోసం గుంటూరు ప్రభుత్వ సాధారణ ఆసుపత్రి (ఉఉఊ) కు జైలు పోలీసులు తీసుకువచ్చారు. ఈ సమయంలో పోలీసుల కళ్లుచెదరగొట్టి ఖైదీ అక్కడి నుంచి పారిపోయాడు. ఆసుపత్రి పరిసరాల్లో వెతికినా అతను కనిపించలేదు. దీంతో గుంటూరు కొత్తపేట పోలీస్ స్టేషన్లో కేసు నమోదు చేసి, సీసీటీవీ ఫుటేజీ ఆధారంగా పోలీసులు గాలింపు చేపట్టారు.

# కారులో మంటలు.. క్షణాల్లో వాహనం దగ్ధం

హైదరాబాద్ హైదరాబాద్లోని పెద్దగోల్కొండ సమీపంలోని ఔటర్ రింగ్ రోడ్డుపై కదులుతున్న కారులో అకస్మాత్తుగా మంటలు చెలరేగాయి. కారులో మంటలను గుర్తించిన డ్రైవర్ వెంటనే వాహనాన్ని రోడ్డుపక్కన ఆపి దిగిపోయాడు. అయితే క్షణాల్లోనే మంటలు వ్యాపించడంతో వోల్క్స్వ్యాగన్ కారు పూర్తిగా దగ్ధమైంది. ఈ ఘటనతో అక్కడి ప్రాంతంలో కొంతసేపు ఆందోళన నెలకొంది. అదృష్టవశాత్తూ ఎలాంటి ప్రాణనష్టం జరగలేదు.



## మద్యం మత్తులో గొంతు కోసుకున్న యువకుడిని కాపాడిన 108 సిబ్బంది



అసిఫాబాద్ తాగిన మైకంలో ఆత్మహత్యాయత్నానికి పాల్పడి గొంతు కోసుకున్న దుర్గం వెంకటేష్ అనే యువకుడిని 108 అంబులెన్స్ సిబ్బంది చాకచక్యంగా కాపాడారు. వాంకిడి మండలంలోని ఇందాని గ్రామానికి చెందిన వెంకటేష్ తీవ్ర రక్తస్రావంతో బాధపడుతుండగా, ఘటనాస్థలానికి చేరుకున్న ఈఎంటి ప్రవీణ్ యాదవ్, పైలట్ సాయి వెంటనే రక్తస్రావాన్ని ఆపి, ప్రాథమిక చికిత్స అందించి ఆసిఫాబాద్ ప్రభుత్వ ఆసుపత్రికి తరలించారు. 108 సిబ్బంది సమయస్ఫూర్తితో యువకుడి ప్రాణాలు దక్కాయి.

# చీలిన ఓట్లు,ఎవరికి తూట్లు

హైదరాబాద్, మార్చి 28,తెలంగాణ రాజకీయాల్లో ఇప్పుడు ఒక పెను సంచలనం ముంచుకొస్తోంది. కల్వకుంట్ల కవిత తన సొంత రాజకీయ అస్తిత్వం కోసం తెలంగాణ ప్రజా జాగృతి పేరిట కొత్త పార్టీని ప్రకటిస్తున్నారు. ఈ పరిణామం కేవలం ఒక కొత్త పార్టీ ఆవిర్భావం మాత్రమే కాదు, బీఆర్ఎస్ పార్టీ పునాదులను కదిలించే ఒక వ్యూహాత్మక చీలికగా చెప్పుకోవచ్చు. తెలంగాణలో బీఆర్ఎస్ పార్టీకి ఉన్న అత్యంత బలమైన ఓటు బ్యాంకులో చీలిక తేవడమే కవిత ప్రధాన వ్యూహంగా కనిపిస్తోంది. ఒక కొత్త పార్టీగా కవిత కేవలం 4 నుండి 5 శాతం ఓట్లను చీల్చగలిగినా, అది బీఆర్ఎస్ ఉనికికే ప్రమాదకరంగా మారనుంది. ఇప్పటికే అసెంబ్లీ, పార్లమెంట్ ఎన్నికల్లో దెబ్బతిన్న బీఆర్ఎస్, ఇప్పుడు కవిత రూపంలో ఎదురవుతున్న ఈ ఇంటి పోరు ను తట్టుకోవడం కష్టతరమే. ముఖ్యంగా తెలంగాణ సెంటిమెంట్, సాంస్కృతిక అంశాలపై పట్టున్న కవిత, బీఆర్ఎస్ కోర్ ఓటర్లను తనవైపు తిప్పుకుంటే ఆ పార్టీ కోలుకోవడం అసాధ్యం కావచ్చు.బీఆర్ఎస్ పార్టీలో ప్రస్తుతం కేటీఆర్ ఆధిపత్యం పెరిగిందని, సీనియర్లకు ప్రాధాన్యత తగ్గటంపై లోలోపల తీవ్ర అసంతృప్తి నెలకొంది. కేసీఆర్ మౌనం, హరీష్ రావు ఇరకాటం వంటి పరిస్థితులతో .. పార్టీలో గుర్తింపు లేని ద్వితీయ శ్రేణి నాయకులు, టిక్కెట్లు దక్కని ఆశావాహులు ఇప్పుడు కవిత వైపు చూస్తున్నారు. కవిత పార్టీ ప్రకటన వెలువడగానే, బీఆర్ఎస్ నుండి భారీగా వలసలు ఉంటాయని ప్రచారం జరుగుతోంది. అవకాశాలు రాని నేతలకు కవిత ఒక ప్రత్యామ్నాయ వేదికగా మారడం బీఆర్ఎస్ క్యాడర్‌ను నిలువునా చీల్చనుంది.కేటీఆర్, హరీష్ రావుల తీరుపై గుర్రుగా ఉన్న కవిత, తనపై జరిగిన రాజకీయ కుట్రలకు ప్రతీకారంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది. పార్టీ వర్కింగ్ ప్రెసిడెంట్‌గా కేటీఆర్ కవితతో సర్దుకుపోయే ప్రసక్తే లేదని సంకేతాలిస్తుంటే, అటు తండ్రిగా కేసీఆర్ వారించలేక, ఇటు పార్టీని కాపాడుకోలేక మౌనం వహిస్తున్నారు. ఈ అంతర్గత కలహాలు బీఆర్ఎస్ బలహీనపడటానికి ప్రధాన కారణం కానున్నాయి. కవిత పార్టీ పెట్టడం వెనుక ఉన్న బలమైన ఉద్దేశ్యం అధికారం కంటే కూడా, తనను దూరం పెట్టిన బీఆర్ఎస్ నేతలకు ఒక గట్టి పాఠం చెప్పడమేనని అర్థమవుతోంది.కవిత చేయబోయే అధికారిక ప్రకటనతో తెలంగాణలో సరికొత్త సమీకరణాలు మొదలవుతాయి.

## గాలివాన బీభత్సం.. అగ్ని ప్రమాదం

ఆదిలాబాద్ జిల్లా కేంద్రంలో శుక్రవారం రాత్రి వీచిన బలమైన గాలుల కారణంగా, టీచర్స్ కాలనీలోని హనుమాన్ మందిరంలో రామనవమి సందర్భంగా ఏర్పాటు చేసిన అన్నదాన కార్యక్రమం వద్ద అగ్నిప్రమాదం సంభవించింది. సాయంత్రం సమయంలో గాలి దుమారం తీవ్రమవడంతో, అన్నదాన కార్యక్రమం కోసం ఏర్పాటు చేసిన పొయ్యిలోని నిప్పురవ్వలు ఎగిసిపడి, అక్కడ ఉన్న టెంటు పూర్తిగా అగ్నికి ఆహుతైంది. సమాచారం అందిన వెంటనే అగ్నిమాపక శాఖ సిబ్బంది సంఘటనా స్థలానికి చేరుకుని మంటలను అదుపులోకి తెచ్చారు. ఈ ఘటనలో ఎవరికీ ఎలాంటి గాయాలు కాలేదని తెలిసింది.

## ఆ సింగిల్ రోడ్డు లో పొంచివున్న ప్రమాదాలు

ఏలూరు జిల్లా చింతలపూడి నియోజకవర్గ పరిధిలో జీలకర్రగూడెం మొక్కజొన్న ఫ్యాక్టరీ నిర్లక్ష్యం కారణంగా మొక్కజొన్న లోడుతో వచ్చిన లారీలకు ఎటువంటి పార్కింగ్ సదుపాయం కల్పించకుండా నిర్లక్ష్యంగా లారీలను జీలకర్రగూడెంనుండి కామవరపుకోట రహదారి వెంబడి వందల కొద్ది లారీలను నిలుపుదల చేస్తున్నారు. అటుగా వస్తున్న వాహనదారులకు అసౌకర్యాన్ని కలుగుతోంది. సింగిల్ లైన్ రోడ్ కావడంతో ఎదురుగా వస్తున్న వాహనాలను ఒక పక్కకు వెళ్లే అవకాశం లేకుండా వరుసగా లారీలు ఉండడం వలన ట్రాఫిక్ జామ్ ఏర్పడుతుంది అంతేకాకుండా రాత్రి వేళల్లో ప్రమాదాలు చోటు చేసుకునే అవకాశం ఉంది. కనీసం అధికారులు కన్నత్తైన చూడటం లేదు ఇకనైనా అధికారులు చర్యలు తీసుకొని వాహనదారులకు ఇబ్బంది కలగకుండా చూడాలని వాహనదారులు కోరుతున్నారు.

## కాలేజీల వద్ద గంజాయి విక్రయించే ఇద్దరు అరెస్ట్

తిరుపతిలో కాలేజీలు వద్ద గంజాయి విక్రయించే ఇద్దరిని అరెస్ట్ చేశారు పోలీసులు. యువతను ప్రధానంగా టార్గెట్ చేసుకుని కాలేజీల పరిసర ప్రాంతాల్లో గంజాయిని విక్రయిస్తున్న సాయి ప్రసాద్, గౌరీ శంకర్ అనే ఇద్దరిని ఆవిరాల క్రాస్ వద్దనున్న ఎంకే నాయుడు కాలనీలో అదుపులోకి తీసుకున్నారు. వీరి వద్ద నుంచి 1.8 కిలోల గంజాయిని స్వాధీనం చేసుకున్నారు. ఒడిస్సా నుంచి కిలోలుగా తెచ్చి ఇక్కడ 10 గ్రాములు 500 చొప్పున వికరిస్తున్నారు. ప్రధానంగా యూత్ ను టార్గెట్ చేసుకుని గంజాయి విక్రయిస్తున్న వీరిని ప్రత్యేకంగా ఉంచి అరెస్టు చేసినట్లు పోలీసులు తెలిపారు.

# టెన్త్ ఎగ్జామ్స్ యధావిధిగా ఉంటాయి క్లారిటీ ఇచ్చిన విద్యా కమిషన్

హైదరాబాద్, మార్చి 28, తెలంగాణలో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ జరుగుతున్న సమయంలో వచ్చే ఏడాది నుంచి వీటిని రద్దు చేస్తారని సోషల్ మీడియాలో ప్రచారం జరిగింది. తెలంగాణలో సెకండరీ స్కూల్ సర్టిఫికేట్ పరీక్షలను రద్దు చేస్తున్నారనే వదంతులపై తెలంగాణ విద్యా కమిషన్ క్లారిటీ ఇచ్చింది. ప్రభుత్వ పరిశీలనలో అటువంటి ప్రతిపాదనేదీ లేదని ుఇఅ సభ్యుడు ప్రొఫెసర్ విశ్వేశ్వర్ రావు పేర్కొన్నారు. తెలంగాణ విద్యా విధానం 2026 విధాన పత్రాన్ని విడుదల చేసిన తర్వాత తెలంగాణలో ూూఅ పరీక్షల రద్దుపై పుకార్లు మొదలయ్యాయి. ఆ డాక్యుమెంట్‌లో ఎస్ఎస్‌సి బోర్డును ఇంటర్మీడియట్ బోర్డుతో విలీనం చేయడం వంటి సంస్కరణలను సూచించారు. పదో తరగతి బోర్డు పరీక్షలను రద్దు చేయాలని ఎక్కడా సూచించలేదు. అయితే, కొన్ని ప్రైవేట్ స్కూల్స్ 11, 12 తరగతులను స్కూల్లో మొదలుపెట్టాయి. దాంతో టెన్త్ బోర్డ్ ఎగ్జామ్స్ రద్దు అని వదంతులు త్వరగా వ్యాపించాయి.తెలంగాణ రాష్ట్రంలో మార్చి 14న ప్రారంభమైన పదో తరగతి బోర్డు పరీక్షలు ఏప్రిల్ 16 వరకు జరగనున్నాయి. ఈ పరీక్షలను ప్రభుత్వం 6 పేపర్ల విధానంలో నిర్వహిస్తోంది. ప్రతి రోజూ ఉదయం 9:30 గంటల నుండి మధ్యాహ్నం 12:30 గంటల వరకు (3 గంటల పాటు) పరీక్షలు జరుగుతాయి. రాష్ట్రవ్యాప్తంగా ఏర్పాటు చేసిన 2,676 ఎగ్జామ్ సెంటర్లలో సుమారు 5,28,239 మంది విద్యార్థులు ఈ పరీక్షలకు హాజరుకానున్నారు. నిబంధనల విషయానికి వస్తే, విద్యార్థులకు కేవలం 5 నిమిషాల ఆలస్య అనుమతి మాత్రమే ఉంటుంది. పరీక్షలు ముగిసిన అనంతరం, ఫలితాలను ఏప్రిల్ చివరి వారం లేదా మే 2026లో విడుదల చేసే అవకాశం ఉంది.తెలంగాణ విద్యావ్యవస్థలో సమూల మార్పులు తీసుకురావాల్సిన అవసరం ఉందని సీఎం రేవంత్ రెడ్డి ఇటీవల స్పష్టం చేశారు. రాష్ట్ర విద్యా రంగాన్ని అంతర్జాతీయ ప్రమాణాలకు అనుగుణంగా తీర్చిదిద్దడమే ప్రభుత్వ ప్రధాన లక్ష్యమని ఆయన ప్రకటించారు.జాతీయ విద్యా విధానానికి అనుగుణంగా రాష్ట్రంలో ప్లస్ టూ (+2) విద్యా విధానాన్ని మరింత పటిష్టం చేయాలని ప్రభుత్వం యోచిస్తోంది. విద్యా సంస్కరణలపై నియమించిన కమిటీ ప్రస్తుతం అధ్యయనం చేస్తోందని, వారు సమర్పించేది ప్రాథమిక నివేదిక మాత్రమేనని, అది తుది నిర్ణయం కాదని సీఎం రేవంత్ రెడ్డి వివరించారు.ప్రస్తుతం పదో తరగతి బోర్డు పరీక్షల రద్దుపై ప్రభుత్వం ఎటువంటి అధికారిక ఉత్తర్వులు (ఉూ) జారీ చేయలేదు. విద్యాశాఖ కమిషన్ ఇచ్చే సిఫార్సులను క్షుణ్ణంగా పరిశీలించిన తర్వాతే ప్రభుత్వం తుది నిర్ణయం తీసుకుంటుంది. తెలంగాణలో టెన్త్ పరీక్షల రద్దుపై వస్తున్న పుకార్లను నమ్మవద్దని, విద్యార్థులు తమ ప్రిపరేషన్‌ను యథావిధిగా కొనసాగించాలని సూచించారు.

# వార్ ఎఫెక్ట్
# పీఎన్జీకి పెరుగుతున్న డిమాండ్

హైదరాబాద్, మార్చి 28, ఇరాన్ ముద్ధం మొదలై మూడూ వారాలు దాటిపోయింది. మనంసిలెండర్ గ్యాస్ సిలిండర్లు బుక్ చేసుకుని వాటి కోసం ఎదురు చూస్తూ.. రెండు వారాలు దాటిపోతోంది. అయినా కొన్ని చోట్ల సిలిండర్లు డెలివరీ అవ్వలేదు. యుద్ధం పుణ్యమా అని ముందు ముందు పరిస్థితి ఎలా ఉండబోతోందో కూడా తెలీడం లేదు. ప్రభుత్వం కూడా నెమ్మదిగా అసలు విషయాన్ని చెబుతోంది. రాబోయే రోజుల్లో సిలెండర్ సరఫరాకు ఇబ్బంది అవుతుందని ప్రజలు ప్రత్యామ్నాయాల వైపు వెళ్లాలంటోంది.. అందులో భాగంగా పైపుల ద్వారా సరఫరా చేసే సహజవాయివు ఉపయోగించాలని సూచిస్తోంది. ఇంతకీ హైదరాబాద్‌లో పైప్ నేచురల్డ్ గ్యాస్ కనెక్షన్ ఎలా పొందాలి... ఈ తరుణంలో సగటు మధ్యతరగతి యజమానికి వచ్చే ప్రధాన సందేహం ఒక్కటే.. "అసలు ఈ పైప్ గ్యాస్ కనెక్షన్ తీసుకోవడం వల్ల మనకేమైనా పైసా ఆదా అవుతుందా? లేక ఉన్న సిలిండరే బెటరా?" భాగ్యనగరంలో ఇప్పుడు అక్కడక్కడా రోడ్ల పక్కన పసుపు రంగు పైపులు కనిపిస్తున్నాయి. ఇళ్ల ముందర మీటర్లు బిగిస్తున్నారు. అవును.. నగరంలో పైప్డ్ నేచురల్ గ్యాస్ నెమ్మదిగా విస్తరిస్తోంది. హైదారబాద్‌లో పీఎన్జీ కనెక్షన్లు పొందాలంటే ... ఉన్న ఒకే ఒక్క ఆప్షన్ భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్. ఇది గెయిల్ హెచ్‌పీసీఎల్ సంయుక్త సంస్థ.పైప్డ్ గ్యాస్ కనెక్షన్ పొందడానికి ముందు మనం చూసుకోవాలసింది. ఆ ప్రాంతంలో సహజవాయి పైప్‌లైన్లు ఉన్నాయా? లేదా..? అని.. మీ ప్రాంతంలో పైపులైన్ ఉన్నట్లైతే భాగ్యనగర్ గ్యాస్ లిమిటెడ్‌లో అప్లై చేయాలి. కనెక్షన్ మొత్తానికి సరిపడా డిపాజిట్ చెల్లిస్తే..ఇన్‌స్టేషన్ పూర్తయ్యాక.. గ్యాస్ కనెక్షన్ యాక్టివ్ అవుతుంది. మీరు అపార్ట్‌మెంట్‌లో నివసించేట్లైతే.. దానికి ఆ అపార్ట్‌మెంట్ అసోసియేషన్ పర్మిషన్ కావాలి.

అవసరమైన డాక్యుమెంట్లు:

ఆధార్ / ఐడీ ప్రూఫ్

అడ్రస్ ప్రూఫ్

ఇల్లు మీద హక్కు పత్రం లేదా అద్దెదారైతే ఓనర్ ఔూఅ

సాధారణంగా ఖఔఉ కనెక్షన్ కోసం:

మొత్తం ఖర్చు: ?6,000 ? ?7,000 మధ్య ఉంటుంది.

సెక్యూరిటీ డిపాజిట్: ?5,000 ? ?6,000 (రిఫండబుల్)

వినియోగ డిపాజిట్: ?1,000 (రిఫండబుల్)

ఇతర చార్జీలు: ఊూ/రిజిస్ట్రేషన్

కొన్ని సందర్భాల్లో ఇంటి లోపల పైప్‌లైన్ వేసే పని ఉంటే అదనంగా ?5,000 ? ?10,000 వరకు ఖర్చు కావచ్చు.

అయితే, ఇప్పటికీ సిటీలో ఒఖఉ సిలిండర్లే ఎక్కువ ఉన్నాయి. మొత్తం గ్యాస్ కనెక్షన్‌లలో ఖఔఉ ఉన్నవి కేవలం 9-10శాతం మాత్రమే. నగరంలో 33లక్షల ఒఖఉ సిలిండర్లు ఉంటే.. ఖఔఉ కనెక్షన్లు సంఖ్య ఓ 3లక్షల వరకూ ఉంది. అయితే ఇప్పుడే నెమ్మదిగా ఇది విస్తరిస్తోంది.

| కనెక్షన్ రకం | కనెక్షన్ల సంఖ్య (సుమారు) | మార్కెట్ వాటా (%) |
| --- | --- | --- |
| (సిలిండర్) | 33,00,000+ | 90% |
| (పైప్డ్ గ్యాస్) | 3,16,000+ | 10% |
| మొత్తం | ది36,16,000 | 100% |

సిలెండర్ వర్సెస్ పీఎన్జీ రెండింట్లో ఏది బెస్ట్..? ప్రస్తుతం ఉన్న యుద్ధ పరిస్థితుల కారణంగా దిగుమతులు కష్టమై.. ప్రభుత్వం అందరికీ వేగంగా సిలిండర్లు ఇవ్వలేకపోతోంది. ప్రస్తుతం ఉన్న నిల్వలు అయిపోతే.. ముందు ముందు పరిస్థితి తీవ్రం కావొచ్చు. అందుకే ప్రభుత్వం ఖఔఉ కనెక్షన్లు ప్రోత్సహిస్తోంది. ఎల్పీజీతో పోల్చితే దానిపై ఒత్తిడి తక్కువ. ప్రభుత్వం సరఫరా కష్టాలను తప్పించుకోవడానికి జనాలను ఖఔఉ తీసుకోమని చెబుతోంది. మరి అది తీసుకోవడం వల్ల ఏంటి లాభం. అది ఏమైనా ఒఖఉ కన్నా తక్కువకు వస్తుందా.. ఓ మధ్యతరగతి కుటుంబానికి ఇది భారమా..? బెస్ట్ చాయిసా.. అంటే అందుకు చాలా లెక్కలు ఉన్నాయి

ఎల్పీజీ లెక్క: ప్రస్తుతం హైదరాబాద్‌లో ఒక సిలిండర్ ధర సుమారు ?1000. చిన్న కుటుంబానికి ఇది రెండు నెలలు వస్తుంది అనుకుంటే.. నెలకు అయ్యే ఖర్చు ?500

పీఎన్జీ లెక్క: పైప్ గ్యాస్ ధర యూనిట్ కు సుమారు ?45-50 మధ్య ఉంటుంది. ఒక ఎల్పీజీ సిలిండర్ ఇచ్చే శక్తిని పొందాలంటే సుమారు 22-23 యూనిట్ల పీఎన్జీ వాడాలి. అంటే నెలకు దీని ఖర్చు కూడా ?450 నుంచి ?600 మధ్యలో ఉంటుంది. .మీరు రెండు ఒకే సిలిండర్ వాడే చిన్న కుటుంబం అయితే, రెండింటి మధ్య ఖర్చులో పెద్దగా తేడా ఉండదు. కానీ, వంట ఎక్కువగా చేసే పెద్ద కుటుంబాలలోకైతే ఖఔఉ వల్ల నెలకు ఒక వంద రూపాయల వరకు ఆదా అయ్యే అవకాశం ఉంది.

డబ్బు కంటే 'సౌకర్యం' ముఖ్యం!

ఖర్చు విషయంలో పెద్ద తేడా లేకపోయినా, పీఎన్జీ వైపు మొగ్గు చూపడానికి ప్రధాన కారణం 'కంపర్ట్'.

బుకింగ్ గోల లేదు:గ్యాస్ అయిపోతుందనే టెన్షన్ ఉండదు. అయిపోయాక బుక్ చేసి, డెలివరీ బాయ్ కోసం వెయిట్ చేయాల్సిన అవసరం లేదు.

వాడినంతే బిల్లు: ఎలక్ట్రిసిటీ బిల్లు లాగే, మీరు ఎంత గ్యాస్ వాడితే అంతే బిల్లు వస్తుంది. ఒకేసారి వెయ్యి రూపాయలు తీసి పక్కన పెట్టక్కర్లేదు.

భద్రత: సిలిండర్లతో పోలిస్తే పైప్ గ్యాస్ తక్కువ ఒత్తిడితో సరఫరా అవుతుంది, కాబట్టి ప్రమాద తీవ్రత తక్కువ.

అన్నీ బాగున్నా కొన్ని మైనస్ పాయింట్లు కూడా ఉన్నాయి. పీఎన్జీ కనెక్షన్ ఒకసారి తీసుకుంటే అది ఆ ఇంటికే పరిమితం. మీరు ఇల్లు మారితే సిలిండర్‌లాగా వెంటనే పట్టుకెళ్లలేరు. అలాగే, ఇన్‌స్టాలేషన్ సమయంలో రోడ్లు తవ్వడం, అపార్ట్‌మెంట్ అసోసియేషన్ నుంచి పర్మిషన్లు తీసుకోవడం వంటివి కొంచెం విసుగు తెప్పిస్తాయి.

× గ్రేటర్ హైదరాబాద్ వ్యాప్తంగా ఉన్న ప్రధాన ప్రాంతాలైన శంషాబాద్, మేడ్చల్, కుత్బుల్లాపూర్, బాలానగర్, మరియు కూకట్‌పల్లి పరిసరాల్లో ఈ నెట్‌వర్క్ బలంగా ఉంది.

× కేవలం ఇళ్లే కాకుండా, సుమారు ××500 పైగా వాణిజ్య సంస్థలు మరియు ××150 వరకు పారిశ్రామిక ( యూనిట్లు ఈ గ్యాస్‌ను వాడుతున్నాయి.

గడిచిన రెండు మూడేళ్లలో ఖఔఉ డిమాండ్‌లో గణనీయమైన మార్పు వచ్చింది.

ప్రతి ఏటా కొత్త కనెక్షన్ల కోసం వచ్చే దరఖాస్తుల సంఖ్యలో 15% నుండి 20% వృద్ధి కనిపిస్తోంది. ఎల్పీజీ సిలిండర్ ధరలు పెరిగిన ప్రతిసారీ, ప్రత్యామ్నాయంగా ఎంక్వైరీలు పెరుగుతున్నాయి. ముఖ్యంగా కొత్తగా నిర్మిస్తున్న గేటెడ్ కమ్యూనిటీలు, హై-రైజ్ అపార్ట్‌మెంట్‌లు 100% పైప్డ్ గ్యాస్ సిస్టమ్‌నే కోరుకుంటున్నాయి.

## రేవంత్ తో కలిసొచ్చేది ఎవరు

హైదరాబాద్, మార్చి 28,నియోజకవర్గాల డీలిమిటేషన్ అనే లీక్ రాగానే తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి ఉద్యమం ప్రకటించేశారు. దక్షిణాదికి అన్యాయం అని పోరాటానికి అందరూ కలసి రావాలని పిలుపునిచ్చారు. 2026 తర్వాత జరగబోయే నియోజకవర్గాల పునర్విభజనలో జనాభా ప్రాతిపదికన సీట్లు పెంచితే, జనాభా నియంత్రణను సమర్థవంతంగా అమలు చేసిన దక్షిణాది రాష్ట్రాలు శిక్షకు గురవుతాయని ఆయన వాదిస్తున్నారు. యాభై శాతం సీట్లను పెంచినా ఉత్తరాది రాష్ట్రాలైన యూపీ, బీహార్ వంటి చోట్ల సీట్లు భారీగా పెరిగి, దక్షిణాది ప్రాతినిధ్యం తగ్గిపోతే.. రేపటి రోజున ఢిల్లీలో ఎవరు పీఠం ఎక్కాలో నిర్ణయించే శక్తి దక్షిణ భారతం కోల్పోతుందనేది ఆయన ప్రధాన ఆందోళన. దీనిని ఆయన దక్షిణాదిపై ప్రయోగించబోయే ఆఖరి బుల్లెట్ గా అభివర్ణిస్తున్నారు.రేవంత్ రెడ్డి వినిపిస్తున్న దక్షిణాదికి అన్యాయం అనే వాదనకు తమిళనాడు ముఖ్యమంత్రి ఎం.కె. స్టాలిన్ నుండి బలమైన మద్దతు లభించే అవకాశం ఉంది. ద్రావిడ సిద్ధాంతం, రాష్ట్రాల స్వయంప్రతిపత్తిపై స్టాలిన్ ఇప్పటికే కేంద్రంతో పోరాడుతున్నారు. అయితే ఆయన మళ్లీ అధికారంలోకి వస్తేనే వినిపిస్తారు. ఓడిపోతే.. బీజేపీ భయంతో ఆయన సైలెంట్ గా ఉండే అవకాశాలు ఉన్నాయి. ఆంధ్రప్రదేశ్ విషయంలో పరిస్థితి భిన్నంగా ఉంది. టీడీపీ ఎన్డీఏ కూటమిలో ఉంది. వైసీపీలు బీజేపీకి ఎప్పుడూ సలాం కొడుతూనే ఉంది. జగన్ మోహన్ రెడ్డి కేంద్రంతో ఘర్షణ పడే వైఖరిని ప్రదర్శించకపోవడంతో, ఏపీ నుండి రేవంత్ ఆశించిన మద్దతు లభించకపోవచ్చు. కేరళలోని కమ్యూనిస్టు ప్రభుత్వం ఈ విషయంలో రేవంత్‌తో కలిసి నడిచే అవకాశం ఉన్నా ఎన్నికల ఫలితాలే ఎంత బలంగా ఈ మద్దతు లభిస్తుందా అన్నది తేలాల్సి ఉంది.రాజకీయ నాయకుల వాదనలు ఎలా ఉన్నా, ప్రజలు దీనిని ఎలా స్వీకరిస్తారనేదే అసలు ప్రశ్న. అభివృద్ధిలో ముందున్న దక్షిణాది రాష్ట్రాల పన్నుల ఆదాయం ఉత్తరాది రాష్ట్రాలకు ఎక్కువగా మళ్ళుతోందనే భావన ఇప్పటికే దక్షిణాది ప్రజల్లో ఉంది. ఇప్పుడు రాజకీయ ప్రాతినిధ్యం కూడా తగ్గిపోతుందనే ప్రచారం గట్టిగా సాగితే, ఇది సెంటిమెంట్‌గా మారే అవకాశం ఉంది.

ప్రజలు దీనిని తమ ఆత్మగౌరవ సమస్యగా భావిస్తే రేవంత్ రెడ్డి హీరో అవుతారు.జాతీయ పార్టీ అయిన కాంగ్రెస్ ముఖ్యమంత్రిగా ఉంటూ దక్షిణాది-ఉత్తరాది అనే విభజన రేఖను రేవంత్ గీయడం పార్టీ అధిష్టానానికి సంకట స్థితిని కలిగిస్తోంది. ఉత్తరాదిలో తిరిగి పుంజుకోవాలని చూస్తున్న కాంగ్రెస్, రేవంత్ వ్యాఖ్యలను బహిరంగంగా సమర్థిస్తే అక్కడ నష్టం జరుగుతుందనే భయం ఉండవచ్చు. అందుకే ఇంకా.. డీలిమిటేషన్ అంశంపై కాంగ్రెస్ పార్టీ జాతీయ స్థాయిలో అధికారికంగా స్పందించలేదు. కేంద్రం ఈ బిల్లుపై పూర్తి స్థాయిలో కసరత్తు ప్రారంభించిన తర్వాతే అసలు రాజకీయం ప్రారంభమవుతుంది

## కవితతో వచ్చేదెవరు...




నిజామాబాద్, మార్చి 28, తెలంగాణ మాజీ సీఎం కేసీఆర్ కూతురు, మాజీ ఎంపీ, ఎమ్మెల్సీ, ఢిల్లీ లిక్కర్ కేసులో ఆరు నెలలు జైలుకు వెళ్లొచ్చిన జాగృతి అధ్యక్షురాలు.. కల్వకుంట్ల కవితను ఆరు నెలల క్రితం బీఆర్ఎస్ బహిష్కరించింది. పార్టీ నేతలపై అవినీతి ఆరోపణలు చేయడం, అంతర్గత కుమ్ములాటల కారణంగా కవితను అధిష్టానం సస్పెండ్ చేసింది. దీంతో పార్టీ నుంచి బయటకు వచ్చి తెలంగాణ జాగృతి అధ్యక్షురాలిగా రాష్ట్రవ్యాప్తంగా పర్యటించారు. త్వరలో కొత్త పార్టీ పెడతానని ప్రకటించారు. ఈ క్రమంలో తెలంగాణ రాజకీయాల్లో సరికొత్త అధ్యాయానికి ముహూర్తం ఖరారైంది. ఏప్రిల్ 25న ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా మునీరాబాద్‌లో జరిగే భారీ బహిరంగ సభలో తన కొత్త రాజకీయ పార్టీని ప్రకటిస్తానని కవిత తెలిపారు.శ్రీరామ నవమి పర్వదినం సందర్భంగా ఈ కీలక ప్రకటన చేయడం సంతోషంగా ఉందని కవిత నిజామాబాద్‌లో ఏర్పాటు చేసిన ప్రెస్ మీట్‌లో వెల్లడించారు. ఈ శుభదినాన్ని ఎంచుకోవడం వల్ల పార్టీకి ఆధ్యాత్మిక, సాంస్కృతిక ఆశీస్సులు లభిస్తాయని ఆమె భావిస్తున్నారు. బీఆర్ఎస్ అలియాస్ టీఆర్ఎస్ కూడా ఏప్రిల్ 22న ఆవిర్భవించింది. అందుకే కవిత కూడా ఏప్రిల్ 20 తర్వాతనే ముహూర్తం పెట్టుకున్నారు.రాష్ట్రంలో నెలకొన్న ప్రజా సమస్యలపై పోరాటం, సర్వోదయ తెలంగాణ సాధనే ఈ కొత్త పార్టీ ముఖ్య ఉద్దేశమని కవిత స్పష్టం చేశారు. గాంధీజీ సర్వోదయ సిద్ధాంతాలను అధ్యయనం చేసి, అన్ని వర్గాల ప్రజల అభివృద్ధికి కృషి చేయనున్నట్లు తెలిపారు. నిరుద్యోగం, రైతు సమస్యలు, మహిళా భద్రత వంటి అంశాలపై ఉద్యమిస్తుందన్నారు. అందరి అభివృద్ధి, సమాన అవకాశాలు కల్పించే పాలన లక్ష్యమని తెలిపారు. కుల, మత, ప్రాంతాలకు అతీతంగా అందరినీ కలుపుకుని ప్రయాణం చేస్తామన్నారు.ఏప్రిల్ 25 శుక్రవారం ఉదయం 10 గంటలకు మేడ్చల్ జిల్లా, మునీరాబాద్‌లో జాగృతి సభ ఉంటుంది. ఈ సభకు సుమారు లక్ష మందిని సమీకరించాలని కవిత లక్ష్యంగా పెట్టుకున్నారు అన్ని వర్గాల ప్రజలు, యువకులు, రైతులు, మహిళలు భారీ సంఖ్యలో తరలిరావాలని కవిత విజ్ఞప్తి చేశారు. ఈమేరకు తన అనుచరులకు కూడా దిశానిర్దేశం చేశారు. ఈ వేదికపై పార్టీ పేరు, జెండా, ఎజెండా ప్రకటిస్తారు. పార్టీ కమిటీని కూడా ఏర్పాటు చేసే అవకాశం ఉందకవిత కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో మూడు ముఖ్య పార్టీల (బీఆర్ఎస్, కాంగ్రెస్, బీజేపీ) మధ్య సరికొత్త సమీకరణాలు ఏర్పడనున్నాయి. ఇక మునీరాబాద్ సభా వేదికగా ఎంచుకోవడం వెనుక జీహెచ్ఎంసీ ఎన్నికల వ్యూహం ఉన్నట్లు తెలుస్తోంది. మరోవైపు హైదరాబాద్ పరిసర ప్రాంతాల్లో ఉన్న ఓటర్లను ఆకర్షించే ఉద్దేశం ఉందని విశ్లేషకులు భావిస్తున్నారు. కవిత గతంలో ప్రకటించినట్లు పార్టీ పేరులో'తెలంగాణ' ఉంటుందని తెలుస్తోంది. కవిత వచ్చే ఎన్నికల్లో సిద్దిపేట లేదా బోధన్ నుంచి పోటీ చేసే అవకాశం ఉందని సమాచారం.కొత్త పార్టీ ప్రకటనతో తెలంగాణ రాజకీయాల్లో సమీకరణలు మారనున్నాయి. సర్వోదయ భావజాలంతో, ప్రజా సమస్యలపై పోరాటం చేస్తూ రాష్ట్ర భవిష్యత్తును మలచడమే ఈ పార్టీ లక్ష్యం. ఏప్రిల్ 25న మునీరాబాద్ సభతో తెలంగాణ రాజకీయ చరిత్రలో కొత్త అధ్యాయం మొదలవనుంది.

## 31నే గణపతి లొంగుబాటు

వరంగల్, మార్చి 28, మావోయిస్టు అగ్రనేత గణపతి త్వరలో లొంగిపోనున్నట్లు గత కొంత కాలంగా ప్రచారం జరుగుతుంది. ఆయన అనారోగ్యంతో బాధపడుతూ నేపాల్ లో ఉన్నారని నిఘా వర్గాల నుంచి సమాచారం. అయితే ఇటీవల కాలంలో ఆపరేషన్ కగార్ ను కేంద్ర ప్రభుత్వం ప్రారంభించిన తర్వాత వందల సంఖ్యలో మావోయిస్టు నేతలు హతమయ్యారు. అనేక మంది అగ్ర నేతలు, తమ అనుచరులు, ఆయుధాలతో సహా లొంగిపోయారు. కేంద్ర ప్రభుత్వం మావోయిస్టులకు లొంగుబాటు కోసం విధించిన గడువు ఈ నెలాఖరుతో ముగియనుంది. అంటే ఇంకా నాలుగు రోజులు మాత్రమే సమయం ఉంది.అయితే ఇప్పటి వరకూ లొంగిపోయిన అగ్రనేతలు చాలా వరకూ తెలంగాణ పోలీసుల ఎదుట లొంగిపోయారు. వారికి పునరావాసం కల్పించేందుకు ప్రభుత్వం ముందు?కు వచ్చింది. అయితే మోస్ట్ వాంటెడ్ మావోయిస్టు అగ్రనేత రామన్న అలియాస్ గణపతి అలియాస్ లక్ష్మణరావు ఈ నెల 31వ తేదీన లొంగిపోనున్నట్లు తెలిసింది. ఈ మేరకు తెలంగాణ పోలీసులకు ముందుగానే గణపతి ససమాచారం ఇచ్చినట్లు తెలిసింది. ఆయనపై కోట్ల రూపాయల రివార్డు ఉంది. పలు కీలక కేసుల్లో నిందితుడిగా ఉన్న గణపతి లొంగితే మావోయిస్టు పార్టీ దాదాపుగా తుడిచిపెట్టుకు పోయినట్లేనని పోలీసు వర్గాలు భావిస్తున్నాయి.కేంద్ర ప్రభుత్వం నిర్దేశించుకున్న గడువు ఈ నెలాఖరుతో ముగియనుండటంతో గణపతి నేరుగా నేపాల్ నుంచి హైదరాబాద్ కు చేరుకుని తెలంగాణ డీజీపీ ఎదుట లొంగిపోయే అవకాశాలున్నాయని తెలుస్తోంది. ఇప్పటికీ ఒడిశా, ఛత్తీస్ గఢ్, తెలంగాణ, మహారాష్ట్ర ప్రాంతాల్లో ఆపరేషన్ నిర్వహిస్తుంది. సాయుధ బలగాలు జల్లెడ పడుతూనే ఉన్నాయి. ఈ నాలుగు రోజుల్లో ఎన్ కౌంటర్లతో పాటు లొంగుబాట్లు కూడా ఉంటాయని చెబుతున్నారు. మిసిర్ బిస్రా అలియాస్ భాస్కర్ ఝార్ఖండ్ లో ఉన్నారని గుర్తించిన పోలీసులు గాలింపు చర్యలు చేపట్టాయి. కేంద్ర ప్రభుత్వ వరా ల నుంచి అందుతున్న సమాచారమ మేరకు గణపతి లొంగిపోయేందుకు తన అంగీకారాన్ని తెలిపినట్లు చెబుతున్నారు.

## నగరంలో చెడ్డి గ్యాంగ్ హల్చల్.
## చెడ్డి గ్యాంగ్ చోరీ ప్రయత్నం విఫలం.




తిరుపతి రూరల్ పోలీస్ స్టేషన్ పరిధిలోని రఘునాథ రిసార్ట్స్ సమీపంలో ఉన్న ఓ ఇంటి లోకి చెడ్డి గ్యాంగ్ దూరింది. అప్రమత్తమైన కుటుంబ యజమానితో చెడ్డి గ్యాంగ్ దొంగలు పరారయింది. బాధితుడు సునంద కుమార్ రెడ్డి ఫిర్యాదుతో పోలీసులు కేసు నమోదు చేసారు. చెడ్డి గ్యాంగ్ పర్యటించిన ప్రాంతాలలోని సీసీ కెమెరాలు దృశ్యాలు రికార్డ్ అయ్యాయి.

## యువకుడి ఆత్మహత్య



రంగారెడ్డి రాజేంద్రనగర్ పోలీస్ స్టేషన్ పరిధిలోని ప్రోపెసర్ జయశంకర్ రాష్ట్ర అగ్రికల్చర్ యునివర్సిటీ లో గుర్తు తెలియని యువకుడు చెట్టుకు ఉరివేసుకుని మృతి చెందిన ఘటన కలకలం రేపింది. స్థానికుల సమాచారం మేరకు ఘటనాస్థలికి చేరుకున్న పోలీసులు మృతదేహాన్ని గర్తించారు మృతదేహం పూర్తిగా పెళ్లి పోయిన స్థితిలో ఉంది ఈ ఘటన జరిగి ఐదారు రోజులై ఉంటుందన్నరు. ఇతను ఎవ్వరు, ఏక్కడ ఉంటారు ఎందుకు ఇక్కడ ఆత్మ హత్య చేసుకున్నడు అని మృతికి కారణాలను గుర్తించే పనిలో పోలీసులు వున్నారు. ఈ ఘటనపై రాజేంద్ర నగర్ పోలీసులు కేసు నమోదు చేసి ఆత్మహత్యా లేదా అనుమానాస్పద మృతా అనే కోణంలో దర్యాప్తు కొనసాగిస్తున్నారు.

# ప్రజా ప్రతినిధులారా మీరు ఆదర్శంగా నిలవండి:

## కేంద్రమంత్రి బండి సంజయ్ కుమార్



కరీంనగర్ కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ మాట్లాడుతూ మీ ఇండ్లపై సోలార్ ప్యానెళ్లను ఏర్పాటు చేసుకోండి.ప్రజలకు పూర్తిస్థాయిలో అవగాహన కల్పించండి.కోటి ఇండ్లల్లో సోలార్ వ్యవస్థ ఏర్పాటే మోదీ సర్కార్ లక్ష్యంసోలార్ ప్యానెల్ పై సబ్సిడీతోపాటు 80 శాతం లోన్ వస్తుంది.పేదలకు సైతం భారం లేకుండా సోలార్ ను ఏర్పాటు చేసుకునే వీలుందివిద్యుత్ కొనే స్థాయి నుండి అమ్మే స్థాయికి రావాలి.కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ వ్యాఖ్యలు:కరీంనగర్ లోని తన నివాసంపై సోలార్ ప్యానల్ ను ఏర్పాటు చేసుకున్న కేంద్ర మంత్రి.అధికారులతో కలిసి సోలార్ ప్యానెల్ ను పరిశీలించిన బండి సంజయ్..రాష్ట్రంలోని వార్డు మెంబర్ మొదలు సర్పంచ్ దాకా, కౌన్సిలర్ మొదలు కార్పొరేటర్ దాకా ప్రతి ఒక్క ప్రజాప్రతినిధి తమ తమ ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ పిలుపునిచ్చారు. కోటి ఇండ్లపై సోలార్ వ్యవస్థను ఏర్పాటు చేయడమే మోదీ సర్కార్ లక్ష్యమన్నారు. అందుకోసం రూ.75 వేల కోట్లకుపైగా నిధులను కేటాయించినట్లు తెలిపారు. రాష్ట్ర ప్రజలందరికీ సోలార్ వ్యవస్థపై పూర్తిస్తాయిలో అవగాహన కల్పించాల్సిన బాధ్యత ప్రతి ఒక్కరిపైనా ఉందన్నారు.ప్రధాని మోదీ పిలుపు మేరకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కుమార్ తన నివాసంపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకున్నారు. శనివారం టీజీరెడ్కో అధికారులు, డిస్ట్రిబ్యూటర్ తో కలిసి సోలార్ వ్యవస్థ పనితీరును పరిశీలించారు.ఈ సందర్భంగా అధికారులు రూపొందించిన 'ప్రధానమంత్రి సూర్యఘర్ ముఫ్త్ బిజిలీ యోజన" కరపత్రాలను విడుదల చేశారు. ఈ సందర్భంగా కేంద్ర మంత్రి ఏమన్నారంటే:ప్రధానమంత్రి నరేంద్రమోదీ పిలుపు మేరకు నా ఇంటిపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకోవడం చాలా సంతోషంగా ఉంది. నిత్యం ఈ దేశాన్ని కాపాడాలి. దేశ ప్రజల సంక్షేమం కోసం నిరంతరం పాటుపడే మహానేత మోదీ. పేదల కోసం అనేక సంక్షేమ పథకాలను తీసుకొస్తున్నారు. అన్ని వర్గాల ప్రజల కోసం..ముఖ్యంగా చిట్ట చివరి వ్యక్తికి కూడా సంక్షేమ ఫలాలు అందించాలనే అంత్యోదయ సిద్ధాంతంతో పనిచేస్తున్నారు. అందులో భాగంగానే దేశంలోని కోటి ఇండ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసి ఉచితంగా విద్యుత్ ను అందించాలనే లక్ష్యంతో పీఎం సూర్య ఘర్ ముఫ్త్ బిజిలీ యోజన, పథకాన్ని 2024 ఫిబ్రవరి 15న ప్రవేశపెట్టినం. ఈ సోలార్ ప్యానల్ ద్వారా ఒక్కో ఇంటికి నెలకు 300 యూనిట్ల వరకు ఉచితంగా విద్యుత్ ను అందించాలని లక్ష్యంగా పెట్టుకున్నాం. అందుకోసం 75 వేల కోట్ల రూపాయల బడ్జెట్ కేటాయించినం. తొలుత ప్రజాప్రతినిధులంతా తమ ఇళ్లపై సోలార్ ప్యానెల్ ను ఏర్పాటు చేసుకుని ఆదర్శంగా నిలవాలని మోదీ పిలుపునిచ్చారు.

## మోహన్ బాబు యూనివర్సిటీ ఫీజు వసూళ్లపై దుమారం

### మండిపడుతున్న తల్లిదండ్రులు, పలు పార్టీలు

తిరుపతి "రాష్ట్రంలో ఉన్నత విద్యా సంస్థల్లో అక్రమాలపై ఆరోపణలు రోజురోజుకూ పెరుగుతున్నాయి. ముఖ్యంగా మోహన్ బాబు యూనివర్సిటీపై విద్యార్థులు, తల్లిదండ్రుల నుంచి తీవ్ర విమర్శలు వెల్లువెత్తుతున్నాయి. మేనేజ్మెంట్ కోటా పేరుతో లక్షల రూపాయల ఫీజులు తీసుకుంటున్నారని, సాధారణంగా ఉండాల్సిన ఫీజుల కంటే ఎక్కువగా డిమాండ్ చేస్తున్నారని విద్యార్థులు ఆరోపిస్తున్నారు.కొన్ని కోర్సుల విషయంలో అదనంగా రూ.17,000 నుంచి రూ.20,000 వరకు వసూలు చేస్తున్నట్లు సమాచారం. హాస్టల్, ట్రైనింగ్, ఇతర సర్వీసుల పేరుతో కూడా అదనపు భారం మోపుతున్నారనే విమర్శలు ఉన్నాయి.

ఇక తల్లిదండ్రులు యూనివర్సిటీ వ్యవహార శైలిపై తీవ్ర అసంతృప్తి వ్యక్తం చేస్తున్నారు. అడ్మిషన్ ప్రక్రియలో పారదర్శకత లేదని, ఫీజుల విషయంలో స్పష్టత ఇవ్వడం లేదని ఆరోపిస్తున్నారు.

ప్రభుత్వం, సంబంధిత అధికారులు ఈ అంశంపై తక్షణం స్పందించి చర్యలు తీసుకోవాలని విద్యార్థులు, తల్లిదండ్రులు డిమాండ్ చేస్తున్నారు."

## అనుమతులు లేకున్నా అక్రమ మైనింగ్

### రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థపై చర్యలేందుకు తీసుకోవడం లేదు హరీష్ రావు

హైదరాబాద్ హైదరాబాద్ నడిబొడ్డున రాఘవ కన్స్ట్రక్షన్స్ సంస్థ ఇల్లీగల్ మైనింగ్ చేస్తుంది. శంషాబాద్ మండలం కొత్వాల్గూడ గ్రామం సర్వే నంబర్ 62, 63లో రాఘవ కన్స్ట్రక్షన్స్ భారీ స్టోన్ క్రషర్ డీజిల్ జనరేటర్లపై నడుపుతుంది, దానికి ఎలాంటి ప్రభుత్వ అనుమతులు లేవని బీఆర్ఎస్ ఎమ్మెల్యే హరీష్ రావు అన్నారు.శనివారం అయన శాసనసభలో మాట్లాడారు. 22?05?2025 నాడు రెవెన్యూ డిపార్ట్మెంట్, పొల్యూషన్ కంట్రోల్ బోర్డు, ఎస్పీడీసీఎల్, మైనింగ్ శాఖ కలిసి రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషర్ సంస్థను తనిఖీ చేసి, అవసరమైన డాక్యుమెంట్లను ప్రవేశపెట్టమని షోకాజ్ నోటీసులు ఇచ్చారు. కానీ రాఘవ కన్స్ట్రక్షన్స్ ఎలాంటి ఆధారాలు ప్రవేశపెట్టలేదు, షోకాజ్ నోటీసులకు రిప్లై కూడా ఇవ్వలేదు. 08?08?2025 నాడు రాఘవ కన్స్ట్రక్షన్స్ అక్రమ మైనింగ్ చేస్తూ ప్రభుత్వ ఖజానాకు గండి కొడుతుందని ప్రభుత్వానికి, తెలంగాణ పొల్యూషన్ బోర్డుకు కూడా యాక్షన్ తీసుకోవాలని తనిఖీ చేసిన కమిటీ లేఖ రాశారు. 04?03?2026 నాడు రాఘవ కన్స్ట్రక్షన్స్ క్రషర్ స్థలాన్ని టెక్నికల్ టీమ్ మరోసారి సందర్శించి, 13?03?2026 నాడు మరో షోకాజ్ నోటీస్ ఇచ్చింది. 05?03?2026 నాడు రాఘవ కన్స్ట్రక్షన్స్ మీద యాక్షన్ తీసుకోవాలని పొల్యూషన్ కంట్రోల్ బోర్డుకు, మైనింగ్ శాఖ లేఖ రాసింది. ఒక క్రషర్ లైసెన్స్ లేకుండా అక్రమ మైనింగ్ చేస్తే ఏడాది జైలు శిక్ష విధించాలని చట్టాలు చెప్తున్నాయి . కానీ ప్రభుత్వం ఎందుకు రాఘవ కన్స్ట్రక్షన్స్ మీద ఎలాంటి చర్యలు తీసుకోవడం లేదని అయన ప్రశ్నించారు.

# రాష్ట్రవ్యాప్తంగా బస్సుల తనిఖీలు

## మంత్రి మండిపల్లి రాంప్రసాద్

అమరావతి రోడ్డు ప్రమాదాల నివారణకు ముమ్మర చర్యలు తీసుకుంటున్నాము. – రాష్ట్రవ్యాప్తంగా 1036 బస్సుల తనిఖీలు చేపట్టామని రవాణా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి వెల్లడించారు. మంత్రి మాట్లాడుతూ సరైన పత్రాలు లేని 236 బస్సులపై కేసులు నమోదు, జరిమానాలు విధించాం. రాష్ట్ర వ్యాప్తంగా టోల్ప్లాజాలు, చెక్పోస్టుల్లో కలిపి 16 పాయింట్లలో తనిఖీలు. ఇకనుండి విధిగా ప్రత్యేక డ్రైవ్లు నిర్వహిస్తాము. – భద్రతా నియమాల ఉల్లంఘనలపై కఠిన చర్యలు ఉంటాయి. ప్రయాణికుల భద్రతే ప్రభుత్వ ప్రాధాన్యం అందరూ నిబంధనలు తప్పనిసరిగా పాటించాలని అన్నారు.

## లారీ, బస్సు ఢీ ప్రయాణికులకు గాయాలు

ఖమ్మం జిల్లా వైరా స్థానిక పోలీస్ స్టేషన్ సమీపంలో భద్రాచలం నుంచి ఖమ్మం వెళుతున్న భద్రాచలం డిపో ఎక్స్ ప్రెస్ బస్సు ముందు వెళ్తున్న కంటైనర్ లారీ బ్రేక్ వేయడంతో ఒక్కసారిగా బస్సు ఢీకొనడంతో బస్సులో ప్రయాణిస్తున్న 25 మంది ప్రయాణికులకు తీవ్ర గాయాలు అయ్యాయి. బస్సులో మొత్తం 40 మందికి పైగా ప్రయాణికులు ఉన్నారు సెకండ్లలో బస్సు లారీని ఢీకొట్టడంతో ప్రయాణికులు భయానికి గురయ్యారు. బస్సు ప్రమాదాన్ని చూసిన ప్రయాణికులు మరియు గాయాలైన మహిళలు రోధిస్తున్నారు. సంఘటన స్థలానికి చేరుకున్న పోలీసులు గాయాలైన ప్రయాణికులను పక్కనే ఉన్న ప్రైవేట్ హాస్పిటల్లో కొంతమందిని 108 ద్వారా ప్రభుత్వ ఆస్పత్రికి మరి కొంతమందిని తరలించారు. ఈ ప్రమాదం వల్ల ఏర్పడిన ట్రాఫిక్ ను పోలీస్ సిబ్బంది క్లియర్ చేశారు. ఘటన స్థలానికి చేరుకున్న వైరా ఏసిపి సాదుల సారంగపాణి ట్రైనీ ఎస్ఐ పవన్ కుమార్ ను బస్సు ప్రమాదానికి సంబంధించిన వివరాలను అడిగి తెలుసుకున్నారు పోలీసులు కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నారు

## బుద్ధవనాన్ని సందర్శించిన బౌద్ధ ప్రతినిధులు

నల్గొండ ప్రమాణాలతో నిర్మించిన బుద్ధవనాన్ని 22 దేశాల బౌద్ధ ప్రతినిధులు సందర్శించారు. ప్రపంచ శాంతి లక్ష్యంగా నిర్వహించిన అంతర్జాతీయ బౌద్ధ సదస్సు?2026లో పాల్గొన్న ప్రతినిధులు ఈ పర్యటనలో భాగమయ్యారు. ఇప్పటికే వివిధ దేశాల నుంచి వచ్చిన సుమారు 100 మంది ప్రతినిధులు హాజరయ్యారు. బుద్ధ చరితవనంలోని బుద్ధ పాదాల వద్ద పుష్పాంజలి ఘటించారు. అనంతరం సమావేశ మందిరంలో కార్యక్రమాలు నిర్వహించడంతో పాటు మహాస్తూపం ధ్యాన మందిరంలో ధ్యానం చేశారు. బౌద్ధ ధర్మ సందేశాలను పంచుకుంటూ ప్రపంచ శాంతి, సహజీవనంపై చర్చించారు.తదుపరి తెలంగాణ టూరిజం లాంచిలో నాగార్జునకొండకు వెళ్లి అక్కడి చారిత్రక, బౌద్ధ వారసత్వ ప్రదేశాలను పరిశీలించారు. ఈ పర్యటనతో బుద్ధవనం అంతర్జాతీయ స్థాయిలో మరింత ప్రాచుర్యం పొందింది.

## ఘనంగా ముత్యాల తలంబ్రాల ఊరేగింపు

తిరుపతి, 2026 మార్చి 28 తిరుపతి శ్రీ కోదండరామాలయంలో శ్రీ సీతారాముల కల్యాణాన్ని పురస్కరించుకుని శనివారం ఉదయం ముత్యాల తలంబ్రాల ఊరేగింపు ఘనంగా జరిగింది. ముందుగా టిటిడి పరిపాలనా భవనంలోని ఖజానా విభాగంలో టిటిడి అధికారులు ముత్యాలకు ప్రత్యేక పూజలు నిర్వహించారు.అనంతరం ముత్యాలను ఊరేగింపుగా తీసుకొచ్చి శ్రీ కోదండరామాలయ ప్రధాన అర్చకులు శ్రీ ఆనందకుమార్ దీక్షితులకు అందించారు. అక్కడినుండి అంబారీపై ముత్యాలను ఊరేగింపుగా తీసుకెళ్లారు. ఈ ఊరేగింపు తీర్థకట్ట వీధి, గాంధీ రోడ్డు, శ్రీగోవిందరాజస్వామివారి ఆలయ దక్షిణ మాడ వీధి, బజారు వీధి గుండా ఆలయానికి చేరుకుంది.

# గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలింపు



హైదరాబాద్ రేషన్ కార్డులు ఉన్నవారికి శుభవార్త. ఏప్రిల్, మే, జూన్ నెలల కోటా రేషన్ బియ్యాన్ని ఒకేసారి పంపిణీ చేయాలని కేంద్రం నిర్ణయించింది. ఇప్పటికే గోదాముల నుంచి రేషన్ షాపులకు బియ్యం తరలించే ప్రక్రియ ప్రారంభమైంది. కుటుంబంలోని ఒక్కో వ్యక్తికి 18 కేజీల చొప్పున బియ్యం పంపిణీ చేయనున్నారు. ప్రస్తుతం ఎఫ్సీఐ వద్ద భారీగా బియ్యం నిల్వలు ఉండటంతో కొత్తగా వచ్చే ధాన్యానికి చోటు లేకుండా పోయింది. వాటిని ఖాళీ చేసేందుకు కేంద్రం ఈ నిర్ణయం తీసుకుంది.

# విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ

## వైఎస్ షర్మిలా రెడ్డి




విజయవాడ అమరావతి చట్టబద్ధతకు అసెంబ్లీ తీర్మానం హర్షణీయమే. సెక్షన్ 5 సవరణకు కేంద్రాన్ని కోరడం న్యాయబద్ధమే. మళ్లీ ఏ జగన్ లాంటోళ్లు వస్తే.. అని ముందుచూపు ఉండడం మీ విజన్ కి నిదర్శనం అనుకుందాం. మరి రాజధాని కోసం విభజన చట్టంలో పెట్టిన సెక్షన్ 94(3) సంగతేంటి చంద్రబాబు గారూ అని ఏపీసీసీ ఛీఫ్ షర్మిలా రెడ్డి ప్రశ్నించారు.సెక్షన్ 5 ( సబ్ సెక్షన్ 2) లో ఎట్ అమరావతి పదాన్ని పెట్టించేందుకు ఉన్న శ్రద్ధ. – సెక్షన్ 94(3) కింద అమరావతి ఫండ్స్ అడిగేందుకు లేదా ? గెజిట్ తోనే అమరావతి గెయిన్ అవుతుందా ? ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ భాద్యత కేంద్రానిదే అని తెలియదా ? ఎంతైతే అంత కేంద్రం నిధులు ఇవ్వాల్సిందే అనే క్లాజ్ సెక్షన్ 94(3ట) చదవలేదా ? కేంద్రం చేస్తున్న మోసంపై వద్దా అసెంబ్లీ తీర్మానం ? నిధులు హక్కుగా ఇవ్వాల్సిందేనని చేయొద్దా తీర్మానం ? విభజన చట్టానికి కేంద్రం తూట్లు పొడుస్తుంటే అసెంబ్లీ వేదికగా తీర్మానం వద్దా? మోడీ గారిచ్చిన చెంబుడు నీళ్లు,తట్టెడు మట్టితో సరిపెట్టుకుందామా అని నిలదీసారు.

ఇదే బీజేపీ రాజధానికి ఇచ్చిన గొప్ప ప్రసాదంగా భావిద్దామా ? అసలొద్దు.. అప్పులిప్పిస్తే చాలని రాజీపడదామా? – పదో పరకో ముష్టిగా పడేస్తుంటే ఇప్పటికింతే సంతోషం అనుకుందామా? అమరావతికి నిర్మాణానికి పట్టే రూ.1 లక్ష కోట్లు ప్రజల నెత్తిమీద వేద్దామా? ఆంధ్రప్రదేశ్ కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని అన్నారు.

# తుంగభద్ర నదిలో నలుగురు మృతి

## బంధవులుకు మృతదేహాల అప్పగింత



కర్నూలు తుంగభద్ర నదిలో ప్రమాదవశాత్తు మృతి చెందిన వారి మృతదేహాలను పోలీస్ శాఖ సహాయంతో మంత్రాలయం అధికారులు కుటుంబ సభ్యులకు అప్పజెప్పపారు. రాయచూరు జిల్లా మాన్వి తాలూకా కురిడి గ్రామానికి చెందిన వారు నిన్న కోసిగి మండలం కందుకూరు గ్రామంలో జరిగిన వివాహానికి హాజరుకావడానికి బంధువులుగా వచ్చారు. × మధ్యాహ్నం సుమారు 1:30 గంటల సమయంలో కందుకూరు ? అగసనూరు గ్రామాల మధ్య ఉన్న తుంగభద్ర నది సమీపానికి స్నానం చేయడానికి వెళ్లిన సమయంలో ప్రమాదం చోటుచేసుకుంది.

స్నానం చేస్తుండగా లోతైన నీటిలోకి వెళ్లిన నలుగురు వ్యక్తులు ? సుమారు 35, 25 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు మహిళలు మరియు 18, 19 సంవత్సరాల వయస్సు గల ఇద్దరు యువకులు ? ప్రమాదవశాత్తు నీటిలో మునిగిపోయారు. అక్కడున్న స్థానికులు చేపల వల సహాయంతో గాలించి వారిని బయటకు తీసే సరికి అప్పటికే మృతి చెందినట్లు గుర్తించారు.

# వేలూరు గ్రామంలో పోలీసుల భారీ తనిఖీలు

## 21 వాహనాలు, 14 ఆయుధాలు స్వాధీనం

చిలకలూరిపేట: పల్నాడు జిల్లా ఎస్పీ ఆదేశాల మేరకు, నరసరావుపేట డివిజన్ పరిధిలోని చిలకలూరిపేట రూరల్ మండలం వేలూరు గ్రామంలో పోలీసులు శనివారం తెల్లవారుజామున కార్డన్ సెర్చ్ నిర్వహించారు. నరసరావుపేట డిఎస్పి హనుమంతరావు పర్యవేక్షణలో జరిగిన ఈ తనిఖీల్లో సబ్ డివిజన్ పరిధిలోని సి.ఐలు, ఎస్.ఐలు మరియు భారీ సంఖ్యలో పోలీస్ సిబ్బంది పాల్గొన్నారు. గ్రామంలోని ప్రతి వీధిని జల్లెడ పట్టిన పోలీసులు, సరైన పత్రాలు లేని 21 ద్విచక్ర వాహనాలను మరియు 14 ప్రాణాంతక ఆయుధాలను స్వాధీనం చేసుకున్నారు.ఈ సందర్భంగా డిఎస్పి హనుమంతరావు మీడియాతో మాట్లాడుతూనియోజకవర్గంలో శాంతిభద్రతలను పరిరక్షించేందుకు మరియు అసాంఘిక కార్యకలాపాలను అరికట్టేందుకు ఈ తనిఖీలు చేపట్టినట్లు తెలిపారు.ప్రస్తుతం విద్యార్థులు గంజాయి వంటి మాదకద్రవ్యాలకు బానిసలవుతుండటం ఆందోళనకరమని, అలవాట్లకు దూరంగా ఉండి తమ బంగారు భవిష్యత్తును నాశనం చేసుకోవద్దని హితవు పలికారు.ద్విచక్ర వాహనదారులు తప్పనిసరిగా హెల్మెట్ ధరించాలని, రోడ్డు ప్రమాదాల పట్ల అప్రమత్తంగా ఉండాలని సూచించారు. రాబోయే స్థానిక సంస్థల ఎన్నికలను దృష్టిలో ఉంచుకుని సమస్యాత్మక గ్రామాల్లో ప్రత్యేక నిఘా ఏర్పాటు చేశామని పేర్కొన్నారు.

## పోలవరం జిల్లా తొలి కలెక్టర్గా

### కె. దినేష్ కుమార్ బాధ్యతలు స్వీకరణ

రంపచోడవరం పోలవరం జిల్లా తొలి కలెక్రట్ గా దినేష్ కుమార్ శనివారం నాడు పి.ఎం.ఆర్.సి కార్యాలయంలో కలెక్టర్ ఛాంబర్లో అధికారిక బాధ్యతల స్వీకరించారు. కలెక్టర్ మాట్లాడుతూ "ప్రజలే ప్రథమం ' విధానంతో పరిపాలనకు కట్టుబాటు. ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు మార్గదర్శకాల మేరకు సేవలు అందిస్తామని వెల్లడించారు. కొత్త జిల్లాలో సవాళ్లతో పాటు అభివృద్ధికి విస్తృత అవకాశాలు ఉన్నట్లు వ్యాఖ్యానించారు. – అన్ని శాఖల సమన్వయంతో సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకుంటాం. ప్రజా ప్రతినిధులు, అధికారులు, స్వచ్ఛంద సంస్థలు, పాత్రికేయులతో కలిసి పనిచేయాలని అన్నారు. ప్రజా సమస్యల పరిష్కారానికి వ్యక్తిగత బాధ్యత తీసుకుంటానని స్పష్టం చేసారు. గిరిజన ప్రాంతాల అభివృద్ధికి ప్రత్యేక ప్రాధాన్యం. ప్రజలకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉండే పారదర్శక పరిపాలనకు హామీ ఇచ్చారు.

# డంపింగ్ యార్డ్ గా మారిన బోయిన్ పల్లి మార్కెట్ యార్డ్ క్లీనింగ్ చేసేవరకు ధర్నా కొనసాగుతుంది ఎంపి ఈటల



హైదరాబాద్ బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ను డంప్ యార్డ్ చేశారు. క్లీన్ చేసేవరకు ఇక్కడే కూర్చుంటాం. బోయిన్పల్లి మార్కెట్ యార్డ్ ఇక్కడ ఉండబట్టి 24 ఏళ్ళు అవుతుంది. ఇక్కడికి రోజు పదివేల మంది కస్టమర్లు వచ్చి పోతుంటారు. సంవత్సరానికి 14 నుండి15 కోట్ల రూపాయలు ఆదాయం వచ్చే మార్కెట్ ఇది. గత తొమ్మిది నెలలుగా చెత్తను తీసుకువెళ్లే కాంట్రాక్టర్లు, టాయిలెట్స్ కడిగే కార్మికులకు డబ్బులు రాకపోవడం వల్ల వందల లారీల చెత్త పేరుకుపోయిందని ఎంపి ఈటల రాజేందర్ అన్నారు.

శనివారం అయన బోయిన్ పల్లి మార్కెట్ దగ్గర నిరసనకు దిగారు. ఎంపి మాట్లాడుతూ . ఆ మురిగిపోయిన కూరగాయల నుంచి వచ్చే దుర్గంధపూరితమైన నీళ్లు కాళ్ళ కిందకు వచ్చి పుండు పడిపోతున్నాయి. ఈ దుర్గంధపూరితమైన వాసన వల్ల కస్టమర్లు రావడం లేదు. మార్కెట్లో బిజినెస్ అంతా తగ్గిపోతుంది. మంత్రికి చెప్పినా, కమిషనర్ కి చెప్పినా ఈ సమస్య పరిష్కారం కాలేదు. ఇది కూరగాయల మార్కెట్ లాగా లేదు దంప్ యార్డ్ లాగా ఉంది. ప్రతినిత్యం రోగాలకు నిలయంగా ఉంది. మహిళ టాయిలెట్ కు వెళ్లాలంటే ఇంకో మహిళ కాపలా కాయాల్సి వస్తుంది. టాయిలెట్స్ కు నీళ్లు లేవు, డోర్లు లేవు అని మహిళలు చెబుతున్నారు. ఎంతో ఆరోగ్యపరంగా ఉండే ఈ మార్కెట్ యార్డ్ రోగాల నిలయంగా మారింది. ఇక్కడ కట్టిన వాటర్ ట్యాంక్ లో నీళ్లు లేవు. అండర్ గ్రౌండ్ డ్రైనేజీ వ్యవస్థ సరిగా లేదు, చెత్తను మోసేవారు లేరు. ఈ రోజు నేను వస్తున్నానని తెలిసి బ్లీచింగ్ పౌడర్ చల్లుతున్నారు తప్ప శాశ్వత పరిష్కారం దొరకలేదు. నేనిక్కడికి గంట రెండు గంటలు ధర్నా చేయడానికి రాలేదు. ఇక్కడ ఉన్న చెత్తంతా కూడా తీసేయాలి. అండర్ గ్రౌండ్ డ్రైనేజ్ క్లీన్ చేయించాలి. శాశ్వతంగా అండర్ గ్రౌండ్ వ్యవస్థ పని చేసేంతవరకు, మంచినీళ్లు వ్యవస్థ మెరుగుపరిచే వరకు, కుళ్లిపోయిన కూరగాయలతో బయోగ్యాస్ తయారు చేసే ప్లాంట్ పునరుద్ధించే వరకు, చెత్త కాంట్రాక్టర్లు డబ్బులు ఇచ్చి క్లీన్ చేసేంతవరకు, ఆరోగ్యవంతమైన మార్కెట్ ని చేసేంతవరకు నా ధర్నా కొనసాగుతుంది. ఈ సమస్య మొత్తం పరిష్కారం అయ్యేంతవరకు ఇక్కడే ఉంటానని అన్నారు.

సమస్య పరిష్కరించే వెళ్తాను. అవసరమైతే మార్కెట్ యార్డ్ ను రెండు రోజులు బందు పెట్టైన మొత్తం శుభ్రం చేయాలని కోరుతున్నాను. మహిళలు మాట్లాడే మాటలు ప్రభుత్వం వింటే సిగ్గుతో తలదించుకోవాలి. ఫ్యూచర్ సిటీ, మూసి ప్రక్షాళన, లక్ష కోట్లు పెట్టి హైదరాబాదును సుందరీకరంగా చేస్తానన్న మిస్టర్ రేవంత్ రెడ్డి, ఈ మార్కెట్ యార్డ్ ను సాఫ్ చేసే కాంట్రాక్టర్లకు, టాయిలెట్స్ కడిగే కాంట్రాక్టర్లకు, చెత్తను తీసే కాంట్రాక్టర్లకు నెలకు ఏడు లక్షల ఇవ్వలేక తొమ్మిది నెలలు అవుతుంది ఇంతకంటే సిగ్గుమాలిన తనం ఏమీ లేదు. కాంట్రాక్టర్ వెళితే 10 శాతం ఇస్తేనే సంతకం పెడతా అని చెబుతున్నారంటే నీ ప్రభుత్వం సిగ్గుతో తలదించుకోవాలి. మీ సంపాదన...ఆ సంపాదనతో ఢిల్లీకి పంపించే ఆలోచన, అధికారం మీద ఉన్న ధ్యాస, బోయిన్పల్లి మార్కెట్ పైన లేదు అంటే సిగ్గుతో తలదించుకోవాలి. మీకు ఒక కళంకం ఇది. ఇంత ఆర్తనాదాలు, శాపనార్థాలతో, తిట్లతో, దుర్మార్గలతో మంత్రిగా కొనసాగడం కంటే రాజీనామా చేసి మాకు చేతకాదు అని చెప్పుకోవడం మంచిదని అన్నారు.

నేనిక్కడ ధర్నా చేస్తున్న. మీ కమిషనర్ను పంపిస్తావా, సెక్రెటరీ పంపిస్తావా...వెంటనే పంపించాలి. ఈ సమస్య పరిష్కారం చేయాలి లేకపోతే వేలాది మంది కార్మికులతో ఈ ధర్నా కొనసాగుతాదని హెచ్చరించారు.

# విద్యార్థినుల సాధికారతకు ఆత్మరక్షణ శిక్షణ ఒక గొప్ప వేదిక: జిల్లా కలెక్టర్ రాజర్షి షా



ఆదిలాబాద్, మార్చి : 28 జిల్లాలోని ప్రభుత్వ పాఠశాలల్లో చదువుతున్న విద్యార్థినులు ఆపద సమయాల్లో ధైర్యంగా తలపడేలా, వారి రక్షణకు వారే పూనుకునేలా తీర్చిదిద్దడమే లక్ష్యంగా చేపట్టిన 'ఆత్మరక్షణ శిక్షణ' కార్యక్రమం విజయవంతంగా పూర్తికావడం పట్ల జిల్లా కలెక్టర్ రాజర్షి షా హర్షం వ్యక్తం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ సమాజంలో ఎదురయ్యే అవాంఛనీయ సంఘటనలను ఎదుర్కోవడానికి బాలికలకు శారీరక దృఢత్వంతో పాటు మానసిక ధైర్యం అత్యవసరమని పేర్కొన్నారు. జిల్లావ్యాప్తంగా ఉన్న 130కి పైగా జిల్లా పరిషత్, కేజీబీవీ, మోడల్, ఆశ్రమ పాఠశాలల్లో సుమారు మూడు నెలల పాటు ఈ శిక్షణను సమర్థవంతంగా నిర్వహించామని ఆయన తెలిపారు. ముఖ్యంగా కేంద్ర ప్రభుత్వ పి.ఎం. శ్రీ పథకం కింద ఎంపికైన 24 పాఠశాలల్లో అత్యధికంగా 72 సెషన్ల పాటు, ఇతర ఉన్నత పాఠశాలల్లో 33 సెషన్ల పాటు నిపుణులైన శిక్షకుల ద్వారా మెళకువలను నేర్పించినట్లు వివరించారు. విద్యార్థినులు కేవలం పుస్తక జ్ఞానానికే పరిమితం కాకుండా, 'ధైర్యే సాహసే లక్ష్మి' అన్న నినాదంతో ఆత్మవిశ్వాసాన్ని పెంపొందించుకోవాలని కలెక్టర్ ఆకాంక్షించారు. ఈ శిక్షణ ద్వారా బాలికలు ఆకస్మిక దాడుల నుండి తమను తాము కాపాడుకోవడమే కాకుండా, పరిసరాల పట్ల నిరంతరం అప్రమత్తంగా ఉండే అవగాహనను పొందారని ఆయన అన్నారు. విద్యార్థినుల నుంచి వచ్చిన విశేష స్పందనను చూస్తుంటే, భవిష్యత్తులో వారు ఎలాంటి సవాళ్లనైనా ఎదుర్కొనే శక్తిని సాధించారని నమ్మకం కలుగుతోందని, బాలికల సాధికారతకు ఇలాంటి కార్యక్రమాలు నిరంతరం దోహదపడతాయని కలెక్టర్ ఈ ప్రకటనలో స్పష్టం చేశారు.

# జాతీయ వేదికపై మరోసారి విరాజిల్లిన నిర్మల్ జిల్లా ఖ్యాతి.

**జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు.**

**ఢిల్లీ వేదికగా స్వీకరించిన జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, అధికారులు.**

**నిర్మల్ ప్రజాబలం ప్రతినిధి:**నిర్మల్, మార్చి:28 జాతీయ వేదికపై మరోసారి నిర్మల్ జిల్లా ఖ్యాతి ప్రజరిల్లింది. జిల్లాకు రెండు ప్రతిష్టాత్మక స్కాచ్ అవార్డులు ద దక్కాయి. వివిధ జిల్లా శాఖల ఆధ్వర్యంలో చేపట్టిన వినూత్న కార్యక్రమాలకు గాను స్కాచ్ అవార్డ్ లు నిర్మల్ జిల్లా సొంతం చేసుకుంది. ఢిల్లీ వేదికగా జరిగిన ఈ అవార్డులను జిల్లా కలెక్టర్ అభిలాష అభినవ్, సంబంధిత శాఖలతో కలిసి స్వీకరించారు. నిర్మల్ జిల్లాకే తలమానికమైన కొయ్య బొమ్మల పరిరక్షణ, చారిత్రాత్మక వారసత్వాన్ని భావితరాలకు అందించాలనే సంకల్పంతో.. కొయ్య బొమ్మల తయారీకి ఉపయోగించే పొనికి కర్రల పెంపకం కోసం ఏర్పాటు చేసిన పొనికి వనానికి గాను లభించిన జాతీయస్థాయి స్కాచ్ అవార్డును జిల్లా గ్రామీణాభివృద్ధి సంస్థ అధికారి విజయలక్ష్మితో కలిసి స్వీకరించారు. జిల్లాలో అమ్మరక్షిత అనే వినూత్న కార్యక్రమం ద్వారా మాతృత్వ మరణాలు తగ్గించినందుకు లభించిన మరో స్కాచ్ అవార్డును వైద్యరోగ్య శాఖ అధికారి రాజేందర్ తో కలిసి కలెక్టర్ స్వీకరించారు. అవార్డు స్వీకరణ అనంతరం కలెక్టర్ మాట్లాడుతూ, మరోసారి జిల్లాకు జాతీయ వేదికలో అవార్డు రావడం ఎంతో గొప్ప విషయమని పేర్కొన్నారు. అధికారుల ఉత్తమ పనితీరుతో ప్రత్యేక కార్యక్రమాలు అమలు చేసి, అవార్డు సాధనలో కృషి చేసిన అధికారులు అందరికీ ఈ సందర్భంగా కలెక్టర్ శుభాకాంక్షలు తెలియజేశారు.




# సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకటనారాయణమ్మ

ఖకర్నూలు , మార్చి 28 సరస్వతీ పుత్రులు పద్మశ్రీ డాక్టర్ పుట్టపర్తి నారాయణాచార్యులు అని జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ ఆయన జన్మదిన సందర్భంగా పేర్కొన్నారు. శనివారం ఉదయం కలెక్టరేట్ మినీ కాన్ఫరెన్స్ హాల్ లో పుట్టపర్తి నారాయణాచార్యుల జన్మదిన వేడుకలలో జిల్లా రెవెన్యూ అధికారి సి.వెంకట నారాయణమ్మ పాల్గొని నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా డిఆర్ఓ మాట్లాడుతూ...పుట్టపర్తి నారాయణాచార్యులు కవిగా, పండితునిగా, అవధానిగా, విమర్శకునిగా, వ్యాఖ్యాతగా, వక్తగా, అనువాదకునిగా, వాగ్గేయకారునిగా అనేక సాహిత్య ప్రక్రియలలో గొప్ప పాత్ర పోషించారు. తెలుగు సాహితీ జగత్తులో ఒక తారాజువ్వలాంటివారు. తెలుగు సాహిత్యం గర్వించదగ్గ మహోన్నత సాహితీ శిఖరం పుట్టపర్తి నారాయణాచార్యులు. అందుకే వారు వ్రాసిన రచన " శివతాండవం " లో పదాలు శివతాండవంలా ఉంటాయని , భావం శివుని సుందర లాస్యంగా ఉంటుందని ఆ కాలంలో అందరూ కొనియాడారని తెలిపారు.

హృషికేశ్ లో నారాయణ ఆచార్యులను స్వామి శివానంద సరస్వతి ×"సరస్వతీ పుత్ర"× అనే బిరుదును ప్రసాదించారు. భారత ప్రభుత్వం వీరిని "పద్మశ్రీ" బిరుదుతో సత్కరించి గౌరవించింది. ఎన్నో విశ్వవిద్యాలయాలు వీరిని గౌరవ డాక్టరేట్ తో సత్కరించాయి అని డిఆర్ఓ తెలియజేశారు.

ఈ సందర్భంగా సీఈవో సెట్ కూర్ వేణుగోపాల్ మాట్లాడుతూపుట్టపర్తి నారాయణాచార్యులు 1914 మార్చి 28 వ తేదీ నాడు అనంతపురం వద్ద గల చియ్యేడు అనే గ్రామంలో జన్మించారు అని చిన్న తనంలోనే రామాయణ, భాగవత, భారత ఇతిహాసాలను ఆకళింపు చేసుకున్నారు , సంగీతం, భరత నాట్యం నేర్చుకొని నాటకాలలో స్త్రీ పాత్రలు పోషించారు అని అన్నారు.

12 సంవత్సరాల వయస్సు లోనే ×"పెనుగొండ లక్ష్మి"× అనే పద్య కావ్యం రచించారు. 15 భాషలను నేర్చుకోవడమే కాకుండా వాటన్నింటిలో పాండిత్యాన్ని పొందారు , బహుభాషా కోవిదుడు, సరస్వతీ పుత్రుడు పుట్టపర్తి నారాయణాచార్యులు. వారు వ్రాసిన "శివ తాండవం" ప్రాఖ్యాతి గాంచింది అని తెలిపారు.




# పదవ తరగతి పరీక్ష కేంద్రాన్ని తనఖీ చేసిన జిల్లా కలెక్టర్



జయశంకర్ భూపాలపల్లి.మార్చ్ 28, జయశంకర్ భూపాలపల్లి జిల్లా కేంద్రంలోని జడ్పి హెచ్ఎస్ పాఠశాలలో నిర్వహిస్తున్న 10వ తరగతి పరీక్ష కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రాహుల్ శర్మ శనివారం ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఈ సందర్భంగా చీఫ్ సూపరింటెండెంట్ లక్ష్మి ప్రసన్నను పరీక్షలకు హాజరైన విద్యార్థుల సంఖ్య వివరాలు అడిగి తెలుసుకున్నారు. పరీక్షా కేంద్రంలో మొత్తం 200 మంది రెగ్యులర్ విద్యార్థులు, 3 మంది ప్రైవేట్ విద్యార్థులు పరీక్షలు రాస్తున్నారని, శనివారం నిర్వహించిన గణితం పరీక్షకు మొత్తం 203 మంది విద్యార్థులు హాజరైనట్లు అధికారులు తెలిపారు. అలాగే, పరీక్ష కేంద్రంలో ఏర్పాటు చేసిన ఆరోగ్య శిభిరాన్ని పరిశీలించిన కలెక్టర్, అందుబాటులో ఉన్న మందులు, చికిత్సలపై వివరాలు తెలుసుకున్నారు. విద్యార్థులకు ఎలాంటి అస్వస్థత కలిగితే వెంటనే వైద్య సేవలు అందించేందుకు అవసరమైన అత్యవసర మందులతో పాటు ఓఆర్ఎస్ ప్యాకెట్లు సిద్ధంగా ఉంచినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో ఎంపీడీఓ నాగరాజు, డిపార్ట్మెంటల్ అధికారి లక్ష్మి తదితరులు పాల్గొన్నారు.

# జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు



నిర్మల్, మార్చి:28 జిల్లా యువజన, క్రీడల శాఖ ఆధ్వర్యంలో జిల్లా స్థాయి క్రీడా పాఠశాల ఎంపిక పోటీలు స్థానిక ఎన్.టీ.ఆర్ మినీ స్టేడియంలో శనివారం నిర్వహించబడ్డాయి. ఈ పోటీలలో జిల్లాలోని వివిధ మండలాల నుండి సుమారు 60 మంది విద్యార్థులు ఉత్సాహంగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా క్రీడా ప్రతిభను గుర్తించి, ఉత్తమ విద్యార్థులను ఎంపిక చేయడం జరిగిందని అధికారులు తెలిపారు. యువతలో క్రీడల పట్ల ఆసక్తి పెంపొందించడమే లక్ష్యంగా ఇటువంటి కార్యక్రమాలు నిర్వహిస్తున్నామని పేర్కొన్నారు. ఈ కార్యక్రమంలో డీ.వై.ఎస్.ఓ శ్రీకాంత్ రెడ్డి, ఎస్.జి.ఎఫ్ సెక్రటరీ రవీందర్ గౌడ్, పీడీ రమణారావ్, పీఈటీ భోజన్న, పీడీలు లక్ష్మణ్, సత్తయ్య, ఎం. సత్యనారాయణ, కె. శ్రీనివాస్, ఆర్. వెన్నెల, శారదా, సంజు రాథోడ్, కవిత, వంశీధర్, నచ్చేందర్, దేవేందర్ తదితరులు పాల్గొన్నారు.


# పేరంట్స్ ను చూసుకోకపోతే జీతం కట్

హైదరాబాద్, మార్చి 28 కన్నవారిని కంటికి రెప్పలా చూసుకోవాల్సిన బాధ్యతను విస్మరిస్తున్న పిల్లలకు బుద్ధి చెప్పేలా తెలంగాణ ప్రభుత్వం కీలక నిర్ణయం తీసుకుంది. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సారథ్యంలో తెలంగాణ ఎంప్లాయిస్ అకౌంటబిలిటీ అండ్ మానిటరింగ్ ఆఫ్ పేరెంటల్ సపోర్ట్ బిల్లును రూపొందిస్తోంది. తల్లిదండ్రుల పోషణను నిర్లక్ష్యం చేసే ఉద్యోగుల వేతనాల నుంచి నేరుగా కోత విధించి, ఆ మొత్తాన్ని తల్లిదండ్రుల ఖాతాల్లో జమ చేయడమే ఈ బిల్లు ప్రధాన ఉద్దేశం. బాధ్యతను మరిచిన వారికి ఆర్థికంగా కఠిన శిక్ష విధించడం ద్వారా కుటుంబ వ్యవస్థను బలోపేతం చేయాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ చట్టం ప్రకారం, తమ పిల్లలు తమను పట్టించుకోవడం లేదని తల్లిదండ్రులు అధికారులకు ఫిర్యాదు చేస్తే, విచారణ అనంతరం సదరు ఉద్యోగి వేతనం నుంచి 15 శాతం గరిష్టంగా రూ. 10,00 కోత విధిస్తారు. ఈ మొత్తాన్ని ఎటువంటి మధ్యవర్తులు లేకుండా నేరుగా తల్లిదండ్రుల బ్యాంకు ఖాతాల్లోనే జమ చేసేలా యంత్రాంగాన్ని ఏర్పాటు చేస్తున్నారు. దీనివల్ల వృద్ధులు కోర్టులు, కార్యాలయాల చుట్టూ తిరగాల్సిన అవసరం ఉండదు. ఒకవేళ ఒకే తల్లిదండ్రులకు ఇద్దరు ముగ్గురు సంతానం ఉండి, వారంతా ఉద్యోగులైతే.. ఆ కోత మొత్తాన్ని అందరి జీతాల నుంచి సమానంగా వసూలు చేస్తారు. తల్లిదండ్రులకు కనీస అవసరాలైన ఆహారం, వస్త్రాలు, నివాసం కల్పించకపోవడం లేదా అనారోగ్య సమయంలో వైద్య ఖర్చులు భరించకపోవడాన్ని ప్రభుత్వం నిర్లక్ష్యంగా పరిగణిస్తుంది. వేధింపులకు గురిచేసినా, ఒంటరిగా వదిలేసినా ఈ చట్టం కింద చర్యలు ఉంటాయి. అయితే, తల్లిదండ్రులకు సొంతంగా పెన్షన్, అద్దెలు లేదా ఇతర స్థిరమైన ఆదాయ మార్గాలు ఉంటే ఈ నిబంధనలు వర్తించవు. కేవలం పూర్తిస్థాయిలో పిల్లలపై ఆధారపడి ఉండి, నిరాదరణకు గురయ్యే వృద్ధులకు మాత్రమే ఇది వర్తిస్తుంది. ఈ బిల్లులోని మరో విశేషం ఏమిటంటే, ఇది కేవలం ప్రభుత్వ ఉద్యోగులకే పరిమితం కాదు. ప్రైవేటు రంగంలో పనిచేసేవారు, ఐటీ ఉద్యోగులు, చివరికి ప్రజాప్రతినిధులకు కూడా ఈ చట్టం వర్తిస్తుందని ప్రభుత్వం స్పష్టం చేసింది. సాధారణంగా ప్రభుత్వ నిబంధనలు కేవలం ప్రభుత్వ రంగంపైనే ప్రభావం చూపుతాయి, కానీ తెలంగాణ సర్కార్ సామాజిక బాధ్యత దృష్ట్యా అన్ని వర్గాల వృద్ధులకు ఆర్థిక భరోసా కల్పించాలని ఈ విస్తృత నిర్ణయం తీసుకుంది. ప్రస్తుత ఆధునిక జీవనశైలిలో, ముఖ్యంగా పట్టణీకరణ పెరిగాక వృద్ధ తల్లిదండ్రులను భారంగా భావించే ధోరణి పెరుగుతోంది. గతంలో అస్సాం వంటి రాష్ట్రాల్లో ఇలాంటి చట్టం ఉన్నప్పటికీ, తెలంగాణ ప్రభుత్వం దీనిని మరింత పటిష్టంగా అమలు చేయాలని నిర్ణయించింది. కన్నవారి త్యాగాలను మర్చిపోయి వారిని వదిలేస్తున్న వారికి ఇది ఒక గట్టి హెచ్చరిక. ఈ చట్టం కేవలం శిక్షగా మాత్రమే కాకుండా, ప్రతి ఒక్కరిలో సామాజిక మరియు నైతిక బాధ్యతను పెంచే ఒక విప్లవాత్మక అడుగుగా నిలవనుంది

# 105 మొబైల్ ఫోన్లు బాధితులకు తిరిగి అందజేత.

## జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ .

**ఆదిలాబాద్ ప్రజాబలం ప్రతినిధి:** ఆదిలాబాద్, మార్చి : 28 మొబైల్ ఫోన్ లేనిదే ఎలాంటి పని జరగని ఈ అధినాతన సమాజంలో మనకు అత్యంత విలువైనది, తక్కువ సమయంలో ఎక్కువ పని చేసే సాంకేతిక పరికరం మొబైల్ ఫోన్. మొబైల్ ఫోన్లో అన్ని వివరాలు, అన్ని జ్ఞాపకాలు, అన్ని లావాదేవీలకు సంబంధించిన అప్లికేషన్లు ఉంటాయి, సాధారణంగా ప్రజలు మొబైల్ ఫోన్లు పోగొట్టుకోవడం, దొంగలించబడటం జరుగుతుంది. పోగొట్టుకున్న వాటిని పొందాలంటే, బాధితులు వెంటనే ఫ్రబిబిజూబ://లిలిలి.ఇవతితీ.ఐనీల.తిని అనే వెబ్సైట్ లో లేదా దగ్గర్లో ఉన్న పోలీస్ స్టేషన్లో సంప్రదించాలని జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ తెలియజేశారు. ఆదిలాబాద్ జిల్లా నందు ఇలా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి సంపాదించడం కోసం జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ప్రత్యేకంగా రికవరీ బృందాన్ని ఏర్పాటు చేశారని, ఇలా జిల్లా ఎస్పీ ఆదేశాలతో వీరు గత 30 రోజుల వ్యవధిలో దాదాపు వివిధ రాష్ట్రాల నుండి జిల్లాల నుండి బాధితులు పోగొట్టుకున్నటువంటి, దొంగలించబడినటువంటి 105 మొబైల్ ఫోన్ లను తిరిగి రాబట్టడం జరిగింది. జిల్లా ఎస్పీగా బాధ్యతలు స్వీకరించిన మొదటి రోజు నుండి ఇప్పటివరకు ఒక సంవత్సర కాలంలో 1100 మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టడం జరిగింది. ఇలా ఇంత మొత్తంలో రాబట్టడం జిల్లా చరిత్రలోనే ప్రథమం, మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న బాధితులు దాదాపు మధ్యతరగతి కుటుంబీకులు, బీదవారు వారు ఎంతగానో కష్టపడి కొనుక్కున్న మొబైల్ ఫోన్ ను తిరిగి వారికి అందజేయాలని సదుద్దేశంతో జిల్లా ఎస్పీ అఖిల్ మహాజన్ ఈ బృందాన్ని ఏర్పాటు చేయడం జరిగింది. ముఖ్యంగా మొబైల్ ఫోన్




దొంగతనాలు జరిగే ప్రాంతాలు రైతు బజార్, రిమ్స్, రైల్వే స్టేషన్, బస్టాండ్, ఇళ్లలో దొంగతనాలు, బంధువులకు ఫోన్ చేస్తానంటూ ఫోన్ తస్కరించడం లాంటివి జరుగుతున్నాయని వాటి వల్ల అప్రమత్తంగా ఉండాలని జాగ్రత్తలు పాటించాలని తెలిపారు. మొబైల్ ఫోన్లను తిరిగి ఇచ్చే క్రమంలో స్థానిక పోలీస్ హెడ్ క్వార్టర్స్ సమావేశం మందిరంలో ఆదిలాబాద్ జిల్లాలో మొబైల్ ఫోన్లను పోగొట్టుకున్న, చోరీకి గురైనటువంటి బాధితులకు 105 మొబైల్ ఫోన్లు (దాదాపు 15.8 లక్షల విలువ చేసే ) వివిధ ప్రాంతాల నుండి తెప్పించి బాధితులకు తిరిగి అందజేయడం జరిగింది. ఈ సందర్భంగా పోగొట్టుకున్న మొబైల్ ఫోన్లను తిరిగి అందుకున్న బాధితులు సంతోషం వ్యక్తం చేస్తూ, జిల్లా ఎస్పీకి ప్రత్యేక ధన్యవాదాలు కృతజ్ఞతలు తెలిపారు. ఈ ప్రక్రియ నిరంతరం కొనసాగుతుందని ప్రతి నెల రోజుల లో పోగొట్టుకున్నటువంటి మొబైల్ ఫోన్లను తిరిగి రాబట్టి బాధితులకు అందజేయడం జరుగుతుందని హామీ ఇచ్చారు. బాధితులు మొబైల్ ఫోన్లు పోగొట్టుకున్న వెంటనే దగ్గర్లో ఉన్న సంబంధిత పోలీస్ స్టేషన్ లో సంప్రదించాలని తెలిపారు. మొబైల్ ఫోన్ దుకాణాల యజమానులు, రిపేరింగ్ దుకాణాల యజమానులు, మొబైల్ ఫోను కొనే ముందు మొబైల్ ఫోన్ యజమాని అనుమతి సరైన పత్రాలు తీసుకోవాలి, దొంగ మొబైల్ ఫోన్లు కొన్న ఎడల వారిపై చట్టప్రకారం చర్యలు తీసుకోబడతాయని హెచ్చరించారు. ముఖ్యంగా రాబట్టిన మొబైల్ ఫోన్లు ఉత్తర భారతదేశంలో ఉండటం వాటిని ప్రత్యేక బృందం ఆధ్వర్యంలో తిరిగి రాబట్టడం జరిగిందని తెలిపారు. మొబైల్ దొంగలను పట్టుకోవడానికి ప్రత్యేక బృందం ఏర్పాటు చేయడం జరిగిందని. దొంగలించిన పడిన మొబైల్ ఫోన్ల కేసులు నమోదు చేయడం జరుగుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అదిలాబాద్ డి.ఎస్.పి ఎల్ జీవన్ రెడ్డి, టూ టౌన్ ఇన్స్పెక్టర్ నాగరాజు, ప్రత్యేక బృందం సభ్యులు ఆర్ఎస్ఐ పి గోపి కృష్ణ, ఎం ఎ రియాస్, మజీద్, త్రిశూల్, అన్వేష్ సిబ్బంది తదితరులు పాల్గొన్నారు.

# కనిష్టస్థాయికి చేరిన రూపాయి

భారత ఆర్థిక వ్యవస్థకు కీలకమైన కరెన్సీ మార్కెట్లో భారీ కుదుపు చోటు చేసుకుంది. అంతర్జాతీయంగా నెలకొన్న భౌగోళిక రాజకీయ ఉద్రిక్తతలు, ముఖ్యంగా పశ్చిమాసియాలో ముదురుతున్న యుద్ధ వాతావరణం భారత రూపాయిని కోలుకోలేని దెబ్బ తీశాయి. కొన్ని రోజులుగా ఒత్తిడికి లోనవుతున్న రూపాయి, శుక్రవారం ట్రేడింగ్లో గతంలో ఎన్నడూలేని విధంగా అత్యంత కనిష్ట స్థాయికి పడిపోయి ఇన్వెస్టర్లను ఆందోళనలోకి నెట్టింది. అంతర్ బ్యాంక్ విదేశీ మారకపు మార్కెట్ ట్రేడింగ్లో రూపాయి విలువ భారీగా క్షీణించింది. ఒక దశలో డాలర్తో పోలిస్తే 94. 84వద్ద ఆల్టైమ్ కనిష్ట స్థాయిని తాకింది. ఈ ట్రేడింగ్ సెషన్లో రూపాయి 94. 18 వద్ద బలహీనంగా ప్రారంభమై, క్రమంగా పతనం అవుతూ 94. 50 మార్కును దాటి, చివరకు 94. 8125 వద్ద ముగిసింది.

# ముదురుతున్న ఎండలు

ఏపీలో వేసవి తాపం అప్పుడే పీక్ స్టేజ్కు చేరుతోంది. మార్చి నెల ముగియకముందే సూర్యుడు తన ప్రతాపాన్ని చూపిస్తున్నాడు. పలు జిల్లాల్లో ఎండ తీవ్రత పెరగనుందని, ఈ మేరకు 41 మండలాల్లో వడగాలులు వీచే అవకాశం ఉందని రాష్ట్ర విపత్తుల నిర్వహణ సంస్థ హెచ్చరించింది. విపత్తుల నిర్వహణ సంస్థ అంచనా ప్రకారం.. 9 మండలాల్లో తీవ్ర వడగాలులు, మరో 32 మండలాల్లో సాధారణ వడగాలులు వీస్తాయి. ముఖ్యంగా పార్వతీపురం మన్యం, అల్లూరి సీతారామరాజు, కాకినాడ, తూర్పుగోదావరి, మరియు ఎన్టీఆర్ జిల్లాల్లోని పలు మండలాలపై ఎండల ప్రభావం ఎక్కువగా ఉంటుంది. కొన్ని ప్రాంతాల్లో 40 నుండి 42లీఅ వరకు ఉష్ణోగ్రతలు నమోదయ్యే అవకాశం ఉంది.. ఉదయం 11 గంటల నుండి సాయంత్రం 4 గంటల వరకు అత్యవసరమైతే తప్ప బయటకు వెళ్లవద్దని హెచ్చరించారు. బయటకు వెళ్లాల్సి వస్తే గొడుగు, లేదా టోపీ పెట్టుకొని వెళ్లాలని తెలిపారు. వృద్ధులు, గర్భిణులు, బాలింతలు, చిన్నపిల్లల విషయంలో తగు జాగ్రత్తలు తీసుకోవాలని పేర్కొన్నారు.

## తీర్మానం సరే... నిధుల సంగతేంటీ

రాజధాని అమరావతి చట్టబద్ధత కోసం అసెంబ్లీలో తీర్మానం చేయడం హర్షణీయమని పేర్కొంటూనే, నిధుల విషయంలో కేంద్ర ప్రభుత్వం చేస్తున్న మోసంపై ఏపీ పీసీసీ అధ్యక్షురాలు వైఎస్ షర్మిల కూటమి ప్రభుత్వాన్ని నిలదీశారు. భవిష్యత్తులో జగన్ వంటి నేతలు వచ్చినా రాజధానిని మార్చలేని విధంగా సెక్షన్ 5 సవరణ కోరడం మంచిదేనని, అయితే విభజన చట్టంలోని సెక్షన్ 94(3) ప్రకారం కేంద్రం నుంచి రావాల్సిన నిధులపై ఎందుకు మౌనంగా ఉన్నారని ఆమె ప్రశ్నించారు. కేవలం గెజిట్తోనే అమరావతి నిర్మాణం పూర్తవుతుందా అని ఆమె ప్రశ్నించారు. విభజన చట్టం ప్రకారం ఆంధ్రప్రదేశ్ నూతన రాజధాని నిర్మాణ బాధ్యత పూర్తిగా కేంద్రానిదేనని షర్మిల గుర్తు చేశారు. సెక్షన్ 94(3డి) కింద రాజధాని కోసం కేంద్రం ఎంత నిధులైనా ఇవ్వాల్సిందేననే నిబంధన ఉందని, ఈ హక్కును వదులుకుని కేవలం అప్పుల కోసం కేంద్రం ముందు ఎందుకు రాజీపడుతున్నారని విమర్శించారు. కేంద్రం విభజన చట్టానికి తూట్లు పొడుస్తుంటే, అసెంబ్లీ వేదికగా కేంద్రానికి వ్యతిరేకంగా నిధుల కోసం తీర్మానం ఎందుకు చేయడం లేదని ఆమె నిలదీశారు. గతంలో ప్రధాని మోదీ ఇచ్చిన 'చెంబుడు నీళ్లు, తట్టెడు మట్టి'తోనే రాజధానిని సరిపెట్టుకుందామా అని షర్మిల ఘాటుగా ప్రశ్నించారు. బీజేపీ ఇచ్చే అరకొర నిధులను గొప్ప ప్రసాదంగా భావించి సంతృప్తి చెందాలా అని ప్రశ్నిస్తూ.. అమరావతి నిర్మాణానికి అవసరమైన లక్ష కోట్ల రూపాయల భారాన్ని ప్రజల నెత్తిపై వేయడం ఎంతవరకు న్యాయమని అడిగారు. కేంద్రం ఇచ్చే ముష్టి నిధులతో కాకుండా, చట్టబద్ధంగా రావాల్సిన నిధులపై పోరాడాలని ఆమె హితవు పలికారు. కాంగ్రెస్ పార్టీ పక్షాన సంధిస్తున్న ఈ ప్రశ్నలపై కూటమి ప్రభుత్వం రాష్ట్ర ప్రజలకు అసెంబ్లీ వేదికగా సమాధానం చెప్పాలని షర్మిల డిమాండ్ చేశారు. కేవలం అప్పులు ఇప్పిస్తే చాలని రాజీపడకుండా, విభజన హామీల అమలు కోసం కేంద్రంపై ఒత్తిడి తీసుకురావాలని ఆమె స్పష్టం చేశారు. రాజధాని విషయంలో కేవలం చట్టబద్ధత మాత్రమే సరిపోదని, దానికి అవసరమైన ఆర్థిక వనరులను కేంద్రం నుంచి రాబట్టడంలో ప్రభుత్వం విఫలమవుతోందని ఆమె విమర్శించారు.

## ఏపీకి అమరావతే రాజధాని

విజయవాడ, మార్చి 28 ఆంధ్రుల కలల రాజధాని అమరావతికి పూర్తి స్థాయి చట్టబద్ధత కల్పించే దిశగా ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం ఒక చారిత్రాత్మక నిర్ణయాన్ని తీసుకుంది. ఏపీకి అమరావతే రాజధాని అని శనివారం అసెంబ్లీ సాక్షిగా ప్రభుత్వం అధికారికంగా ప్రకటించింది. ఈ మేరకు ప్రత్యేకంగా సమావేశమైన అసెంబ్లీలో తీర్మానం ప్రవేశ పెట్టింది. ఈ తీర్మానంపై మాట్లాడిన నేతలు రైతుల త్యాగాలను గుర్తు చేసుకున్నారు. వైసీపీ హయాంలో జరిగిన పరిణామాలపై విమర్శలు చేశారు. ఆంధ్రప్రదేశ్ అసెంబ్లీ ప్రత్యేక సమావేశం శనివారం ఉదయం ప్రారంభమైంది. సరిగ్గా ఉదయం 11 గంటల 11 నిమిషాలకు ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు రాజధాని అమరావతి తీర్మానాన్ని సభలో ప్రవేశ పెట్టారు. ఈ తీర్మానంపై సుమారు నాలుగు గంటల పాటు చర్చ జరగనుంది. డిప్యూటీ సీఎం పవన్ కల్యాణ్, మంత్రి నారా లోకేష్ సహా 20 మందిపైగా సభ్యులు చర్చలో పాల్గొంటున్నారు. ముందుగా స్పీకర్ అయ్యన్న పాత్రుడు మాట్లాడుతూ... ఈ సమావేశం ఐదున్నర కోట్ల ఆంధ్రుల ఆకాంక్షకు ప్రతి రూపమని పేర్కొన్నారు. రాష్ట్ర ప్రగతికి ఎదురయ్యే సవాళ్లను శాశ్వతంగా తొలగించే పవిత్ర యజ్ఞం ఈ సమావేశంలో మొదలైందని ఆయన కామెంట్ చేశారు. ఈ చారిత్రాత్మక సమావేశానికి 11 మంది వైసీపీ సభ్యులు వస్తారని ఆశించామని కానీ చేసిన తప్పును ఒప్పుకునే ధైర్యం లేక వారు రాలేదని స్పీకర్ విమర్శించారు.రాజధాని నిర్మాణం కోసం 29 వేల మంది రైతులు తమ ప్రాణప్రదమైన 34, 400 ఎకరాల భూములను స్వచ్ఛందంగా విరాళంగా ఇచ్చారని మంత్రి నారాయణ గుర్తు చేశారు. 2015 జనవరి 1న ల్యాండ్ పూలింగ్ నోటిఫికేషన్ ఇవ్వగా, ఫిబ్రవరి నాటికే రైతులు భూములను అప్పగించారని ఆయన తెలిపారు. వైసీపీ నాయకుల ఎన్ని దుష్ప్రచారాలు చేసినా రైతులు ఎక్కడా తలొగ్గలేదని కొనియాడారు.వైసీపీ పాలనాకాలంలో రాజధాని అమరావతి విషయంలో జరిగిన రాజకీయ పరిణామాలతో అప్రమత్తమైన కూటమి ప్రభుత్వం ఈ నిర్ణయం తీసుకుంది 2019లో అధికారంలోకి వచ్చిన వైసీపీ ప్రభుత్వం మూడు రాజధానుల పేరుతో అమరావతిని పూర్తిగా విస్మరించింది.

# ఏప్రిల్ 2న పార్లమెంట్ ముందుకు రాజధాని బిల్లు

విజయవాడ, మార్చి 28 భారత్లో రాష్ట్రాల రాజధానులు ఎలా నిర్ణయమవుతాయి? ఈ ప్రశ్న చాలా మందికి సందేహం కలిగిస్తుంది. ముఖ్యంగా ఆంధ్రప్రదేశ్ విషయంలో గత 12 సంవత్సరాలుగా ఈ అంశం రాజకీయ, న్యాయపరమైన, ఆర్థిక సమస్యగా మారింది. చంద్రబాబు ప్రభుత్వం ఆంధ్రప్రదేశ్ రీఆర్గనైజేషన్ యాక్ట్ 2014ని సవరించి అమరావతిని రాజధానిగా చట్టపరంగా నిర్ధారించాలని ప్రయత్నం చేస్తోంది. అసలు రాజధాని నిర్ణయాధికారం ఎవరిది, ఏపీ పరిస్థితులేంటీ, చట్ట సవరణద్వారా ఎలాంటి రక్షణ దక్కుతుంది, భవిష్యత్ ప్రభుత్వాలకు అధికారం ఉండదా అన్న మౌలిక విషాయాలు తెలుసుకుందాం. ఒక రాష్ట్ర రాజధాని ఎక్కడ ఉండాలి అనేది రాజ్యాంగంలో స్పష్టంగా లేదు. రాజ్యాంగంలోని ఏడో షెడ్యూల్లోని స్టేట్ లిస్ట్ (లిస్ట్ ఎ)లో లా అండ్ ఆర్డర్, పబ్లిక్ హెల్త్ , భూమి, పరిపాలన వంటి అంశాలు రాష్ట్రాల అధికారాల జాబితాలోకే వస్తాయి. కాబట్టి రాష్ట్ర మంత్రివర్గమే రాజధానిపై నిర్ణయం తీసుకునే అధికారం కలిగి ఉంది. ఆ తర్వాత రాష్ట్ర శాసనసభ ఆమోదం పొందాలి. కానీ ఒక రాష్ట్రం కొత్తగా ఏర్పడినప్పుడు లేదా విభజించినప్పుడు పార్లమెంటుకు జోక్యం చేసుకునే అవకాశం ఏర్పడుతుంది.

రాజ్యాంగంలోని ఆర్టికల్ 3 ప్రకారం పార్లమెంట్ కొత్త రాష్ట్రాలు ఏర్పాటు చేయవచ్చు, సరిహద్దులు మార్చవచ్చు, ప్రత్యేక నిబంధనలు చేర్చవచ్చు. ఆ ప్రత్యేక నిబంధనలు అనే వెసులుబాటు ద్వారానే రీఆర్గనైజేషన్ సమయంలో రాజధాని ఏర్పాటు కేంద్రం-రాష్ట్రం ఇద్దరి డొమైన్ అవుతుంది. చట్టంలోని సెక్షన్ 5లో "ఆంధ్రప్రదేశ్, తెలంగాణ రెండింటికీ హైదరాబాద్ 10 సంవత్సరాల వరకు సంయుక్త రాజధానిగా ఉంటుంది" తర్వాత తెలంగాణకు రాజధాని అవుతుంది. ఈలోగా ఏపీ కొత్త రాజధాని ఏర్పాటు చేసుకోవాలి అని మాత్రమే ఉంది. అందుకు శివరామకృష్ణన్ కమిటీ అధ్యయనం చేసి రాష్ట్ర ప్రభుత్వానికి నివేదిక ఇస్తుందని మాత్రమే చెప్పింది. కానీ ఎక్కడ ఉండాలి, ఎప్పుడు ఏర్పాటు చేయాలి అనేది స్పష్టం చేయలేదు. పార్లమెంట్ "బిష్ట్రవతీవ బష్ట్రజీశ్రీశ్రీ ఎవ జీ నివలి ఇజీజూతిబిజీశ్రీ" అని చెప్పి స్థలం, నిర్మాణం, టైమ్లైన్ ఏం నిర్దేశించలేదు. ఇది రాష్ట్రానికే స్వేచ్ఛ ఇచ్చినట్లు అనిపించినా, అదే రాష్ట్ర రాజధానిపై వివాదానికి లీగల్ వాక్యూమ్ ఏర్పరచింది. 2014 నుంచి 2024 వరకు హైదరాబాద్ తాత్కాలిక రాజధానిగా సాగింది. ఇది అడ్మినిస్ట్రేటివ్ కంటిన్యూటీ కోసం అవసరమైంది. 2015లో చంద్రబాబు నాయుడు ప్రభుత్వం అమరావతిని రాజధానిగా ప్రకటించింది. ల్యాండ్ పూలింగ్ ద్వారా భూములు సేకరించి, ప్రపంచ స్థాయి మెగా సిటీగా అభివృద్ధి చేయాలని ఆలోచన చేసింది. రాష్ట్రప్రభుత్వ ప్రణాళికలు, చంద్రబాబు ఇమేజ్పై నమ్మకంతో 33 వేల ఎకరాలు రైతులు స్వచ్ఛందంగా ఇచ్చారు. పెట్టుబడులు, ఉద్యోగాలు, అభివృద్ధి వస్తాయని ఆశాభావం వ్యక్తంచేశారు. 2019లో జగన్ మోహన్ రెడ్డి ప్రభుత్వం పరిపాలనా వికేంద్రీకరణ, సమాన అభివృద్ధి పేరుతో మూడు రాజధానుల ఆలోచన తీసుకొచ్చింది ? శాసన రాజధానిగా మాత్రమే అమరావతిని పరిమితం చేస్తూ, విశాఖపట్నం ఎగ్జిక్యూటివ్ కాపిటల్గా, కర్నూలు జ్యుడీషియల్ క్యాపిటల్గా ప్రతిపాదించింది. జగన్ ప్రభుత్వ నిర్ణయంపై రైతుల నుంచి తీవ్ర వ్యతిరేకత ఎదురైంది. నిరసనలూ, న్యాయపోరాటాలు జగన్ నిర్ణయం అమలవకుండా అడ్డుకున్నాయి. కానీ అమరావతి గ్రాండ్ ప్రాజెక్ట్ మాత్రం ఆగిపోయింది. ప్రపంచస్థాయి నగరంపై నమ్మకం సడలి ఇన్వెస్టర్లు వెనకడుగు వేసేలా చేసింది. తర్వాత మళ్లీ చంద్రబాబు నేతృత్వంలో ఎన్డీయే రెండోసారి ప్రభుత్వం ఏర్పడి అమరావతి ప్రాజెక్టు మళ్లీ పట్టాలెక్కించే ప్రయత్నం ప్రారంభమైంది. కానీ ఈ 10 సంవత్సరాలు ఆంధ్రప్రదేశ్ రాజధాని కేవలం అడ్మినిస్ట్రేటివ్ సమస్యే కాదు ? రాజకీయ, న్యాయపరమైన, సామాజిక సంఘర్షణగా మారింది. రైతులు, ఉద్యోగులు, పెట్టుబడిదారులు, రాజకీయ పార్టీలు అన్నీ ఈ అంశం చుట్టూ తిరుగుతున్నాయి. ప్రస్తుతం (2026 మార్చి) ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం రీఆర్గనైజేషన్ యాక్ట్ సెక్షన్ 5ని సవరించాలని కేంద్రానికి తీర్మానం పంపింది. "ఆంధ్రప్రదేశ్కు కొత్త రాజధాని ఉండాలి" అనే వాక్యాన్ని "అమరావతి వద్ద ఆంధ్రప్రదేశ్ రాజధాని ఏర్పాటు చేయాలి " అని మార్చాలని ప్రతిపాదించింది. ఈ తీర్మానం కేంద్రానికి పంపుతారు. ఆ తర్వాత పార్లమెంట్ చట్టం సవరిస్తుంది. ఇది అమరావతికి చట్టపరమైన బ్యాకింగ్ ఇస్తుంది.

ఎందుకు ఇప్పుడు?

అమరావతి ప్రాజెక్ట్ను పునరుద్ధరించడం, పెట్టుబడులు ఆకర్షించడం, అనిశ్చితి తొలగించడం, రైతులకు, ఉద్యోగులకు, బ్యూరోక్రసీకి స్పష్టమైన సంకేతం ఇవ్వడం కోసం. గతంలో పాలసీ మార్పులు జరిగాయి కాబట్టి ఇప్పుడు చట్టపరమైన భద్రత కావాలని ప్రభుత్వం భావిస్తోంది.రాజధాని ఏర్పాటును కేంద్ర చట్టమైన ఏపీ రీ ఆర్గనైజేషన్ యాక్ట్ 2014లో భాగం చేయడం ద్వారా భవిష్యత్లో రాష్ట్రం ఒంటరిగా రాజధానిని మార్చలేదు. పార్లమెంట్ సవరణ ద్వారా మాత్రమే మార్చాల్సి ఉంటుంది. దీనికి పార్లమెంటులో మెజారిటీ సభ్యుల ఆమోదం అవసరమౌతుంది. అంటే 2029 తర్వాత కొత్త ప్రభుత్వం రాజధాని మార్చాలనుకున్నా ఏకపక్ష అమలు కష్టతరం చేస్తుంది. భవిష్యత్ రాష్ట్ర ప్రభుత్వాలు రాజకీయంగా కేంద్రాన్ని ఒత్తిడి చేసి మళ్లీ సవరణ తీసుకురావచ్చు. కాబట్టి ఇది అమరావతిని "శాశ్వతం" చేయదు, కానీ మార్చడాన్ని రాజకీయంగా, న్యాయపరంగా క్లిష్టం చేస్తుంది. ఇది చట్టపరమైన స్థిరత్వం, పెట్టుబడిదారులకు నమ్మకం కల్పిస్తుంది. ఈ విషయంపై రెండు అభిప్రాయాలు ఉన్నాయి. ఒకటి రాజధాని నిర్ణయం రాష్ట్రం చేతుల్లో ఉండాలి, కేంద్రం చేతికి ఇవ్వడం సరికాదు. రెండోది ? రాజధాని విషయంలో దీర్ఘకాలిక స్థిరత్వం కావాలి. ప్రభుత్వాలు పదే పదే రాజధానిని మార్చడం వల్ల అభివృద్ధి ఆగిపోతుంది. కాబట్టి తాజా ప్రయత్నం తక్కువ ఫ్లెక్సిబిలిటీ ఇచ్చి ఎక్కువ స్థిరత్వం తీసుకొచ్చే ప్రయత్నంగా చెప్పుకోవచ్చు1966లో పంజాబ్ రీఆర్గనైజేషన్ యాక్ట్లో చండీగఢ్ను పంజాబ్, హర్యానా రెండింటికీ సంయుక్త రాజధానిగా చేశారు. అది కేంద్రపాలిత ప్రాంతంగా ఉంది. తర్వాత హర్యానా తన సొంత రాజధాని కట్టాలని ఆశించారు కానీ ఇప్పటి వరకు జరగలేదు. ఇతర రాష్ట్రాల్లో (ఛత్తీస్గఢ్, ఝార్ఖండ్, ఉత్తరాఖండ్ వంటివి) రాజధానులు రాష్ట్రాలే నిర్ణయించుకున్నాయి. అమరావతి విషయంలో కేంద్ర చట్టంలో స్పష్టంగా పేరు పెట్టడం ట్రెండ్ సెట్టింగ్ కావచ్చు.ఈ సవరణ రాష్ట్ర శాసన అధికారాలను పరిమితం చేస్తుందని కోర్టులో సవాలు చేయవచ్చు. ఇది న్యాయపరమైన వివాదంగా మారే అవకాశముంది. భవిష్యత్ ప్రభుత్వాలు ఈ నిర్ణయాన్ని వ్యతిరేకించి వారూ కేంద్రంలో పరపతితో మళ్లీ మార్పులు కోరవచ్చు. ప్రాంతీయ అసమానతలు ఉన్నాయంటూ (రాయలసీమ, ఉత్తరాంధ్ర) మళ్లీ ఈ అంశాన్ని రాజకీయం చేయొచ్చు. ఫెడరల్ వ్యవస్థలో కేంద్రం జోక్యం పెరుగుతోందనే వాదనలు వస్తాయి.ఆంధ్రప్రదేశ్ రాజధాని సమస్య ఒక సాధారణ అడ్మినిస్ట్రేటివ్ విషయం కాదు. ఇది రాజకీయ ఆకాంక్షలు, రైతుల ఆశలు, ఆర్థిక అభివృద్ధి, ఫెడరల్ సంబంధాలు అన్నింటినీ ముడిపెట్టిన సంక్లిష్టమైన అంశం. విభజన చట్టం-2014లోని ఓ సందిగ్ధాన్ని తొలగించే ప్రయత్నం చంద్రబాబు ప్రభుత్వం చేస్తోంది. భవిష్యత్తులో పాలసీ మార్పులను కష్టతరం చేస్తుంది. రాజధాని కేవలం ఒక నగరం కాదు ? అది రాష్ట్ర అభివృద్ధి, ఇన్వెస్టర్ల నమ్మకం, సమతుల్యత, స్థిరత్వానికి ముడిపడిన అంశం. దశాబ్దం పాటు అస్పష్టత తర్వాత ఆంధ్రప్రదేశ్ ఒక రాజకీయ నిర్ణయాన్ని చట్టపరమైన నిబద్ధతగా మార్చాలని ప్రయత్నం చేస్తోంది. ఇది విజయవంతమైతే రాష్ట్రానికి దీర్ఘకాలిక లాభం ఉంటుంది.

# సర్పంచుల శిక్షణా కార్యక్రమానికి వికారాబాద్ జిల్లా కలెక్టర్ దీపక్ తివారి



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 28 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** సర్పంచుల శిక్షణ కార్యక్రమానికి హాజరైన జిల్లా కలెక్టర్ దీపక్ తివారి,హాజరైనారు వారిని ఉద్దేశించి శిక్షణలో మీరు నేర్చుకున్న అంశాలు అన్నియు గ్రామాల అభివృద్ధికి దోహదపడే విధంగా మీరు ప్రయత్నం చేయాలని సూచించారు గ్రామసభలు బాగా నిర్వహించి ప్రణాళికలు తయారుచేసుకుని గ్రామాల అభివృద్ధికి ముందుకు వెళ్లాలని సూచించారు మొత్తము 175 మంది సర్పంచులు పాల్గొన్నారు తేదీ 23.03.2026 నుండి ఈరోజు వరకు అనగా 28.03.2026శిక్షణ కార్యక్రమము డిపిఆర్సి బిల్డింగ్ మాదిగల చిట్టెంపల్లి వికారాబాద్ లో నిర్వహించడం జరిగినది 175 మంది సర్పంచులు పాల్గొన్నారు ,వికారాబాద్,మండలము, ధరూర్ మండలము ,మర్పల్లిమండలముకోటపల్లి మండలము మోమిన్పేట మండలము నవపేట్ మండలము బంటారం మండలము మొదలగు ఏడు మండలాలు సర్పంచులు ఈ శిక్షణ కార్యక్రమంలో పాల్గొన్నారు ఈ శిక్షణ జిల్లా పంచాయతీ అధికారి డిపిఓ జయసుధ మేడమ్ గారి ఆధ్వర్యంలో జరిగినది జిల్లా పరిషత్ సీఈవో సుదీర్ హాజరైనారు పిఓటిలుగా మాస్టర్ ట్రైనర్సుగా వికారాబాద్ ఎంపీడీవో వినయ్ కుమార్ బన్సారం ఎంపీడీవో రాములు డి ఎల్ పి ఓ సంధ్యారాణి ఎంపీఓ వికారాబాద్ దయానంద్ ఎంపీ ఓ మూమిన్ పేట్ యాదగిరీ ఎంపీ ఓ పూడూరు సుందర్ జిల్లా కోఆర్డినేటర్ లక్ష్మి మేడం ఈసీ డిఆర్డిఓ కార్యాలయంలో పనిచేయుచున్న సైదులు గారు మర్పల్లి ఏపీఓ అంజి రెడ్డి రాజేంద్రనగర్ లో ఐదు రోజులు శిక్షణ తీసుకొని అందరూ వికారాబాద్ జిల్లా మొత్తము 560 మంది సర్పంచులకు శిక్షణను సర్పంచులకు ఇవ్వడం జరిగినది తెలిపారు శిక్షణా అనంతరం జిల్లా పరిషత్ సిఇఓ మరియు నవపేట్ మండలం సర్పంచ్ ల సంఘం అధ్యక్షులు బలవంత్ రెడ్డి ఇతర సర్పంచులు కలిసి టీ ఓ టి ల ను ఘనంగా సన్మానించడం జరిగిందని తెలిపారు



# మర్పల్లి కళ్యాణ లక్ష్మి చెక్కుల పంపిణీ, ఎమ్మార్వో పురుషోత్తం ,మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్



**వికారాబాద్ ప్రతినిధి మార్చ్ 28 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి మార్కెట్ కమిటీ ఆవరణంలో కళ్యాణ లక్ష్మి, షాది ముబారక్, ముఖ్యమంత్రి సహాయనిధి చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని మర్పల్లిఎమ్మార్వో పురుషోత్తం ,మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీఅధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ తెలిపారు మర్పల్లి గ్రామ సర్పంచ్ మదుగు రామేశ్వర్ మాట్లాడుతూ కాంగ్రెస్ ప్రభుత్వం పేదల ప్రభుత్వం పేదల సంక్షేమం కోరే ప్రభుత్వం బడుగు బలహీన వర్గాల ఆశాజ్యోతి కాంగ్రెస్ ప్రభుత్వం ఈనాడు ఉచిత కరెంటు ఉచిత బస్సు సౌకర్యం గ్యాస్ సిలిండర్లు ఇందిరమ్మ ఇల్లు ఇలా ఒక్కొక్కటిగా అభివృద్ధి దిశగా సంక్షేమ పథకాలు ప్రజలకు అందిస్తున్నారు అదేవిధంగా కాంగ్రెస్ ప్రభుత్వంలో రైతు బీమా భూమి ఉన్న లేకున్నా ఐదు లక్షల రూపాయలు నిరుపేద దీన కుటుంబానికి మన తెలంగాణ ముఖ్యమంత్రి ఇస్తున్నామని తెలిపారు అదేవిధంగా ఆరోగ్యశ్రీ కార్డు ఐదు లక్షల నుండి పది లక్షల వరకు ప్రజలకు అందుబాటులోకి వచ్చేలా కాంగ్రెస్ ప్రభుత్వం కృషి చేస్తుందని తెలిపారు ముఖ్యమంత్రి సహాయ నిధి కింద మర్పల్లి మండలానికి 36 చెక్కులు పంపిణీ చేయడం జరిగిందని తెలిపారు 17 లక్షల 37వేల 500 రూపాయలు నిరుపేదలకు ముఖ్య మంత్రి నిధి కింద సహాయం చేయడం జరిగిందని తెలిపారు అదేవిధంగా మర్పల్లి మండలానికి 70 కళ్యాణ లక్ష్మి చెక్కులు లబ్ధిదారులకు ఇవ్వడం జరిగిందని మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్ తెలిపారు, కాంగ్రెస్ ప్రభుత్వం చేస్తున్న అభివృద్ధి కార్యక్రమాలు ప్రశంసనీయం ఎందుకంటే ఈరోజు గ్రామాల అభివృద్ధి లక్ష్యంగా పనిచేసే ప్రభుత్వం మర్పల్లి మండలంలో అత్యధిక మెజార్టీతో కాంగ్రెస్ పార్టీ సర్పంచ్ అభ్యర్థులుగా గెలుపొందడం అది ప్రజలు ఇచ్చే తీర్పు అని ప్రజలు మాపై ఉంచిన నమ్మకాన్ని నిర్వీర్యం కాకుండా ఎల్లవేళలా ప్రజలకు అందుబాటులో ఉండి ప్రజల క్షేమం కోసం గ్రామాల అభివృద్ధి కోసం కాంగ్రెస్ పార్టీ ఎప్పుడు ముందుండి సహాయ సహకారాలు అందిస్తుందని తెలిపారు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో ఎమ్మార్వో పురుషోత్తం ,మార్కెట్ కమిటీ చైర్మన్ మహేందర్ రెడ్డి, మర్పల్లి మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షులు తుమ్మల సురేష్ కుమార్ యాదవ్, స్థానిక మర్పల్లి సర్పంచ్ మధుగు రామేశ్వర్, వివిధ గ్రామాల సర్పంచులు, వెంకట్ రామ్ రెడ్డి, పరుశురాం, ఇతర గ్రామాల సర్పంచులు సీనియర్ నాయకులు ,ఉప్పరి నగేష్ , జిల్లా నాయకులు యు రవీందర్,మొహమ్మద్ సలీమో దిన్ ,దివాకర్ శివ రతన్ రాజ్, మండలయూత్ నాయకుడు లడ్డు,సర్వేశ్,భరత్ ,మారుతి , సురేష్ ,పాండు,పెద్దలు కాంగ్రెస్ పార్టీ కుటుంబ సభ్యులు యువ నాయకులు లబ్ధిదారులు చెక్కులు పంపిణీ కార్యక్రమంలో పాల్గొన్నట్టు తెలిపారు



# స్పృహ తప్పి పరీక్ష హాలులో కింద పడిపోయిన పదో తరగతి విద్యార్థిని



**ములుగు ప్రజాబలం ప్రతినిధి మార్చి 28** ఏటూరు నాగారం ఏటూరు నాగారం మండల కేంద్రానికి చెందిన ఆట్టం హరిప్రియ 14 సంవత్సరాలు ఈరోజు 10వ తరగతి పరీక్ష రాస్తున్న క్రమంలో ఒక్కసారిగా స్పృహ తప్పి కింద పడిపోవడంతో చుట్టుపక్కల ఉన్న విద్యార్థులు విద్యార్థిని పైకి లేపి ఇన్సులేటర్ కు తెలియజేయడం తో ఎంఈ ఓ మల్లయ్య వెంటనే అమ్మాయిని ఆఫీసు రూమ్ లోకి తీసుకొని వెళ్లి సంబంధించిన వైద్యులకు తెలియజేశారు ఏటూరునాగారం సామాజిక వైద్యశాలలో విధులు నిర్వహిస్తున్న డాక్టర్ రాకేష్ సంబంధిత సిబ్బందితో ఏటూరు నాగారం జిల్లా పరిషత్ సెకండరీ పాఠశాల ఎగ్జామ్స్ సెంటర్ కి వెళ్లి విద్యార్థిని పరీక్షించి చికిత్స అందజేశారు అమ్మాయి పొద్దున భోజనం చేయకపోవడంతో ఇలా జరిగిందని అన్నారు ఎగ్జామ్ పూర్తి అయ్యేవరకు అక్కడే ఉండి విద్యార్థిని పర్యవేక్షించారు ఈ కార్యక్రమంలో ఎంఈఓ మల్లయ్య స్కూల్ హెడ్మాస్టర్ వైద్యశాల సిబ్బంది సునీల్ రమేష్ జ్యోతి స్రవంతి పాల్గొన్నారు

# మర్పల్లి తైబజార్ 30 తారీఖున వేలం పాట ఆసక్తి ఉన్నవారు పాల్గొనండి సర్పంచ్ మధుగు రామేశ్వర్



**వికారాబాద్ నియోజకవర్గం ప్రతినిధి మార్చ్ 28 (ప్రజాబలం) వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం మర్పల్లి టై బజార్ 30 తారీఖున వేలంపాట ఉంటుందని ఆసక్తి ఉన్నవారు వేలంపాటలో పాల్గొనాలని గ్రామ సెక్రెటరీ లక్ష్మీకాంత్ గ్రామ సర్పంచ్ మధుగు రామేశ్వర్ తెలిపారు, టై బజార్ వేలంపాటలో పాల్గొనేవారు 2000 రూపాయలు డిపాజిట్ చేసి వేలంపాటలో పాల్గొనాలని తెలిపారు వేలంపాటలో గెలుపొందిన వారు సగభాగము డబ్బులు చెల్లించి మిగతా సగభాగము తదుపరి చెల్లించాలని గ్రామపంచాయతీ ఆధ్వర్యంలో నిర్వహించిన ప్రకారమే తై బజార్లో రుసుము వసూలు చేయాలని ప్రజలకు ఇబ్బందికరమైన పరిస్థితులకూ గురి చేయకూడదని ముందుగానే విశ్లేషించారు ఆసక్తి ఉన్నవారు ఉదయం 10 గంటలకు వేలంపాటలో పాల్గొని కార్యక్రమాన్ని విజయవంతం చేయాలని గ్రామ సెక్రెటరీ లక్ష్మీకాంత్ స్థానిక సర్పంచ్ మదుగు రామేశ్వర్ తెలిపారు

# సైబర్ నేరాలను నియంత్రించేందుకు పటిష్ఠ ప్రణాళిక

(సి. హెచ్. ప్రతాప్)

ప్రస్తుత డిజిటల్ యుగంలో సాంకేతికత ఎంత వేగంగా విస్తరిస్తోందో, అదే స్థాయిలో సైబర్ నేరాలు కూడా పెరిగిపోతున్నాయి. భారతదేశంలో పెరుగుతున్న ఈ డిజిటల్ ముప్పులను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం, రాష్ట్రాల రక్షణ సంస్థలు అనేక పటిష్టమైన చర్యలను చేపడుతున్నాయి. ముఖ్యంగా కృత్రిమ మేధ సాయంతో జరిగే మోసాలను గుర్తించడం ఇప్పుడు ప్రధాన సవాలుగా మారింది. దేశవ్యాప్తంగా ఇంటర్నెట్ వినియోగదారులు పెరగడంతో నేరగాళ్లు కొత్త మార్గాలను అన్వేషిస్తున్నారు. సైబర్ దాడులు కేవలం వ్యక్తులకే కాకుండా దేశ భద్రతకు కూడా ముప్పుగా మారుతున్నాయి. సమాచార సాంకేతిక రంగంలో వస్తున్న పెను మార్పులు నేరగాళ్లకు వరంగా మారుతుండటంతో రక్షణ వ్యవస్థలను మరింత బలోపేతం చేయాల్సిన అవసరం ఏర్పడింది.భారతదేశంలో సైబర్ నేరాల గణాంకాలను పరిశీలిస్తే పరిస్థితి తీవ్రత స్పష్టంగా అర్థమవుతుంది. 2025 వ సంవత్సరంలో దేశవ్యాప్తంగా దాదాపు ఇరవై ఎనిమిది లక్షల పదిహేను వేల సైబర్ ఫిర్యాదులు నమోదయ్యాయి. ఇది గత ఏడాదితో పోలిస్తే ఇరవై నాలుగు శాతం పెరుగుదలగా రికార్డైంది. ఈ నేరాల వల్ల భారతీయులు సుమారు ఇరవై రెండు వేల నాలుగు వందల తొంభై ఐదు కోట్ల రూపాయల సొత్తును కోల్పోయారు. మొత్తం ఆర్థిక నష్టాల్లో డెబ్బై ఆరు శాతం కేవలం ఇన్వెస్ట్‌మెంట్ ఫ్రాడ్స్ వల్లే సంభవించడం గమనార్హం. ఇటీవల కాలంలో డిజిటల్ అరెస్ట్ పేరుతో జరుగుతున్న మోసాలు తొమ్మిది శాతం ఆర్థిక నష్టానికి కారణమవుతున్నాయి. అలాగే డీప్‌ఫేక్ సాంకేతికతను ఉపయోగించి వ్యక్తులను భయభ్రాంతులకు గురిచేసే ఘటనలు కూడా విపరీతంగా పెరుగుతున్నాయి. చాలా మంది బాధితులు తమ పరువు పోతుందన్న భయంతో ఫిర్యాదు చేయడానికి వెనుకాడుతున్నారు.ఈ అక్రమాలను అరికట్టడానికి కేంద్ర ప్రభుత్వం భారత సైబర్ నేర సమన్వయ కేంద్రం ద్వారా బహుముఖ వ్యూహాన్ని అమలు చేస్తోంది. ఇందులో భాగంగా వచ్చే ఏడాది నాటికి రెండు వేల ఐదు వందల మంది పోలీసు అధికారులకు అత్యాధునిక ఫోరెన్సిక్ సాధనాలపై శిక్షణ ఇవ్వాలని లక్ష్యంగా పెట్టుకుంది. ప్రతిబింబ వంటి పోర్టల్స్ ద్వారా నేరగాళ్ల కదలికలను ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారు. గత ఏడాది కాలంలో దాదాపు ఇరవై నాలుగు లక్షల అరవై వేల మ్యూల్ అకౌంట్స్ గుర్తించి నిలిపివేసారు. అలాగే తొమ్మిది లక్షల నలభై వేలకు పైగా అనుమానిత సిమ్ కార్డులను బ్లాక్ చేశారు. పందొమ్మిది వందల ముప్పై హెల్ప్‌లైన్ నంబర్, నేషనల్ సైబర్ క్రైమ్ రిపోర్టింగ్ పోర్టల్ ద్వారా బాధితులు తక్షణమే ఫిర్యాదు చేసే సౌకర్యం కల్పించారు. దీనివల్ల ఇప్పటివరకు సుమారు ఎనిమిది వేల కోట్ల రూపాయల మేర మోసపూరిత లావాదేవీలను అడ్డుకోగలిగారు. టెక్నాలజీ ఆధారిత నేరాలను ఎదుర్కోవడానికి సైబర్ వాలంటీర్ల సేవలను కూడా ప్రభుత్వం వినియోగించుకుంటోంది.కేవలం ప్రభుత్వ చర్యలే కాకుండా, పౌరుల అప్రమత్తత కూడా సైబర్ రక్షణలో కీలక పాత్ర పోషిస్తుంది. గుర్తు తెలియని లింకులను క్లిక్ చేయకపోవడం, వ్యక్తిగత సమాచారాన్ని సామాజిక మాధ్యమాల్లో పంచుకోకపోవడం, అనుమానిత కాల్స్ పట్ల జాగ్రత్తగా ఉండటం చాలా అవసరం. సైబర్ నేరగాళ్ల ఎత్తుగడలను ఎప్పటికప్పుడు గమనిస్తూ, సాంకేతిక పరిజ్ఞానాన్ని పటిష్టం చేసుకోవడమే ఈ డిజిటల్ యుగంలో అసలైన రక్షణ కవచం. మన బ్యాంకింగ్ లావాదేవీల విషయంలో అదనపు భధ్యతను పాటించడం వల్ల చాలా వరకు మోసాలను అరికట్టవచ్చు. ఓటిపి వంటి రహస్య సమాచారాన్ని ఎవరితోనూ పంచుకోకూడదు. అనుమానాస్పద యాప్స్ ను డౌన్‌లోడ్ చేసుకోకుండా ఉండటం ఉత్తమం. ఆన్‌లైన్ గేమింగ్ లేదా తెలియని వెబ్‌సైట్లలో క్రెడిట్ కార్డు వివరాలను నమోదు చేసేటప్పుడు జాగ్రత్త వహించాలి.నేరాల పట్ల అవగాహన పెంచుకోవడం, తక్షణమే ఫిర్యాదు చేయడం ద్వారా మాత్రమే మనం సురక్షితమైన డిజిటల్ సమాజాన్ని నిర్మించుకోగలము. సైబర్ నేరాలు ఒక దేశ సరిహద్దులకే పరిమితం కానందున అంతర్జాతీయ స్థాయిలో సమన్వయం అవసరమని నిపుణులు భావిస్తున్నారు. పోలీసు యంత్రాంగం కూడా ఎప్పటికప్పుడు మారుతున్న సాంకేతికతకు అనుగుణంగా తమను తాము అప్ గ్రేడ్ చేసుకుంటోంది. బాధితులకు న్యాయం చేయడంలో కాలయాపన జరగకుండా ఫాస్ట్ ట్రాక్ కోర్టుల ఏర్పాటుపై కూడా చర్చలు జరుగుతున్నాయి. రక్షణ వ్యవస్థలు ఎన్ని ఉన్నా, మన వ్యక్తిగత జాగ్రత్తలు మాత్రమే మనల్ని ఆర్థిక నష్టాల నుండి కాపాడగలవు. నేరస్తులు ఎప్పటికప్పుడు కొత్త పద్ధతులతో వస్తుంటారు కాబట్టి మనం కూడా అంతే వేగంగా అప్రమత్తం కావాలి. ప్రజలందరూ సైబర్ భద్రతపై అవగాహన కలిగి ఉండటం వల్ల నేరస్థుల ఆటలు సాగవు.

# జోరుగా కల్తీ కల్లు విక్రయాలు

## మామూళ్ల మత్తులో ఎక్సైజ్ శాఖ ఈ కృత్రిమ కల్లు ను అరికట్టేది ఎవరు

**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి 28 (ప్రజాబలం) సంగారెడ్డి జిల్లా:** ఉమ్మడి పుల్కల్ మండలంలో, కల్తీ కల్లు మూడు పువ్వులు ఆరు కాయలుగా విరాజిల్లుతుంది, అవును నిత్యం పంట పొలాల్లో పని చేసే కూలీలు, అలాగే వ్యవసాయం చేస్తున్న రైతన్నలు, పొద్దస్తమానం తమ పంట పొలాల్లో కష్టపడి, రాత్రిపూట నిద్ర కోసం కొద్దిపాటి కల్లు,సేవిస్తే, రాత్రి అంతా నిద్ర పడుతుందానె ఉద్దేశంతో, కల్లు ను సేవిస్తూ ఉంటారు, కానీ కల్లు దుకాణం యజమానులు, స్వచ్ఛమైన కల్లు కు బదులు, కల్లులో, డైజోపం, క్లోరోఫామ్, గంజాయి,మరియు డ్రగ్స్, వంటి మత్తు పదార్థాలను, ఈ కల్లులో, కలపడం వల్ల, ఇలాంటి కల్తీకల్లు సేవించిన చాలామంది చనిపోయిన సంఘటనలు కూడా ఉన్నాయి, చనిపోయిన వారి కుటుంబ సభ్యులు రోడ్డున పడ్డారు, వారికి ప్రభుత్వం నుంచి ఎలాంటి సహాయం అందకపోవడంతో, బిక్కు బిక్కు మంటూ చనిపోయిన వారి కుటుంబ సభ్యులు, తీవ్ర ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, ఇలాంటి కృత్రిమ కల్లు సేవించి, అమాయక ప్రజలు తీవ్ర అనారోగ్యాల పాలవుతున్నారు, ఇట్టి కల్తీ కల్లు సేవించి అనారోగ్యాలకు గురవుతున్నారని వైద్యులు సైతం చెబుతున్నారు, పలుమార్లు పత్రికల్లో కల్తీకల్లు పై కథనాలు వచ్చిన, సంబంధిత అధికారులు స్పందించడం లేదు, ఇప్పటికైనా ఎక్సైజ్ శాఖ అధికారులు, కల్తీకల్లు విక్రయ వ్యాపారులపై దాడులు నిర్వహించి, వారిపై కేసులు నమోదు చేయాలని, పలు గ్రామాల మహిళలు ప్రజలు కోరుతున్నారు, లేనియెడల జిల్లా కలెక్టర్ కు ఫిర్యాదు చేస్తామని పలు గ్రామాల ప్రజలు అంటున్నారు.....



# గ్యాస్ కొరత తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు

## భారత్ గ్యాస్ కోసం తీవ్ర ఇబ్బందులు పడుతున్న వినియోగదారులు



**ఆందోల్ నియోజకవర్గం ప్రతినిధి మార్చి28 (ప్రజాబలం ) సంగారెడ్డి జిల్లా:** పుల్కల్ మండల పరిధిలోని భారత్ గ్యాస్ యొక్క వినియోగదారులు, గ్యాస్ బండలు రాక లేక తీవ్ర ఇబ్బందులు పడుతున్నారు, గొంగులూరు, గ్రామం వద్ద ఉన్న భారత్ గ్యాస్, గోదాం వద్ద, ప్రజలు గ్యాస్ బండల కోసం బారులు తీరారు, ఒకపక్క కేంద్ర ప్రభుత్వం, మన దేశంలో డీజిల్,పెట్రోల్, గ్యాస్ కొరత లేదని ఒకపక్క చెప్తుంటే, ప్రజలు మాత్రం భారత్ గ్యాస్ కోసం, రెండు రోజుల నుండి ఈ ఎండలో బారులు తీరటం ఏమిటని, పలువురు ఆవేదన వ్యక్తం చేస్తున్నారు, గ్యాస్ వినియోగదారులు, గ్యాస్ బుక్ చేసుకున్న తర్వాత, ఓటిపి వచ్చినా కూడా, మరుసటి రోజే గ్యాస్ డెలివరీ అయినట్టు మెసేజ్ వస్తుంది, ఇది గ్యాస్ ఏజెన్సీ వాళ్ల పొరపాట ఏమిటో అర్థం కాని పరిస్థితి, ఇప్పటికైనా ప్రభుత్వం,అధికారులు, స్పందించి, ప్రజలకు సక్రమంగా గ్యాస్ అందేటట్లుగా చూడాలని పలు గ్రామాల ప్రజలు కోరుతున్నారు.....

# ఆప్టికల్ షాపు లో అగ్ని ప్రమాదం

సికింద్రాబాద్.. బోయిన్ పల్లి సెంటర్ పాయింట్ వద్ద ఓ కళ్లజోళ్ల దుకాణంలోఅగ్ని ప్రమాదం సంభవించింది. స్పెక్స్ వేర్ అనే కళ్లజోళ్లు విక్రయించే దుకాణంలో షార్ట్ సర్క్యూట్ కారణంగా ఒక్కసారిగా అగ్నిప్రమాదం సంభవించింది. దుకాణంలో పూర్తిగా దట్టంగా పొగలు అమ్ముకొని పెద్ద ఎత్తున ఆవవరించడంతో స్థానికులు భయాందోళనకు గురయ్యారు. రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో ఘటనస్థలిలో పొగలను మంటలను అదుపులోకి తీసుకోవచ్చారు. ఈ ప్రమాదంలో పూర్తిగా అద్దాలు ధ్వంసం అయ్యాయి. అగ్నిమాపక సిబ్బంది రెండు ఫైర్ ఇంజన్ల సహాయంతో మంటలను అదుపు చేసే ప్రయత్నం చేసారు.

# తెలంగాణ భవన్ కు తరలిన మణికొండ నాయకులు



**రాజేంద్రనగర్ నియోజకవర్గ ప్రజాబలం ప్రతినిధి 28 మార్చి 2026**భారత రాష్ట్ర సమితి రాష్ట్ర పార్టీ కార్యనిర్వహక అధ్యక్షుడు కల్వకుంట్ల తారక రామారావు అద్యక్షతన తెలంగాణ భవన్ లో నిర్వహించే మూసి ప్రక్షాళన అవగహన సదస్సు కార్యక్రమానికి మణికొండ నుండి తరలి వెళ్ళిన యువత విభాగం అధ్యక్షుడు సంగం శ్రీకాంత్, భారత రాష్ట్ర విద్యార్థి విభాగం అధ్యక్షుడు అజయ్ లతో పాటు వెంకట్ చకిలం, సాయి తేజ, ప్రశాంత్, తేజ బుపతి, ధనరాజ్, సచిన్, శివ ముదిరాజ్, ఉసేన్ తది తరులు.

# మర్పల్లిఉల్లాస్ అమ్మకు అక్షరమాల పై మహిళా సంఘాల సభ్యులకు పరీక్షలు ఏపిఎం బి సమ్మయ్య



**వికారాబాద్ నియోజకవర్గ ప్రతినిధి మార్చి 28(ప్రజాబలం)వికారాబాద్ జిల్లా:** మర్పల్లి మండలం గ్రామీణ స్వయం సహాయక సంఘాల(ూడఊఉ ) సభ్యులకు మర్పల్లి మండలంలో తేదీ:29-03-2026(ఆదివారం) నాడు అభ్యాసకుల అక్షరాస్యత అభివృద్ధి కొరకు పరీక్ష నిర్వహించబడును ఉదయం: 7:00నుండిసాయంత్రం:5:00వరకు పరీక్ష ఉంటుంది. మొత్తం మర్పల్లి మండలంలో 30 పాఠశాలల్లోఈపరీక్షనిర్వహించబడును.అభ్యాసకులు: 1429 ఈ పరీక్షకు హాజరవుతున్నారు మండల సమైక్య కోఆర్డినేటర్ ఏపి ఏం బి సమ్మయ్య, వివో ఏ లు పరీక్ష నిర్వహిస్తారు సి సి లు పర్యవేక్షణ చేస్తారు

# తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం(టి.జి.సి.జి.టి.ఏ.)డైరీ క్యాలెండర్ ఆవిష్కరణ



**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28 :** తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం(టి.జి.సి.జి.టి.ఏ.)రాష్ట్ర అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి సూచనతో ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేటలో ప్రభుత్వ డిగ్రీ కళాశాల మంచిర్యాలలో తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం(టి.జి.సి.జి.టి.ఏ.) 2026 సంవత్సరం డైరీ క్యాలెండర్ మరియు తెలంగాణ రాష్ట్ర కాలేజియేట్ ఎడ్యుకేషన్ ప్రిన్సిపాల్ అసోసియేషన్ డైరీ లను శనివారం ఆవిష్కరించారు. లక్షెట్టిపేటలో కళాశాల ప్రిన్సిపాల్ డాక్టర్ మహాత్మా సంతోష్ తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం(టి జి. సి.జి.టి.ఏ.)జోనల్ సెక్రటరీ జాడి శంకరయ్య, మంచిర్యాల జిల్లా అధ్యక్షుడు డాక్టర్ తన్నీరు సురేష్,ప్రభుత్వ డిగ్రీ కళాశాల లక్షెట్టిపేట అధ్యాపకులు తెలంగాణ రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టి జి. సి.జి.టి.ఏ.)సభ్యులు తిరుపతి, ప్రేమలత,నాగేశ్వర్ సంతోష్ కుమార్ చేతుల మీదుగా, మంచిర్యాలలో సంఘం బాధ్యులు డాక్టర్ గోపాల కృష్ణ చేతుల మీదుగా రెండు సంఘాల డైరీ క్యాలెండర్ లను ఆవిష్కరించారు. కార్యక్రమంలో కళాశాలకు చెందిన అధ్యాపకులు సంఘం సభ్యులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా సంఘం జోనల్ సెక్రటరీ జాడి శంకరయ్య, అధ్యక్షుడు సురేష్ లు మాట్లాడుతూ...తెలంగాణ రాష్ట్రంలోని ప్రభుత్వ డిగ్రీ కళాశాలల్లో పనిచేస్తున్న అధ్యాపకుల సమస్యలను అలాగే కళాశాలల్లో చదివే విద్యార్థుల సమస్యలను పరిష్కరించడంలో రాష్ట్ర గెజిటెడ్ లెక్చరర్ల సంఘం (టి.జి.సి.జి.టి.ఏ.)నిశితంగా కృషి చేస్తుందని తెలిపారు రాష్ట్ర అధ్యక్షుడు,తెలంగాణ ప్రభుత్వ కళాశాలల సంఘాల జెఏసి అధ్యక్షుడు డాక్టర్ కడారు సురేందర్ రెడ్డి నాయకత్వంలో ప్రభుత్వం నుండి అన్ని రకాల ప్రయోజనాలు పొందడంలో విజయం సాధించామని పేర్కొన్నారు. కళాశాలల ప్రగతి తమ ప్రథమ ప్రాధాన్యమని పేర్కొన్నారు. విద్యార్థులు అధ్యాపకులు, విద్యార్థి సంఘాలు,ప్రజలు ప్రభుత్వ కళాశాలలకు చెందిన విషయాలను సురేందర్ రెడ్డి దృష్టికి తీసుకువస్తే వాటిని పరిశీలించి సమస్యల పరిష్కారానికి కృషి చేస్తామని తెలిపారు.అధ్యాపకుల సర్వీసు సమస్యల కోసం పోరాడుతున్న టి జి సి జి టి ఏ రాష్ట్ర కార్యవర్గానికి ఈ సందర్భంగా లక్షెట్టిపేట, మంచిర్యాల కళాశాలల తరుపున కృతజ్ఞతలు తెలిపారు.

# కమ్యూనిటీ ఇంకుడు గుంతల పనులను ప్రారంభించిన సర్పంచ్ కాకులుమర్రి శ్రీలత



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి మార్చ్ 28** ఏటూరునాగారం గ్రామ అభివృద్ధి మరియు పరిశుభ్రతే లక్ష్యంగా ఈరోజు ఏటూరునాగారం గ్రామ సర్పంచ్ శ్రీమతి కాకులుమర్రి శ్రీలత కమ్యూనిటీ ఇంకుడు గుంతల నిర్మాణ పనులను శాస్త్రోక్తంగా కొబ్బరికాయ కొట్టి ప్రారంభించారు.మురుగునీటి సమస్యకు శాశ్వత పరిష్కారం చూపేందుకు చేపట్టిన ఈ పనుల్లో సర్పంచ్ గారితో పాటు నాయకులు, ప్రభుత్వ అధికారులు, ఉపసర్పంచ్ మరియు వార్డు సభ్యులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.× ఈ సందర్భంగా సర్పంచ్ మాట్లాడుతూ, మురుగునీరు రోడ్లపై నిల్వ ఉండకుండా, నేరుగా భూమిలోకి వెళ్లేలా ఈ ఇంకుడు గుంతల నిర్మాణం చేపడుతున్నట్లు తెలిపారు. దీనివల్ల దోమల నివారణ జరగడమే కాకుండా భూగర్భ జల మట్టం కూడా పెరుగుతుందని ఆమె పేర్కొన్నారు.× అభివృద్ధి పనుల్లో ప్రజా ప్రతినిధులు, అధికారులు సమన్వయంతో పని చేసి గ్రామాన్ని ఆదర్శంగా తీర్చిదిద్దాలని ఆమె పిలుపునిచ్చారు. × ఈ కార్యక్రమంలో ములుగు జిల్లా టిఆర్ఎస్ అధ్యక్షుడు కాకుల మరి లక్ష్మణ్ బాబు స్థానిక వార్డు సభ్యులు, స్థానిక బీఆర్ఎస్ నాయకులు. అధికారులు గ్రామపంచాయతీ సిబ్బంది పాల్గొని పనులను పర్యవేక్షించారు..


## ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గర తీవ్ర ఉద్రిక్తత

హైదరాబాద్శనివారం నాడు ఆర్టీసీ క్రాస్ రోడ్డు దగ్గర తీవ్ర ఉద్రిక్తత నెలకొంది. కాంగ్రెస్ పార్టీ మేనిఫెస్టోలో పెట్టిన 18 వేల కనీస వేతనం కోసం ఆశా వర్కర్ల అసెంబ్లీ ముట్టడి నేపథ్యంలో ఉద్రిక్తత నెలకొంది. ఆశా వర్కర్లను పోలీసులు బలవంతంగా అరెస్టు చేసారు. పోలీసుల తోపులాటలో పలువురు ఆశా వర్కర్లకు గాయాలు అయ్యాయి.

శనివారం నాడు చలో హైదరాబాద్కు ఆశా వర్కర్లు పిలుపినిచ్చిన విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో పోలీసులు రాష్ట్రవ్యాప్తంగా ఆశా వర్కర్లను అరెస్ట్ చేసారు. అసెంబ్లీ బడ్జెట్ సమావేశాల్లో ఆశా వర్కర్లకు రూ.18,000 ఫిక్స్ వేతనం నిర్ణయించాలని అశా వర్కర్లు డిమాండ్ చేస్తున్నారు. ఈ నేపథ్యంలో అసెంబ్లీ వద్దకు వచ్చిన ఆశా వర్కర్లను సైతం అరెస్ట్ చేసారు.

# షెడ్యూల్డ్ కులాల యువత నుండి దరఖాస్తుల స్వీకరణకు గడువు పొడిగింపు

## జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ.చాతరాజుల దుర్గాప్రసాద్




**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28 :** 2025-26 సంవత్సరానికి గాను షెడ్యూల్డ్ కలముల కార్యకరణ ప్రణాళికలో భాగంగా ప్రభుత్వ ఆమోదిత మొదటి విడత పథకాల కోసం అర్హత గల ఎస్.సి. యువత దరఖాస్తు చేసుకునేందుకు గడువును ఏప్రిల్ 2వ తేదీ వరకు పొడిగించడం జరిగిందని జిల్లా షెడ్యూల్డ్ కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం ఈ.ఈ. చాతరాజుల దుర్గాప్రసాద్ ఒక ప్రకటనలో తెలిపారు. రవాణా రంగం ఎలక్ట్రికల్ లో ఈ.వి. ద్విచక్ర వాహన లక్ష్యం 185 యూనిట్లకు గాను 608 దరఖాస్తులు,ఈ.వి.త్రిచక్ర వాహనం(సరకు/ప్రయాణికుల రవాణా)లక్ష్యం 91 యూనిట్లకు గాను 838 దరఖాస్తులు, వ్యవసాయ పథకాలలో సోలార్ యూనివర్సల్ పంపు కంట్రోల్, వ్యవసాయ అనుబంధ భాగం లక్ష్యం 19 యూనిట్లకు గాను 73 దరఖాస్తులు ఆన్ లైన్ లో https://tgobmms.cgg.gov.inని నమోదు కావడం జరిగిందని తెలిపారు.ఆసక్తి,అర్హత గల షెడ్యూల్డ్ కులములకు చెందిన యువత ఈ అవకాశాన్ని సద్వినియోగం చేసుకోవాలని తెలిపారు.

# పాలెం ఇండస్ట్రియల్ పార్క్‌ను సందర్శించిన ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు




నాగర్ కర్నూల్ ప్రభుత్వ సైన్స్ డిగ్రీ కళాశాల విద్యార్థులు బిజినపల్లి మండలంలోని పాలెం ఇండస్ట్రియల్ ఏరియాలో ఉన్న ప్లాస్టిక్ రీసైక్లింగ్ కర్మాగారాన్ని సందర్శించినట్లు కళాశాల ప్రిన్సిపాల్ మదన్ మోహన్ తెలిపారు.నేషనల్ గ్రీన్ కార్ప్స్ తెలంగాణ మరియు కళాశాల ఈకో క్లబ్ ఆధ్వర్యంలో విద్యార్థులకు క్షేత్ర పర్యటన నిర్వహించగా, పర్యావరణ పరిరక్షణ మరియు ప్లాస్టిక్ వ్యర్థాల నిర్వహణపై అవగాహన కల్పించడం ఈ కార్యక్రమం ప్రధాన ఉద్దేశ్యమని తెలిపారు.ఈ సందర్భంగా కాలుష్య నియంత్రణ మండలి అధికారి దివ్య హాజరై విద్యార్థులకు పర్యావరణ పరిరక్షణపై మార్గదర్శనం చేశారు.ఫీల్డ్ విజిట్‌లో భాగంగా ఫిలిక్స్ ఎకో గ్రీన్ ఎనర్జీ సంస్థకు చెందిన పారిశ్రామికవేత్త వేణు తుమ్మల ప్లాస్టిక్ రీసైక్లింగ్ అవసరం,రీసైక్లింగ్ ప్రక్రియ,దాని ప్రయోజనాల గురించి విద్యార్థులకు సమగ్రంగా వివరించారు.వ్యర్థ ప్లాస్టిక్‌ను ఎలా శుద్ధి చేసి తిరిగి ఉపయోగపడే పదార్థాలుగా మారుస్తారో ప్రదర్శనతో సహా తెలియజేశారు.ప్రిన్సిపాల్ మదన్ మోహన్ మాట్లాడుతూ, సమాజాన్ని పట్టిపీడిస్తున్న ప్లాస్టిక్ సమస్యకు పరిష్కారం చూపే దిశగా విద్యార్థుల్లో బాధ్యతాభావం పెంపొందించేందుకు ఈ కార్యక్రమం నిర్వహించామని చెప్పారు.దక్షిణ భారతదేశంలోనే తొలిసారిగా స్థాపించబడిన ప్లాస్టిక్ రీసైక్లింగ్ కేంద్రం పాలెంలో ఉండటం ఈ ప్రాంతానికి గర్వకారణమని ఆయన పేర్కొన్నారు.ఈ కేంద్రంలో వ్యర్థ ప్లాస్టిక్‌ను పూర్తిగా రీసైక్లింగ్ చేసి ఆయిల్, గ్యాస్,కార్బన్ వంటి ఉత్పత్తులుగా మారుస్తున్నట్లు తెలిపారు.ప్రతిరోజూ సుమారు 5 టన్నుల ప్లాస్టిక్ వ్యర్థాలను రీసైక్లింగ్ చేయడం ద్వారా జీరో ప్లాస్టిక్ వ్యర్థ లక్ష్యాన్ని సాధించే దిశగా ఈ యూనిట్ పనిచేస్తోందని అభినందించారు.ఈ కార్యక్రమంలో కళాశాల విద్యార్థులు, అధ్యాపకులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# మంత్రి ఆదేశాల మేరకు శారి ఫంక్షన్ హాజరైన మండల నాయకులు



**ములుగు జిల్లా ప్రజాబలం ప్రతినిధి**తేదీ:28-03-2026 నాడు ఏటూరు నాగారం మండలం శంకరాజుపల్లి గ్రామానికి చెందిన కాంగ్రెస్ పార్టీ గ్రామ నాయకులు ఆతుకూరి సమ్మయ్య గారి కూతురు సారి ఫంక్షన్ కు హాజరై చిన్నారిని ఆశీర్వదించిన ఖీం డైరెక్టర్ వసంత శ్రీనివాస్,మండల పార్టీ మాజీ అధ్యక్షుడు చిటమట రఘు గారు.ఈ కార్యక్రమంలో మండల వర్కింగ్ ప్రెసిడెంట్ దొంగిరి మధు,మండల నాయకులు గంపల శివకుమార్, వావిలాల సాంబశివరావు ఆతుకూరి ఎల్లయ్య ఆత్కూరి శ్రీరాములు, ఆత్కూరి బిక్షపతి, ఆతుకూరి నేతాజీ గ్రామ సీనియర్ నాయకులు తదితరులు పాల్గొన్నారు

# నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి

**ప్రజాబలం ప్రతినిధి మేడ్చల్ మల్కాజిగిరి జిల్లా మార్చి 28:**మేడ్చల్-మల్కాజ్గిరి జిల్లాలోని షెడ్యూల్డు కులాలకు చెందిన నిరుద్యోగ యువతకు స్వయం ఉపాధి అవకాశాలు తద్వారా ఆర్థిక పురోగతి పెంపొందిచాలనే లక్ష్యంతో షెడ్యూల్డు కులముల సేవా సహకార అభివృద్ధి సంఘం లిమిటెడ్, మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా వారు "ఎస్.సి. యాక్షన్ ప్లాన్ 2025-26ఫేస్-2" (కింద ఎలక్ట్రికల్ ద్విచక్ర వాహనాలు, (తిచక్ర ఎలక్ట్రికల్ ఆటో (ప్యాసింజర్/ గూడ్స్) వాహనాలు, సోలార్ యూనివర్సల్ పంప్ కం(టోల్ మరియు వ్యవసాయ అనుబంధ భాగాల యూనిట్లు, వ్యవసాయ డ్రోన్ (సేవలు), వ్యవసాయ యంత్రాల సాధారణ అద్దె కేంద్రం (5గురి గ్రూపుకు),(2)బర్రెలు, పట్టు పరిశ్రమకు సంబంధించి మల్బరీ సాగు,చాకీ కేంద్రం,నీటి పారుదల సౌకర్యంతో కూడిన కిసాన్ నర్సరీ, ఉద్యానవన పంటలు కూరగాయల పందిళ్లు / ఆయిల్ పామ్ మొదలైన పథకాలతో లోన్లు ప్రకటించడం జరిగింది.వయస్సు 21-50 సం,,లు కల అభ్యర్థులు ఉపాధి హామీ పథకాలకు మరియు 21-60 సం,,లు కల అభ్యర్థులు భూసంబంధ, వ్యవసాయ/ సోలార్ పరికరాల పథకాలకు దరఖాస్తు చేసుకొనగలరు. అభ్యర్థి సంవత్సర ఆదాయం (గామీణ (పాంతాల వారికి రూ.1.50 లక్షలు మరియు పట్టణ / మున్సిపాలిటీ (పాంతాల వారికి రూ.2.00 లక్షలు మించి ఉండరాదు. మీ-సేవ నుండి పొందిన కులం, ఆదాయ ధృవపత్రం, ఆధార్ కార్డ్, ఫుడ్ సెక్యూరిటీ కార్డ్ (ఈూఅ అజీతీట), పర్మనెంట్ డ్రైవింగ్ లైసెన్స్, పట్టదారు పాస్ పుస్తకం కలిగిన దారిద్ర్య రేఖకు దిగువన (ఃఖఒ) కల అభ్యర్థులు మాత్రమే దరఖాస్తు చేసుకొనగలరు. కావున అర్హత మరియు ఆసక్తికల షెడ్యూల్డు కులాల అభ్యర్థులు https://tgobmmsnew.cgg.gov.in ని ద్వారా దరఖాస్తులు తేదీ:02.04.2026 వరకు నమోదు చేసుకోవచ్చును. మరిన్ని వివరాల కొరకు జిల్లాలోని ఎస్.సి.కార్పోరేషన్ కార్యాలయం, మేడ్చల్-మల్కాజ్ గిరి జిల్లా, రూమ్ నెం.ూ-16, ఖఫ్ట్ర.ఔనీ. 040-24020610, రెండవ అంతస్తు, సమీకృత జిల్లా కార్యాలయముల సముదాయము, కలెక్టరేటు (ఎఊఅ) నందు సంప్రదించగలరు.

# ఏప్రిల్ 5న నవీన్ యాదవ్ తో పాటు జిల్లా యాదవ, కురుమ ప్రజాప్రతినిధులకు కు ఘన సన్మానం

## మేకల మల్లి బాబు యాదవ్, చిలకల వెంకట నరసయ్య చిత్తారు సింహాద్రి యాదవ్







**ఖమ్మం ప్రతినిధి మార్చి 28 (ప్రజాబలం)** ఖమ్మం అఖిల భారత యాదవ మహాసభ - గొర్రెల పెంపకం దారుల సంఘం ఖమ్మం జిల్లా ఆధ్వర్యంలో ఏప్రిల్ నెల 5వ తారీఖు ఆదివారం రోజు 10:30 కు ఇటీవల జూబ్లీహిల్స్ ఉప ఎన్నికలో గెలిచిన యాదవ ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఇటీవల స్థానిక సంస్థల ఎన్నికలలో గెలిచిన ఖమ్మం జిల్లా యాదవ కురుమ ప్రజాప్రతినిధులు యాదవ కురుమ సర్పంచులు ఉపసర్పంచ్ లు, మున్సిపల్ కౌన్సిలర్లు మార్కెట్ కమిటీ చైర్మన్ లకు బైపాస్ రోడ్డు రామకృష్ణ ఫంక్షన్ హాల్, ఖమ్మంలో సన్మాన సత్కార కార్యక్రమం నిర్వహించ బడుతుందని అఖిలభారత యాదవ మహాసభ జిల్లా గౌరవ అధ్యక్షులు మేకల మల్లిబాబు యాదవ్, జిల్లా అధ్యక్షులు చిలకల వెంకట నరసయ్య, రాష్ట్ర కార్యదర్శి లోడిగ వెంకన్న యాదవ్, యాదవ యువజన జిల్లా అధ్యక్షులు చిత్తారు సింహాద్రి యాదవ్ దుబాకుల వెంకటేశ్వర్లుతెలిపారు శనివారం నాడు జరిగిన పాత్రికేయుల సమావేశంలో మల్లి బాబు యాదవ్ మాట్లాడుతూ జిల్లాలోని యాదవులను రాజకీయంగా, సామాజికంగా చైతన్య పరచాలనే ఉద్దేశంతో ఇటీవల జూబ్లీహిల్స్ లో జరిగిన ఉప ఎన్నికలో అత్యధిక మెజారిటీతో గెలిచిన ఎమ్మెల్యే నవీన్ యాదవ్ తోపాటు ఖమ్మం జిల్లాలో గెలిచిన యాదవ కురుమ ప్రజాప్రతినిధులను సన్మానించుకుంటున్నామని తెలంగాణ రాష్ట్రంలో జనాభాపరంగా యాదవులు కురుమలు 18 శాతం ఉన్నప్పటికీ ఉమ్మడి ఖమ్మం జిల్లాలో దాదాపు మూడు లక్షలు జనాభా ఉన్నప్పటికీ అసెంబ్లీలో గాని, నామినేటెడ్ పోస్టులలో గాని జిల్లాస్థాయిలో గాని రాజకీయంగా ప్రాతినిధ్యం లేకపోవడం దురదృష్టకరమని ఇది కేవలం యాదవ జాతిలో ఐక్యత మరియు సామాజిక చైతన్యం లేకపోవడమేనని కొన్ని అభివృద్ధి చెందిన కులాలు వివిధ రాజకీయ పార్టీలో ఉన్నప్పటికీ వారంతా ఐక్యంగా ఉండి రాజకీయ పదవులు అనుభవిస్తున్నారని, అలాంటి వారిని చూసి బీసీలు ఎంతో నేర్చుకోవాల్సిన అవసరం ఉందని, ముఖ్యంగా యాదవ యువకులు యాదవ హక్కుల కొరకు,ఐక్యత పై రాజకీయాలకతీతంగా, వర్గాలకతీతంగా దృష్టి పెట్టాల్సిన అవసరం ఉన్నదని పిలుపునిచ్చారు. యాదవులు కురుమలు బీసీలు ఎన్నో సంవత్సరాల నుండి పోరాటాలు చేస్తున్నా కూడా రాజకీయంగా ఎదగలేక పోతున్నారని ఆవేదన వ్యక్తం చేశారు. ఈ కార్యక్రమంలో యాదవ కురుమ సంఘాల నాయకులు, మేధావులు పాల్గొంటున్నారని కావున ఈ సన్మాన కార్యక్రమాన్ని యాదవ కురుమలు రాజకీయాలు వర్గాలకతీతంగా పాల్గొని జయప్రదం చేయవలసిందిగా మల్లి బాబు యాదవ్ పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో చేతుల నాగేశ్వరరావు, గూదే భద్రయ్య, మల్లె బోయిన శ్రీనివాస్, కనక బండి విజయలక్ష్మి చంద్రకాని గట్టయ్య చంద్రకాని రమణ, తెల్లబోయిన రమణ బట్టు కోటేశ్వరరావు, మేకల సైదులు దొంత బోయిన ఉపేందర్, బండారు ప్రభాకర్ బమ్మిడిశ్రీనివాస్,మొరి మేకల కోటయ్య మొరిమేకల నాగేశ్వరరావు, తోట అప్పారావు మేడిదల మల్లేష్, రాగం బాబురావు మల్లాది మల్లయ్య, మంద నాగేశ్వరరావు సత్తి వెంకన్న చింతల నరసింహారావు, ఇమ్మడి రామనాథం కాల్వ నరసింహారావు మేకల అశోక్, శ్రీశైలం యాదవ్, ఎర్రబోయిన నరసయ్య, వరదబోయిన నరసింహారావు, మరియు తదితరులు పాల్గొన్నారు

# మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలిజిల్లా అదనపు కలెక్టర్(స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య

**ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28 :** మున్సిపల్ అభివృద్ధికి ప్రణాళికాబద్ధంగా కృషి చేయాలని జిల్లా అదనపు కలెక్టర్ (స్థానిక సంస్థలు)పి.చంద్రయ్య అన్నారు. శనివారం జిల్లాలోని లక్షెట్టిపేట మున్సిపల్ కార్యాలయ సమావేశం మందిరంలో మున్సిపల్ కమిషనర్ విజయ్ కుమార్,చైర్ పర్సన్ దొంత అంజలి,వైస్ చైర్ పర్సన్ రాజేశ్వరి లతో కలిసి బడ్జెట్ సమావేశానికి హాజరయ్యారు. ఈ సందర్భంగా జిల్లా అదనపు కలెక్టర్ మాట్లాడుతూ...మున్సిపల్ అభివృద్ధికి అధికారులు, ప్రజా ప్రతినిధులు సమన్వయంతో కృషి చేయాలని తెలిపారు.ప్రభుత్వ మార్గదర్శకాల ప్రకారం స్థానిక సంస్థల అభివృద్ధికి బడ్జెట్ ప్రణాళికలు సమర్థవంతంగా రూపొందించి అమలు చేయాలని తెలిపారు.వివిధ






అభివృద్ధి పనులు,మౌలిక సదుపాయాల కల్పన,పారిశుధ్య నిర్వహణ, త్రాగునీటి సరఫరా,వీధి దీపాల నిర్వహణ వంటి అంశాలపై సమీక్ష నిర్వహించి,2025-26 ఆర్థిక సంవత్సరం సవరణ బడ్జెట్, 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ లను కౌన్సిల్ సభ్యుల ఆమోదంతో ప్రతిపాదిత మున్సిపల్ బడ్జెట్‌ను ఖరారు చేశారు. 2026-27 సంవత్సరానికి గాను అంచనా బడ్జెట్ 25 కోట్ల 80 లక్షల రూపాయల అంశాలకు కౌన్సిల్ సభ్యులు ఆమోదం తెలిపారని, ఇందులో 3 కోట్ల 42 లక్షల రూపాయలు సాధారణ ఆదాయం (గ్రాంట్లు కాకుండా),21 కోట్ల 42 లక్షల రూపాయల (గ్రాంట్లు, 90 లక్షల రూపాయల డిపాజిట్లు, అడ్వాన్సులు,5 లక్షల 95 వేల రూపాయల నిలువ ఉంటుందని తెలిపారు.ప్రభుత్వం చేపట్టిన 99 రోజుల ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమాన్ని మున్సిపల్ పరిధిలో పకడ్బందీగా అమలు చేయాలని తెలిపారు.అనంతరం ప్రజా పాలన ప్రగతి ప్రణాళిక కార్యక్రమంలో భాగంగా లక్షెట్టిపేట మున్సిపల్ పరిధిలోని డంప్ యార్డ్‌లో చేపడుతున్న బయో మైనింగ్ పనులను పరిశీలించారు.పాత చెత్తను శాస్త్రీయ పద్ధతులలో వేరు చేసి, పర్యావరణానికి హాని లేకుండా నిర్వహిస్తున్న విధానం వివరాలను అధికారులను అడిగి తెలుసుకున్నారు.బయో మైనింగ్ ప్రక్రియను వేగవంతం చేసి, పట్టణంలో పారిశుద్ధ్యాన్ని మెరుగుపరచాలని సూచించారు.ఈ కార్యక్రమంలో మున్సిపల్ కౌన్సిల్ సభ్యులు,సంబంధిత అధికారులు పాల్గొన్నారు.

# విమానాశ్రయాలు దేశ పురోగతిని ప్రతిబింబిస్తాయిః ప్రధాని మోదీ

లక్నో మార్చి 28 భారతదేశంలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగిన ఏకైక రాష్ట్రం కేరళ. రాష్ట్ర పర్యాటకం, గల్ఫ్ దేశాలలో పెరుగుతున్న కేరళీయుల జనాభా దీనికి కారణం. అయితే, జేవార్ విమానాశ్రయం ప్రారంభంతో, ఈ పోటీలో ఉత్తర ప్రదేశ్ కేరళను అధిగమించింది. ప్రస్తుతం దేశంలో అత్యధిక అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగి రాష్ట్రంగా ఉత్తర ప్రదేశ్ అవతరించింది.భారతదేశంలో నాలుగు అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగిన ఏకైక రాష్ట్రం కేరళ. రాష్ట్ర పర్యాటకం, గల్ఫ్ దేశాలలో పెరుగుతున్న కేరళీయుల జనాభా దీనికి కారణం. అయితే, జేవార్ విమానాశ్రయం ప్రారంభంతో, ఈ పోటీలో ఉత్తర ప్రదేశ్ కేరళను అధిగమించింది. ప్రస్తుతం దేశంలో అత్యధిక అంతర్జాతీయ విమానాశ్రయాలు కలిగి రాష్ట్రంగా ఉత్తర ప్రదేశ్ అవతరించింది. భారత ప్రధానమంత్రి నరేంద్ర మోదీ చేతుల మీదుగా దేశంలోనే అతిపెద్ద విమానాశ్రయం జేవార్ ఇంటర్నేషన్ ఎయిర్పోర్టు ప్రారంభమైంది. .ప్రధానమంత్రి నరేంద్ర మోదీ శనివారం ఉత్తరప్రదేశ్లోని జేవార్లో నోయిడా అంతర్జాతీయ విమానాశ్రయం మొదటి దశను ప్రారంభించారు. ఈ సందర్భంగా ప్రధాని మాట్లాడుతూ.. జేవార్ విమానాశ్రయాన్ని నిజంగా ప్రారంభించేది మీరేనని ప్రజలకు చెప్పారు. "నేను కేవలం తెరను మాత్రమే తొలగించాను. ఇప్పుడు దీనిని నిజంగా ప్రారంభించేది మీరే. మీ మొబైల్ ఫోన్ లైట్లను ఆన్ చేసి దీనిని ప్రారంభించండి" అని కోరారు. ఈ కార్యక్రమంలో పౌర విమానయాన శాఖ మంత్రి కింజరపు రామ్మోహన్ నాయుడు, ఉత్తరప్రదేశ్ గవర్నర్ ఆనందీబెన్ పటేల్, ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ కూడా పాల్గొన్నారు. జేవార్ ప్రాంతం ఉత్తర భారతదేశంలో ఒక ప్రధాన విమానయాన కేంద్రంగా మారుతుంది. ఈ ప్రాజెక్ట్ గ్రేటర్ ఢిల్లీ ప్రాంతాన్ని, పశ్చిమ ఉత్తర ప్రదేశ్ను దేశవ్యాప్తంగా, ప్రపంచవ్యాప్తంగా ఉన్న అనేక నగరాలకు అనుసంధానిస్తుంది. ఇది స్విస్ సాంకేతిక నైపుణ్యం, భారతీయ ఆతిథ్యంల అద్భుతమైన సమ్మేళనాన్ని ప్రదర్శిస్తుంది

# మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రజల అవసరాల కోసం ఏర్పాటు చేసిన బోర్వెల్ ను ప్రారంభించినమూడో డివిజన్ కౌన్సిలర్ కొమరగిరి సత్యవతి సుమన్




**ఖమ్మం ప్రతినిధి మార్చి 28 (ప్రజాబలం)** ఖమ్మం జిల్లా ఏదులాపురం మున్సిపాలిటీ పరిధిలో గల నాయుడుపేట మూడో వార్డు నందు జీసస్ వాటర్ వెల్ కల్వరి మినిస్ట్రీస్ ఆధ్వర్యంలో ప్రజల సౌకర్యార్థం నూతనంగా బోర్వెల్ నిర్మించడం జరిగింది చర్చి ఫాస్టర్స్ సంఘం నాయకులు వారి ఆహ్వానం మేరకు మూడో డివిజన్ కౌన్సిలర్ కొమరగిరి సత్యవతి సుమన్ హాజరై ప్రారంభించారు ఈ సందర్భంగా కౌన్సిలర్ మాట్లాడుతూ ప్రజలకు ఉపయోగపడే ఏ కార్యక్రమం ఎవరు చేపట్టిన నా మద్దతు ఎల్లప్పుడూ ఉంటుందని వారికి అన్ని సహకారాలు అందిస్తానని తెలిపారు ప్రస్తుత పరిస్థితిలో వేసవి కాలం లో ప్రజలకి నీళ్ల కొరత ఉంటుంది దృష్టిలో పెట్టుకొని ఏర్పాటు చేసిన సంఘ నాయకులకు ధన్యవాదాలు తెలిపారు కార్యక్రమంలో నాయుడుపేట కాంగ్రెస్ నాయకులు గుండా మల్లయ్య షేక్ మదర్ సాహెబ్ అంకతి దామోదర్ సూదగాని జగదీష్ పొన్నెబోయిన లక్ష్మయ్య కార్యకర్తలు బంధువులు ఆత్మీయులు మిత్రులు, అభిమానులు తదితరులు పాల్గొన్నారు

# పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి

ప్రజాబలం మంచిర్యాల జిల్లా ప్రతినిధి మార్చి 28 : పీపుల్స్ మార్చ్ పాదయాత్రకు మూడేళ్లు పూర్తి,99 రోజుల ప్రజాపాలన ఉత్సవాల్లో భాగంగా భారీ బహిరంగ సభ నిర్వహణ. పీపుల్స్ మార్చ్ పాదయాత్ర వేదిక బోథ్ నియోజకవర్గం పిప్పిరిలో ఏప్రిల్ 6న ముఖ్యమంత్రి భారీ బహిరంగ సభ.సభ ఏర్పాట్లపై అదిలాబాద్ జిల్లా కలెక్టర్లు,రాష్ట్ర ఉన్నత అధికారులతో డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్క అధ్యక్షతన జరిగిన సమీక్ష సమావేశంలో పాల్గొన్న మంచిర్యాల శాసన సభ్యులు కొక్కిరాల ప్రేమ్ సాగర్ రావు.ఈ సమీక్ష సమావేశంలో మంత్రులు జూపల్లి కృష్ణారావు, ప్రభుత్వ సలహాదారులు నరేందర్ రెడ్డి,సుదర్శన్ రెడ్డి,ఎమ్మెల్యే వెడమ బొజ్జు,అదిలాబాద్ ఉమ్మడి జిల్లా కలెక్టర్లు,రాష్ట్ర ఉన్నతాధికారులు పాల్గొన్నారు.




Edited ,Printed Published & Owned by A.SRAVANTHI ,Printed at: SRAVANTHI ENTER PRISES 1-9-18/A,Ramnagar,Hyderabad - 500020, T.S
and Published at 5-2-518,Osmangunj ,Risala Abdulla,Hyderabad -95 Editor; A.SRAVANTHI, RNI NO ; TELTEL/2005/16755 Cell ; 92921 04449
Email;prajaabalamnews@gmail.com